ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 10.01.2025 | సంపుటి : 11 సంచిక : 183 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



కెనడాలో నిజ్జర్ హత్య కేసు..

## నలుగురు నిందితులకు బెయిల్

ఒట్టావా(జనంసాక్షి):ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటనతో భారత్, కెనడాల మధ్య దౌత్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన టొరంటో పోలీసులు.. గతేడాది నలుగురు భారతీయులను నిందితులుగా పేర్కొంటూ అరెస్టు

మిగతా 2లో..



ఇస్రో స్పేడెక్స్ మిషన్..

## డాకింగ్ మళ్లీ వాయిదా

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం

మిగతా 2లో..

# ఆరున్నరగంటలపాటు కేటీఆర్‌ను సుదీర్ఘంగా విచారించిన ఏసీబీ

నిధుల మళ్లింపుపై అధికారుల ఆరా

వెంట ఉన్న అడ్వకేట్ రామచంద్రరావు

- ఫార్ములా-ఈ కారు రేసులో పైసా అవినీతి జరగలేదు
- అధికారులకు అన్ని విధాలా సహకరించా
- రేవంత్ ప్రశ్నలనే ఏసీబీ అడిగింది
- ముఖ్యమంత్రి హామీలపై నిరంతరం నిలదీస్తామన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి



ఏబీసీ విచారణకు హాజరై తిరిగివెళ్తున్న కేటీఆర్

హైదరాబాద్,జనవరి9(జనవరి): ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగిసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతిం చారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక

మిగతా 2లో..



## క్వాష్‌పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టలేం

జనవరి 15కు వాయిదా వేసిన సుప్రీం కోర్టు

అత్యున్నత న్యాయస్థానంలో కేటీఆర్‌కు చుక్కెదురు

న్యూఢిల్లీ,జనవరి9(జనంసాక్షి):బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు.

మిగతా 2లో..

# భూ భారతికి గవర్నర్ ఆమోదముద్ర

పోర్టల్‌తో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం

వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తాం:మంత్రి పొంగులేటి

విధివిధానాలపై దృష్టిసారించాలని అధికారులకు ఆదేశం

ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదులకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి



హైదరాబాద్(జనంసాక్షి): 'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర పడటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన

మిగతా 2లో..

## గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఇక నెలనెలా జీతాలు

వేతనాలు ఆలస్యం కావద్దని సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ లలో పని చేస్తున్న ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహా లో ఇకపై నెల నెలా చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో 92351 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరికి ప్రతి నెలా రూ. 116 కోట్లు జీతాలు చెల్లించాల్సి ఉంది. వీరందరికీ జీతాల చెల్లింపులో ఆలస్యం కాకుండా

మిగతా 2లో..

# అధికారుల నిర్లక్ష్యం.. ఆరుగురి నిండుప్రాణాలు బలి

తిరుమల ఘటనపై మండిపడ్డ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

కొత్త ప్రదేశం ఎంపిక చేస్తే జాగ్రత్తలు తీసుకోరా • అంబులెన్స్ ఆలస్యంపైనా అధికారులపై అసహనం

బాధ్యతలు తీసుకున్నప్పుడు సక్రమంగా నెరవేర్చరా? • బైరాగిగడ్డ ఘటనా స్థలిని పరిశీలించిన ఏపీ సీఎం



తిరుపతి,జనవరి 9(జనంసాక్షి): తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి సమాధానం చెప్పారు. డీఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డిఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమాధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళ్ళు ఎవరో పెట్టారని మీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదు వస్తే మీరేం చేశారు? ఘటన తరువాత

మిగతా 2లో..

ఫార్ములా-ఈ రేసు కేసు..

## ఈడీ విచారణకు హాజరైన అర్వింద్

హైదరాబాద్(జనంసాక్షి): ఫార్ములా ఈ-రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ హాజరయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి ఆయన వెళ్లారు. నిబంధనలకు విరుద్ధంగా ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్‌ఈవో) సంస్థకు రూ. 45.71 కోట్ల బదిలీపై అధికారులు ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఆ కోణంలో అర్వింద్‌కుమార్‌ను విచారించినట్టు సమాచారం.



## చెరువులను కబ్జాచేస్తే కఠినచర్యలు

ఎంతటి వారినైనా వదిలిపెట్టం: హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్(జనంసాక్షి):చెరువులు,కుంటలు కబ్జాకు గురవుతున్నా ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని గొల్లవానికుంట, ధర్మోజికుంటలు కబ్జాకు గురైనట్లు ఇటీవల మీడియాలో కథనాలు రావడంతో స్పందించిన రంగనాథ్ స్వయంగా పరిశీలించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 104లో గొల్లవాని కుంట 22 ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో ఉంది. ధర్మోజికుంట సర్వే నంబర్ 73లో 10 ఎకరాల 12 గుంటల విస్తీర్ణంలో ఉన్నట్లు తెలిపారు. కానీ ఇక్కడ గొల్లవాని కుంటను పూర్తిగా ధ్వంసం చేసి భారీ భవనాలు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో పాటు ధర్మోజికుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు ఆక్ర మంచి నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని గుర్తించిన్నట్లు ఆయన తెలిపారు. వాటిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధర్మోజికుంటను ఆక్రమించే వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. ధర్మోజికుంటను పూడ్చివేస్తూ నిర్మాణం చేస్తున్నది ఎవరని కమిషనర్ అధికారులను ప్రశ్నించగా..

మిగతా 2లో..

## సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు ఒకే

ఏసీబీ కోర్టు అనుమతి

హైదరాబాద్(జనంసాక్షి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు

మిగతా 2లో..





## సర్వం బుగ్గిపాలు

కార్చిచ్చుతో బైడెన్ కుమారుడి ఇల్లు దగ్ధం

ఆస్కార్ నామినేషన్లు వాయిదా

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌ను కార్చిచ్చు చుట్టుముట్టింది. వేలాది ఎకరాల్లోని విలాసవంతమైన ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఈనేపథ్యంలోనే అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ కుమారుడి ఇల్లు సైతం కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. మాలిబులో జోబైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ ఇల్లు ఉంది. ఈ మంటల్లో అది కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియాలో ఈమేరకు కథనాలు వెల్లడించాయి. ఇంటిముందు ఉంచిన కారు సైతం కాలిపోయిందని రష్యన్ టెలివిజన్ తెలిపింది. ఈవిషయంపై తనకు సరైన సమాచారం లేదని జో బైడెన్ విలేకరులతో పేర్కొన్నారు. మూడు గదులు కలిగిన ఈ లగ్జరీ ఇంటిని 1950లో నిర్మించినట్లు తెలుస్తోంది. మరోవైపు.. లాస్‌ఏంజెలెస్ కార్చిచ్చు గురువారం హాలీవుడ్ హిల్స్‌కు వ్యాపించింది. మొత్తంగా 2,000 నిర్మాణాలు దగ్ధమైనట్లు లెక్కలు

మిగతా 2లో..

మన వారసత్వ, విభిన్న సంస్కృతులను

# ప్రపంచం గమనిస్తోంది

దేశవ్యాప్తంగా జీ20 సదస్సులు నిర్వహించి భారత్ వైవిధ్యాన్ని ప్రపంచానికి తెలియజేశాం

భవిష్యత్తు యుద్ధంలో కాదు.. బుద్ధుడిలో ఉంది • ప్రవాస భారతీయ దినోత్సవకార్యక్రమంలో మోదీ




భువనేశ్వర్(జనంసాక్షి):మానవాళి భవిష్యత్తు యుద్ధంలో లేదని.. బుద్ధుడిలో ఉందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. నేడు ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒడిశాలో అడుగడుగునా వారసత్వం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడినుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారని గుర్తు చేశారు. "భారత్ ప్రజాస్వామ్యానికి కేవలం తల్లి లాంటిది మాత్రమే కాదు.. అది మన జీవితాల్లో భాగం. విదేశాల్లో జీవించేవారు భారత్‌కు రాయబారులుగా నేను చూస్తాను. భారత్ నుంచి యువత పూర్తి నైపుణ్యాలతో విదేశాలకు వెళ్లేలా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జీ20 సందర్భంగా దేశవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి భారత్ వైవిధ్యాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మన వారసత్వ, విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోంది. భారత్ స్వాతంత్ర్యం సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసులు కూడా తోడ్పడ్డారు. ప్రవాస భారతీయులు వచ్చే ఏడాది ఈ ఉత్సవానికి వచ్చే సమయంలో కనీసం ఐదుగురు విదేశీ మిత్రులను తమతోపాటు తీసుకురండి. భారత్ కేవలం యువ దేశమే కాదు.. నిపుణులైన యువకుల దేశం. భారత్‌కు 'విశ్వబంధు'గా గుర్తింపు ఉంది. దానిని మరింత బలోపేతం చేయాలి" అని ప్రధాని మోదీ ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చారు. మహాకుంభ్, సంక్రాంతి, లోహిర్, మాగ్ బిహు వంటి పండుగల సీజన్‌లో ప్రవాస భారతీయ వేడుకలు జరగడం విశేషమన్నారు. ఈసందర్భంగా ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షుడు క్రిస్టీనే కార్ల వీడియో సందేశం పంపించారు. ఆమె భారత్ పురోగతిని కొనియాడారు. రష్యా, ఇజ్రాయెల్ పేర్లను

మిగతా 2లో..



## ఒక్కస్థానం నుంచే బరిలోకి..

ఢిల్లీ ఎన్నికల్లో పోటీపై కేజ్రీవాల్ ప్రకటన

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ

మిగతా 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టులు మృతి



ఛత్తీస్‌గఢ్(జనంసాక్షి):ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

## వచ్చేనెల నుంచి 'ఉమ్మడిపౌరస్మృతి' అమలు



సీఎం పుష్కర్ సింగ్ థామి

బరేలీ(జనంసాక్షి):ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి అమలు కానున్నది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ థామి తెలిపారు. యూపీలోని బరేలీలో జరినగి ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 29వ ఉత్తరయాని మేళాను సీఎం థామి ప్రారంభించారు. 2024, ఫిబ్రవరి ఏడవ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం వెంటనే దక్కింది. ఆ తర్వాత మార్చి 12, 2024లో నోటిఫికేషన్

మిగతా 2లో..



# 'భూ భారతి'కి గవర్నర్ ఆమోదముద్ర

రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపం చుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసు కొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గత ప్రభు త్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవ లను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభు త్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించార. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్‌ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి వివరించారు.

కెనడాలో నిజ్జర్ హత్య కేసు..

## నలుగురు నిందితులకు బెయిల్

చేశారు. తాజాగా వారికి బెయిల్ మంజూరైంది. నిజ్జర్ కేసులో ఫస్ట్ డిగ్రీ అభియోగాలపై కరణ్ బ్రార్, కమల్ ప్రీత్ సింగ్, కరణ్ ప్రీత్ సింగ్, అమర్‌దీప్ సింగ్‌ను గతేడాది మే నెలలో కెనడా పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌కు చెందిన వీరిలో ముగ్గురు ఎడ్మంటర్ ప్రాంతంలో నివసిస్తుండగా.. అమర్‌దీప్ బ్రాంప్టన్ వాసి. గత కొన్ని నెలలుగా జైల్లో ఉన్న వీరికి కెనడాలోని దిగువ కోర్టు తాజాగా బెయిల్ మంజూరుచేసింది. అనంతరం ఈ కేసు విచారణను బ్రిటీష్ కొలంబియా సుప్రీంకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ఫిబ్రవరి 11న తదుపరి విచారణ జరగనుంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్‌లో బ్రిటీష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. వాటిని సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ కెనడా మాత్రం ఆరోపణలు చేయడం మానలేదు. ఈక్రమంలోనే నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలన్న నిర్ణయం తీసుకుంది. దీంతో ఒట్టావా కూడా మన దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది.

ఇస్రో స్పేడెక్స్ మిషన్..

## డాకింగ్ మళ్లీ వాయిదా

కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.

## సర్వం బుగ్గిపాలు

చెబుతున్నాయి. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు మొత్తం ఆరుచోట్ల కార్చిచ్చులు వ్యాపించినట్లు అధికారులు గుర్తించారు. 50 బిలియన్ డాలర్ల (రూ.4.2 లక్షల కోట్లు) సంపద కాలి బూడిదైందని అధికారుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. 1700 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. మరో 7,500 మంది సిబ్బందిని కాలిఫోర్నియా సిద్ధం చేసింది.

**ఆస్కార్ నామినేషన్లు వాయిదా**

అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌ను కార్చిచ్చు చుట్టుముట్టిన సంగతి తెలిసిందే. దీని ప్రభావం సినీరంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్‌ను తాకింది. దీంతో ప్రస్తుతం అకాడమీలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియ ఆలస్యమైంది. జనవరి 8 నుంచి 14 వరకు ఈ నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. కార్చిచ్చు నేపథ్యంలో దీని ఓటింగ్ ఆలస్యమైంది. దీంతో జనవరి 17న ప్రకటించాల్సిన ఆస్కార్ నామినేషన్లను జనవరి 19కు వాయిదా వేశారు దాదాపు 10,000 మంది అకాడమీ సభ్యులు ఈ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనున్నారు. జనవరి 8 నుంచి 12 వరకు జరగాల్సిన దీన్ని జనవరి 14 వరకు పొడిగించారు. దీంతో జనవరి 17న ప్రకటించాల్సిన నామినేషన్‌లను 19న ప్రకటిస్తామని సంస్థ తెలిపింది. 2025 మార్చి 2న ఆస్కార్ వేడుక జరగనుంది 97వ అకాడమీ అవార్డ్స్‌లో మొత్తం 323 చలన చిత్రాల జాబితాలు ఇటీవల వెల్లడించింది. వీటిలో 207 చిత్రాలు ఉత్తమ చిత్రాల విభాగంలో పోటీ పడనున్నాయి. వీటిలో ఆరు భారతీయ చిత్రాలు ఉన్నాయి.



# కేటీఆర్‌ను ఆరున్నరగంటలపాటు సుదీర్ఘంగా విచారించిన ఏసీబీ



లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిశోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరిగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్‌ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్-న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు. ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడం లేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

## క్వాష్‌పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టలేం

ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

## వచ్చేనెల నుంచి పౌరస్మృతి బిల్లు అమలు

జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని రూపొందించారు. జనవరి 2025 నుంచి ఆ చట్టాన్ని పూర్తిగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూసీసీ అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ డెవలప్ చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు ఒకే

ఏసీబీ కోర్టు అనుమతి

అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

గ్రామపంచాయతీ ఉద్యోగులకు

## ఇక నెలనెల జీతాలు

స్పష్టమైన విధానం అనుసరించాలని పంచాయతీ రాజ్, ఆర్థిక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రీన్ చానెల్ లో వీరికి జీతాలు చెల్లించాలని చెప్పారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు మాజీ మంత్రి జానారెడ్డి, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బిల్లులను తొందరగా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి దాదాపు 1.26 లక్షల ఉపాధి పనులు జరిగాయని .. వీటికి సంబంధించిన మొత్తం బిల్లులను చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి పంచాయతీ లకు విడుదల అయ్యే నిధులు ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు రాబట్టుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.

## ఒక్కస్థానం నుంచే బరిలోకి

బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరఫున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది.

## చెరువులు కబ్జా చేస్తే కఠినచర్యలు

కాంగ్రెస్ ఎమ్మెల్యే బంధువులుగా వివరించారు. దీంతో రెండు రోజులలో ప్రహరీ నిర్మాణం తొలగించి చెరువులో వేసిన మట్టిని ఎత్తివేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అసలత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు..

## మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సినీనటుడు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం సినీనటుడు మోహన్‌బాబు ఇటీవల సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో మోహన్ బాబు దాఖలుచేసిన ముందస్తు బెయిల్ పిటిష న్‌ను గత నెల 23న తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. దాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## విలీనం అయ్యేపనికాదు

ఈ విషయంపై దృష్టిపెట్టి సమయం వృథా చేసుకోవద్దు

ట్రంప్ మాటలు పట్టించుకోవద్దని గ్రీన్‌ల్యాండ్‌కు సూచించిన అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్

**న్యూయార్క్(జనంసాక్షి):** గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకొంటానన్న డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులు పట్టించుకొని టైమ్ వేస్టు చేసుకోవద్దని ప్రపంచ దేశాలకు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సూచించారు. అసలు అది జరిగే పని కాదులే అని తీసిపారేశారు. పారిస్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. మిత్ర దేశాలతో కలిసి అమెరికా పనిచేస్తుందని.. వాటితో బంధాన్ని బలోపేతం చేసుకొంటుందని బ్లింకెన్ వెల్లడించారు. అధ్యక్షుడు బైడెన్ ఇదే కోరుకుటున్నారని చెప్పారు. "గ్రీన్ ల్యాండ్ విలీనం ఐడియా అసలు మంచిది కాదు. కానీ, ముఖ్యమైంది. సహజంగానే విలీనం జరిగే పనికాదు. అందుకే.. మనం దాని గురించి మాట్లాడి సమయం వృథా చేయొద్దు. మిత్రులతో కలిసి పనిచేస్తే మేము మరింత బలంగా ఉంటామని.. మెరుగైన ఫలితాలు సాధిస్తామని బైడెన్ కార్యవర్గం నమ్ముతుంది. అంతేకానీ, వారిని దూరం చేసుకొనే పనులు, వ్యాఖ్యలు చేయం" అని మిత్ర దేశాలకు వెల్లడించారు. ఆ సమయంలో ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జియోన్ నోయల్ బాౖరోట్ కూడా అక్కడే ఉన్నారు. ఐరోపా దేశాల సరిహద్దుల సార్వభౌమత్వాన్ని ఎవరు ఉల్లంఘించినా ఊరుకోమని ఆయన హెచ్చరించిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో విజయం ధ్రువీకరణ జరిగిన తర్వాత ఫ్లోరిడాలో ట్రంప్ విలేకర్లతో ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ.. గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం అంశాన్ని ప్రస్తావించారు. ఇందుకోసం సైన్యాన్ని కూడా వినియోగించే అవకాశం ఉందని పరోక్షంగా చెప్పారు. ఈనెల 20వ తేదీన ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయన హయాంలో విదేశాంగ విధానంలో పెనుమార్పులు వస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం..

# ఆరుగురి నిండుప్రాణాల బలి



మీరు చేసింది ఏంటి? కనీసం వాట్సాప్ గ్రూప్ ద్వారా మీ సిబ్బంది అదేశాలు ఇవ్వలేరా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి వచ్చారు. నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరఫున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. 'భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్‌ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు. బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. కలెక్టర్, ఎస్పీపై, అలాగే టీటీడీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని అడిగారు. ఇది క్షమించాల్సిన తప్పు కాదన్నారు. టికెట్లు పంపిణీ కేంద్రంలో తొక్కిసలాటల నియంత్రణకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇంతమంది అధికార యంత్రాంగం ఉండి టికెట్ల పంపిణీ ఎందుకు సవ్యంగా చేయలేకపోయారు?.. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎన్ని టికెట్లు జారీ చేశారు... ఘటనా స్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందంటూ వరుసగా సీఎం ప్రశ్నలు సంధించారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని.. పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోవాలని హెచ్చరించారు. బాధ్యత తీసుకున్నవారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పరిమితికి మించి భక్తులను లోపలికి ఎందుకు పంపించారని అడిగారు. భక్తులను బయటకు వదిలేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి కదా అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఈ కేంద్రం వద్ద ఎందుకు ఫెయిల్యూర్ అయ్యారు. భక్తులను ఉంచేందుకు కొత్త ప్లేస్ ఎంపిక చేసుకున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా. ఇక్కడ నియమించిన పోలీస్ ఆఫీసర్‌కు జాగ్రత్తలు చెప్పారా. ఆ గేటు తీస్తే తొక్కిసలాట జరుగుతుందని ఎందుకు ఊహించలేదు' అంటూ కలెక్టర్‌పై చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

# మన వారసత్వ, విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోంది

నేరుగా ప్రస్తావించకుండా భవిష్యత్తు యుద్ధంలో కాదని.. బుద్ధుడిలో ఉందని పేర్కొన్నారు. అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు అవకాశం ఉన్నా.. బౌద్ధం స్వీకరించారని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మోదీ 'ప్రవాసి భారతీయ ఎక్స్‌ప్రెస్' రైలును భువనేశ్వర్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఒడిశా సీఎం మోహన్‌చరణ్ మాఝీ తదితరులు పాల్గొన్నారు.

### ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్‌ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హొటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.



**వ్యక్తి కనబడుటలేదు**


నా కుమారుడు **ఈర్లపల్లి శ్రీశైలం,** తండ్రి:**యాదయ్య,**తల్లి:**యాదమ్మ.** గ్రామం:ముద్విన్,మండలం:కడ్తాల్, జిల్లా:రంగారెడ్డినకు చెందిన శ్రీశైలం పుట్టిన తేదీ:10.07.1996(వయస్సు 28 సంవత్సరాలు).27.02.2018 నాడు ఇంటి నుండి బయటకు వెళ్లి తప్పిపోయినాడు. ఎంతవెతికినా ఎక్కడా ఆచూకీ తెలియలేదు. కావున ఎవరికైనా పైవ్యక్తి కనబడినా, సమాచారం తెలిసినా ఈ కింది నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు. తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

**ఈర్లపల్లి యాదయ్య : 9010247039**

**అక్క మంజుల: 9948630491**

# ఆలయ భూములు పరిరక్షించుకుందాం

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- కళ్యాణమండపం నిర్మాణం కోసం 25 లక్షలు : ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ
- కొలువుదిరిన నూతన పాలకవర్గం



**ఉప్పునుంతల (జనంసాక్షి) :** మండల పరిధిలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ గా వేముల నరసింహారావు, సభ్యులుగా స్వరూప రెడ్డి, వేణుగోపాలరావు కృష్ణయ్య ప్రదీప్ ప్రసాద్ గణేష్ గౌడ్ లను పాటు ఆరు మంది పాలకమండలి సభ్యులను ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి ధనవంతుడైన ప్పటికీ ఉడుత భక్తిగా తమ నిధుల నుంచి ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు రూ. 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నానని ప్రకటించారు ప్రధానంగా ఈ ఆలయానికి 450 వందల ఎకరాలకు పైగా ఆలయ భూములు చాలా విచ్ఛిన్నమై ఉన్నాయన్న విషయం నా దృష్టికి వచ్చిందని నూతన కమిటీ తరపున స్థానిక శాసనసభ్యులు సహకారంతో ఆలయ భూములను పరిరక్షించి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని అందుకున్న వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ దేశంలో భక్తి బాగానే పెరిగింది కానీ ధర్మం అనేది పెరగలేదని, తోచిన ధర్మం చేసినప్పుడే ఇతరులకు మేలు జరుగుతుందన్నారు. ఈ ఆలయానికి పూర్వ చరిత్ర ఉందని, ఆలయ భూముల కొంత అన్యాక్రాంతం అయినాయని వాటిని రక్షించే బాధ్యత చైర్మన్ కు ఉందని, అందుకు పూర్తి సహకారం నా వంతు అందజేస్తానన్నారు. గతంలో ఇక్కడ జాతర సుమారు నెల రోజుల పాటు జరిగేదని నేడు అది పరిమితమైందని పూర్వ వైభవం తీసుకొచ్చేలా చైర్మన్ పాలకమండలి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగపురం రాజేందర్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్డీవో మాధవి, డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, మద్దిమడుగు ఆలయ చైర్మన్ రాములు, ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, పిఎసిఎస్ చైర్మన్ భూపాలరావు, విజయ పాల డైరీ చైర్మన్ నర్సయ్యా యాదవ్, రాష్ట్ర నాయకులు రంగేళి శ్రీనివాసరావు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు ఉప్పునుంతల మండల అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మరియు దేవాదాయశాఖ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదుష్టకరం

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, జనవరి 9 (జనంసాక్షి) :** తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం, బాధాకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, టీటీడీ బోర్డుకు విజ్ఞప్తి.. ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలి. లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. తిరుమల బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి సందర్భాల్లో అత్యధిక భక్తులు తెలంగాణ, తమిళనాడు నుంచి భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ రెండు రాష్ట్రాలతో మాట్లాడి అదనపు సిబ్బందిని సమకూర్చుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. గాయపడిన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు పంపించాలని కోరుతున్నాం అని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. హైదరాబాద్‌లో టీటీడీ కార్యాలయం ఉంది. ఇక్కడ బుకింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తే ఇలాంటి పరిస్థితి తలెత్తదు. టోకెన్లు దొరక్కపోయినా చాలా మంది వెళ్లడంతో తొక్కిసలాట జరిగే అవకాశం ఉంది. కాబట్టి హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో టోకెన్లు ఇవ్వాలి. తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించాలన్న ప్రతిపాదనను టీటీడీ బోర్డు స్వీకరించినందుకు సంతోషం. తమ వ్యాఖ్యలపై రకరకాల విమర్శలు వచ్చినప్పటికీ మేం అడిగిన దాంట్లో ధర్మం ఉందని న్యాయం చేశారు. తెలంగాణలో చాలా వరకు ప్రతి ఇంటి దైవం వెంకటేశ్వర స్వామి కాబట్టి.. దర్శనాల టోకెన్ల కోసం తెలంగాణలో కూడా కౌంటర్లు ఏర్పాటు చేయండి. తెలంగాణ భక్తులు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల్లో

# జాప్యం పట్ల కలెక్టర్ అసంతృప్తి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతి రాజ్, టిజియం ఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగిర్తిపేట, చెన్నపురం, రంగయ్యపల్లి, సుల్తాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నవంబర్ 2022 సంవత్సరం లో పూర్తి చేయాల్సి ఉందని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసినా ప్రజావసరాల పనుల్లో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాప్యం కారణంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందడంలో ఆటంకం కలుగుతోందని అన్నారు. తక్షణమే కాంట్రాక్టర్ ను మార్చి పనులు ప్రారంభించాలని కాంట్రాక్టరును తొలగించి, కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాడిచర్ల, మహా ముత్తారంలో వైద్యుల నివాస గృహాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గోరి కొత్తపల్లి, జడలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మల్హర్ మండలం వల్లమ్ కుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. నీతి ఆయోగ్ నిధులతో వైద్య శాఖకు మంజూరు చేసిన పరికరాల వినియోగంపై నివేదికలు అందచేయాలని వైద్యాదికారులను ఆదేశించారు. పలిమెల, గోరి కొత్తపల్లి మండలాల్లో 108 అంబులెన్స్ లు మంజూరుకు ప్రతిపాదనలు అంద చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, సిపిఓ బాబురావు, టిజిఎంఐడిసి డిఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యఆరోగ్య శాఖలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

- హన్మకొండ, వరంగల్ జిల్లాల డీఎంహెచ్‌వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు
- నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ



**వరంగల్ ఎంజీఎం, జనవరి 9(జనంసాక్షి):** వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమని హన్మకొండ, వరంగల్ జిల్లాల డీఎంహెచ్‌వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు. గురువారం నాడు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ హనుమకొండ మరియు వరంగల్ జిల్లా కమిటీల నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. బి. సాంబ శివరావు, డా. అప్పయ్య మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ లో ఫార్మసిస్ట్ పాత్ర చాలా కీలకమైనదని, త్వరలోనే ఫార్మసిస్ట్‌కు మంచి శుభ పరిణామాలు రాబోవుతున్నాయని, ఫార్మసిస్ట్ లు పేషంట్స్ కి డాక్టర్స్ కి మధ్య వారధి లాంటి వారని కొనియాడినారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ డా. బి. సాంబశివరావు ఉమ్మడి వరంగల్ జిల్లాలో డీఎంహెచ్‌వోగా పని చేసి జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల అమలులో రాష్ట్రంలోనే వరంగల్ జిల్లా ను ముందు వరుసలో నిలిపారని, 30 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో నిస్వార్థంగా సేవలు చేస్తూ, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించుటకు విశేష కృషి చేసి జిల్లా ప్రజల ఆదరాభిమానాలు పొందారని, ఇటీవల డాక్టర్ బి.సాంబ శివరావు వరంగల్ జిల్లా డీఎంహెచ్‌వోగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వైద్య సిబ్బంది ని అను నిత్యం అప్రమత్తం చేస్తూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. కొందరు స్వార్ధ పరులు, కొందరు గిట్టని వారు తెర వెనుక ఉండి పత్రికలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని అటువంటి వారిని గుర్తించి త్వరలోనే తమ అసోసియేషన్ ద్వారా ప్రభుత్వ ఉన్నతాది కారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో ఈదురు అనిల్ కుమార్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, డీపీహెచ్ఎస్‌వో జ్ఞాన సుందరి, హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్ష, కార్య దర్శుల వంగ సుధాకర్ రెడ్డి, ప్రేమ్ సాగర్,యం అవినాష్, జీ.సతీష్, సీనియర్ ఫార్మసిస్ట్ యన్. వేణు,యస్.సూరయ్య, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు,అజిత, రాజేందర్, పూర్ణ చందర్,యస్. స్వరూప రాణి,విజయ, సతీష్, వెంకన్న,విజయ లక్ష్మి, సృజన, సుధా రాణి, వి.సరలా రాణి,బి.సునీత, జ్యోతి,అంజయ్య,అన్వేష్,అనిత, అనూష,అరుణా కుమారి, లీలా రాణి తదితరులు పాల్గొన్నారు.



## చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో

# నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తాం

- 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్

**రాజేంద్రనగర్, జనవరి 9(జనం సాక్షి) :** చెరువులను అక్రమిస్తూ నిర్మాణాలు చేపడితే ఎప్పటికైనా కూల్చి వేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. గురువారం గండిపేట మండలం నెక్నాంపూర్ చిన్న, పెద్ద చెరువులను హైడ్రా స్పెషల్ టీం తో వచ్చి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చెరువు వద్ద ఆనంది హోమ్స్ నిర్మాణ సంస్థ యొక్క ప్రహారిని చెరువులోకి నీటిని తీసుకువచ్చే కాలువలు నాలాలను మూసి వేయకుండా తొలగించాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. అలాగే ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మాణం చేపట్టిన పూజ కన్స్ట్రక్షన్ నిర్మాణ సంస్థ మట్టి పోసి చెదురు చేసిన ప్రాంతంలో తొలగించాలని లేనిచో కూల్చి వేస్తామన్నారు. తదనంతరం పెద్ద చెరువు వద్ద బఫర్ జోన్లో వెలిసిన అక్రమ జిల్లాల నిర్మాణాలను త్వరలో కూల్చి వేస్తామని ఆయన హెచ్చరించారు. చెరువుల ఆక్రమణల పై శాటిలైట్ చిత్రాల ద్వారా కబ్జాలు ఎంతవరకు జరిగాయని వివరాలు సేకరిస్తున్నామని దాని ప్రకారంగానే చర్యలు తీసుకుంటామన్నారు. హైడ్రాకు ముందు పర్మిషన్లు తీసుకొని నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపడుతున్న వాటికి హైడ్రా వెళ్ళిపోదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ మున్సిపాలిటీ ప్రజలు పాల్గొన్నారు.

## మానసికోల్లాసం కోసమే

# పోలీసు క్రీడా పోటీలు

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ
- ప్రారంభం ఐన పోలీసు క్రీడా పోటీలు



**అదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** 24 గంటల పాటు విధినిర్వహలో ఉంటూ శాంతి భద్రతలను కాపాడుతున్న పోలీసులకు క్రీడలు ఎంతో మానసికోల్లాసంను పెంపొదిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలంలు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడు గ్రౌండ్ మైదానంలో వార్షిక పోలీసు క్రీడా పోటీలకు వారు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. మొదటగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన కలెక్టర్, ఎస్పీలు జెండా ఎగురవేసి క్రీడా జ్యోతిని వెలిగించి వారి చేతుల మీదుగా ఆకాశంలో తెల్లటి పావురాలను ఎగురవేసి పోలీసులకు క్రీడా పోటీల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా ఐదు టీంలు పాల్గొన్నాయి. అందులో అదిలాబాద్ సబ్ డివిజన్, ఉట్నూర్ సబ్ డివిజన్ ఏఆర్ అదిలాబాద్, క్యూఆర్టి, హోం గార్డ్స్ టీంలు పాల్గొన్నాయి. అనంతరం కలెక్టర్ ఎస్పీలు క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆటలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్,ఎస్పీలు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఇరవై నాలుగు గంటల పాటు విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు నిజంగా అభినందనీయమన్నారు. అదిలాబాద్ జిల్లాలో పోలీసుల పని తీరును భేష్ అని ప్రశంసించారు. వారికి ఎప్పుడు డ్యూటీలో ఉండే పోలీసులకు ప్రతీ సంవత్సరం జిల్లాలో నిర్వహించే పోలీసు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడం వలన పోలీసుల్లో మానసికోల్లాసం పెంపొందిస్తున్నాన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈక్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభా పాఠవాలు నిరూపించుకోవాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో ఏ ఎస్పీలు శ్రీజ, సురేందర్ రావు, డీ ఎస్పీ లు పోతారం శ్రీనివాస్ జీవన్ రెడ్డి లు పాల్గొన్నారు.



# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**తాండూరు,జనవరి9, (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లాలో విద్యా రంగ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలం మాదారంలోని సింగరేణి పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల తహశీల్దార్ ఇమ్రానాఖాన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్లతో కలిసి పరిశీలించారు. స్టోర్ రూమ్, కిచెన్, తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచినందున విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు, కూరగాయలు, ఇతర సరుకులను నేలపై ఉంచకూడదని హితవు పలికారు. బ్లాక్ బోర్డ్ పై విద్యార్థుల చేత సమాధానాలు రాయించి వారి మెదస్సును పరిశీలించారు. కలెక్టర్ వెంట సంబందిత అధికారులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# రాజుపేట ఏజెన్సీలో పరిమిషన్ లేని గృహాలను కూల్చి వేయండి

- కట్టడాలను వెంచర్లను తక్షణమే నిలిపివేయాలి
- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్



**నర్సంపేట, జనవరి 9 (జనంసాక్షి) :** ఏటూరు నాగారం ఐటిడిఏ పరిధిలోని నర్సంపేట మండలం రాజపేట ఏజెన్సీ గ్రామపంచాయతీ పరిధిలోని వందల ఎకరాలలో ఏజెన్సీచట్టాలు 1/70 చట్టం మరియు పిసా చట్టంలను తుంగులో తొక్కుతూ యెదేచ్ఛగా గిరిజనేతరులు గ్రామ సభ తీర్మానం లేకుండా గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా నిర్మాణం చేసిన గృహాలను కట్టడాలు వెంటనే డిస్మెంటల్ చేయాలని లంబాడి హక్కుల పోరాడ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శివాసు నాయక్ గురువారం ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశాడు ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో వెంచర్స్ లేఔట్ చేస్తున్నారు ఏజెన్సీ చట్టాలలో గిరిజనేతరులు క్రయ విక్రయాలు వెంచర్స్ చేయరాదని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) క్లాస్ వన్ ప్రకారం నిబంధనలు ఉన్న వాటిని ప్రభుత్వ అధికారులు డబ్బులు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు ఎవరికి తోచినట్టు వారికి పర్మిషన్లు ఇస్తూ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి నీరుగారిస్తున్నారు ఏజెన్సీ ఏరియాలో భూములను గిరిజనులు గిరిజనులకే అమ్మాలి గిరిజనులే కొనాలి ఇది చట్టం చెబుతున్నది కానీ ఇవాళ జరుగుతున్నది ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు అక్రమంగా వెంచర్స్ చేసి అడ్డగోలుగా అమ్ముతున్నారు దీని ద్వారా ఏజెన్సీలో ఉన్నటువంటి గిరిజనులు ఒక ప్లాట్ కొనాలంటే కొనలేని పరిస్థితిలో ఉన్నారు. గిరిజనుల వద్ద గిరిజనేతరులు ఎకరం పేరు మీద 10 లక్షలు కొని వెంచర్ చేసి కోటి రూపాయలకు ప్లాట్లుగా అమ్ముతున్నారు అలాంటప్పుడు గిరిజనుడు కొనే పరిస్థితి ఉన్నదా అందుకే లంబాడి హక్కుల పోరాట సమితి నుండి మేము అధికారులను ప్రశ్నిస్తున్నాం తక్షణమే ఏజెన్సీ ప్రాంతాలలో నిర్మాణాలు చేసినటువంటి కమర్షియల్ బిల్డింగ్ లను గృహ నిర్మాణాలను తక్షణమే డిస్మెంటల్ చేయాలని అలాగే గతంలో చేసిన వెంచర్లను క్లోజ్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో ఏజెన్సీ గ్రామమైన రాజుపేట భూముల విషయంలో కలెక్టర్ నుకలిసి ఏజెన్సీ చట్టాలను వివరిస్తూ వారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ భీమ్లా నాయక్, జాటోతు బందారం నాయక్, మాజీ సర్పంచ్ కుర్ర రాజు నాయక్ అజ్మీర యాకూబ్ నాయక్, దప్పు శేఖర్ నాయక్ పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరుపై క్యూఆర్ కోడ్

- ఫీడ్‌బ్యాక్ కోసం స్కాన్ చేయండి
- పోలీసు సేవలపై ప్రజాభిప్రాయం తెలపండి
- రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



తెలంగాణ రాష్ట్రం లోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుదారుల, బాధితులకు సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది పని తీరు, ప్రవర్తన, స్పందించిన విధానం, పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు తమ అభిప్రాయం తెలపడం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ పద్ధతిని గురువారం డీజీపీ వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా అందరు యూనిట్ అధికారులతో మాట్లాడి ఈ క్యూ ఆర్ కోడ్ పద్ధతిని ప్రారంభించారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషరేటు పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఈ క్యూఆర్ కోడ్ కు సంబంధించిన పోస్టర్ లను పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలను జారి చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కంటే తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోస్టర్ ఏ3 సైజ్ లో ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ గేట్‌లోకి ప్రవేశించిన వెంటనే ప్రతి పౌరుడికి కనిపించేలా, పోలీస్ స్టేషన్ వెలుపల ఒక పోస్టర్ ఏర్పాటు చేయాల న్నారు. క్యూఆర్ కోడ్ పోస్టర్లు పాడవకుండా, చిరిగిన/వెలిసిపోయిన లేదా దెబ్బతిన్న చోట వెంటనే కొత్తది ఏర్పాటు చేసే బాధ్యత ఎస్ హెచ్ ఓ వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ తనిఖీ చేసే అధికారులు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్‌లు కనిపించేలా తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. క్యూఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్ గురించి డిసిపి లు, ఎసిపిలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్‌మీడియాలో విస్తృత ప్రచారం కల్పించి ప్రజలకు అవగాహనా కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. క్యూఆర్ కోడ్ సంబందించిన మైంటెనెన్సు గురించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేశారు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ-చలాన్, పాస్‌పోర్ట్ ధృవీకరణ, పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన, ప్రవర్తనపై ప్రజల, బాధితుల అభిప్రాయం నమోదు చేయబడు తుందని రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోస్టర్లు ప్రధాన కూడళ్ళ వద్ద, జనరద్దీ గల ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసు సేవలపై పిటిషనర్లు మరియు బాధితులు తమ అభిప్రాయాన్ని సులభంగా అందించడానికి అవకాశం ఉంటుం దని తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
10 జనవరి 2025

# ఇరాన్ సాహసోపేత సైనిక చర్యలు గ్లోబల్ డిప్లమసీకి సవాలు

**ఇరాన్, నతాంజ్ అణు స్థావర సమీపంలో ఇటీవల నిర్వహించిన సైనిక చర్యలు, ఆశ్చర్యాన్ని కలిగిసస్తున్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను త్రోసిపుచ్చి, ప్రాదేశిక ఉద్రిక్తతలు గ్లోబల్ భద్రతాపై ప్రమాదకర సంక్షోభాలను ప్రదర్శిస్తున్నాయి. ఈ చర్యలు, ఆధునిక ఆయుధాలను వినియోగించడం, విస్తృత వైమానిక రక్షణ కవచాలు అందించడం వంటి చర్యలు, ఇరాన్ వ్యూహాత్మక ఉద్దేశాలపై కీలక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.**





ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) (ఐఆర్ జిసి) నతాంజ్ స్థావరాన్ని వైమానిక ముప్పుల నుంచి రక్షించడానికి పూర్తి స్థాయి రక్షణ చర్యలను చేపట్టింది. రాష్ట్ర మీడియా ప్రకారం.. ఈ మిలటరీ డ్రిల్లులు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో నిర్వహించ బడ్డాయి. ఇది ఇరాన్ తమ అణు మౌలిక వేదికను రక్షించేందుకు ఉన్న కట్టుబాటును సూచిస్తుంది.

ఇరాన్ తీసుకున్న ఈ విధానం పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ చర్చనీయాంశంగా మారింది. ఇరాన్ అణు కార్యక్రమానికి కీలక వ్యక్తిగా ఉన్న మొహ్సెన్ ఫఖ్రిజాదెహ్ హత్యతో అనుమానాలు పెరిగాయి. అలాగే ప్రతీకార చర్యలకు పిలుపునిచ్చింది. ఈ డ్రిల్లులు, ముఖ్యంగా అమెరికా తాజా ప్రబలమైన పాలనా వ్యవస్థ ప్రారంభమైన సమయానికి సరిపోవడం, ధైర్యం, సన్నద్ధతకు సంకేతంగా భావించవచ్చు.

ఈ చర్యలు అంతర్జాతీయ డిప్లమసీని ప్రతిష్ఠను పరీక్షకు గురిచేస్తున్నాయి. 2015లో కుదిరిన జాయింట్ కాంప్రహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్(జేసీపీఓఏ) (జేసిపిఓఏ) ఒప్పందం కింద ఇరాన్ అణు సామర్థ్యాలను పరిమితం చేసి, ఆంక్షల నుండి విముక్తిని పొందినప్పటికీ, 2018లో అమెరికా వెనక్కి తగ్గడంతో ఈ ఒప్పందం సంకటంలో పడింది. అంతర్జాతీయ అణు శక్తి సంస్థ(ఐఏఈఏ) (ఐఏఈఏ) నివేదిక ప్రకారం, ఇరాన్ యురేనియం సాంద్రతను ఆయుధ శక్తి స్థాయికి సమీపంలో పెంచడం ఈ చర్చలపై మరింత అవరోధాలను పెంచుతోంది.

అంతర్జాతీయ సమాజం ఇరాన్ సైనిక చర్యలు, అణు పురోగతిపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఐక్యరాజ్యసమితి అణు ఏజెన్సీ సభ్యుల తీర్మానం, ముఖ్యంగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ మద్దతుతో, ఇరాన్ చర్యలను తప్పుబడుతూ, (ఐఏఈఏ) ఐఏఈఏ దర్యాప్తులకు సహకరించమని పిలుపునిచ్చింది. దీనిని ఇరాన్ "అవాస్తవమైనది మరియు విధ్వంసకరమైనది" అని ఖండించడమే కాకుండా అంతర్జాతీయ ఆంక్షల పునరుద్ధరణకు దారితీసే ప్రమాదాన్ని సూచిస్తుంది. ఒకవైపు అణు ఆయుధాల కుప్పపై కూర్చొని తన మిత్ర దేశాలు అయిన నాటో దేశాలకు, పాలస్తీనా, గాజా, లిబియా, సిరియా అంతు చూడమని ఇజ్రాయేల్కు అణు ఆయుధాలు సహాయం పేరుతో అమ్ముకుంటుంది. ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా అన్ని రకాల ఆంక్షలు విధిస్తుంది. అమెరికా ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తూ ఇతర దేశాలు అణు ఆయిధాలు స్వయంగా తయారు చేసుకోరాదు. ఇతర అణు ఆయుధాలు కలిగిన రష్యా,చైనా బ్రిటన్,ఫ్రాన్స్ దేశాలు వద్ద వాటిని కొనరాదు, కొనరాదు అని ఆంక్షలు పెడుతుంది. తాను ఎప్పుడూ శ్రీరంగ నీతులనే వల్లిస్తుంది. అమెరికా దేశ అధ్యక్షులు మారవచ్చు కానీ, అమెరికా విధానాలలో మార్పులు రావు. అమెరికా ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానంలో మార్పులు ఎంత మాత్రం రావు. అమెరికా ప్రధాన ఆదాయం ఆయుధాలు, బాంబులు, మిసైళ్ళు ఇతర ఆయుధాలను ఇబ్బడి ముబ్బడిగా తయారు చేసుకొంటుంది. ప్రశాంతంగా ఎవరి బ్రతుకులు వాకు బ్రతుకుతున్న ఇరుగు పొరుగు దేశాల మధ్య చిచ్చు పెడుతుంది. వాటిని శత్రుదేశాలుగా మారుస్తుంది. ఇరు దేశాలను రెచ్చగొడుతుంది. వాటికి పరస్పరం నమ్మకం లేకుండా యుద్ధ భయాలను కల్పిస్తుంది. ఇరుదేశాలకు అమెరికా ప్రమాదకరమైన ఆయుధాలు అమ్ముకొని తాను సొమ్ము చేసుకుని బాగుపడుతుంది. ఇతర దేశాలు ఏమైనా అమెరికాకు పర్వాలేదు అంటుంది.తన దేశ రక్షణ కోసం కూడా అణు ఆయుధాలు తయారు చేయకూడదు. పరీక్షలు జరపకూడదు. అలాఎవరైనా ఈ నియమాలను ఉల్లంఘిస్తే వాటిపై ఆర్థిక, సైనిక ఆంక్షలు పెడుతుంది. తనకు శత్రు దేశాలుగా ముద్రవేస్తుంది. ఈ చర్యల ప్రభావం అంతర్జాతీయ ఇంధన భద్రతపైన కూడా ఉంటుంది. ముఖ్యమైన గల్ఫ్ ప్రాంతమైన హొర్ముజ్ సరాసరిపై ఇరాన్ సైనిక చర్యలు, జలసంధిలో అంతరాయం కలిగించవచ్చు. ఇది గ్లోబల్ ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. మొత్తానికి, ఇరాన్ నతాంజ్ అణు స్థావర సమీపంలో చేపట్టిన సైనిక చర్యలు అంతర్జాతీయ ఆణు శక్తి చర్చలకు ప్రతిష్ఠగా మారాయి. ఈ చర్యలు కేవలం కూటమి చర్యలకు సవాలు చేయడమే కాకుండా, ఇప్పటికే సున్నితమైన ప్రాంతంలో సైనిక పోరాటానికి ప్రమాదాన్ని పెంచుతు న్నాయి. ఈ పరిణామాలను సమతుల్యంగా పరిష్కరించడానికి అంతర్జాతీయ సమాజం రాజ్య దౌత్య, వ్యూహాత్మక ఆలోచనలను కలిపి పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9839328496

# సిఏజి లీకులు ఎక్కడి నుంచి..?



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223




సిఏజి లీకులు పొలిటిషియన్స్ చేయడం ఒక కొత్త ట్రెండ్ అయ్యాయి. 2012,2013 లో ఇలాంటి సిఏజి ( కాగ్ ) లీకులు అప్పట్లో మాజీ సీఎం షీలా దీక్షిత్ సర్కార్ కు సంబంధించి, ఇప్పటి ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ సీఎం కేజీరీ వాల్ ప్రెస్ ముందు పెట్టి, అవినీతి, అక్రమాలకు సంబంధించి నానా హంగామా చేసేసారు. ఇప్పుడు అదే ఢిల్లీ మాజీ సీఎం కేజీరీ వాల్ నిర్మించుకున్న అద్దాల మేడ మీద సిఏజి తాజా రిపోర్ట్ ను బీజేపీ నేత సందీప్ పాత్ర బయట పెట్టి నానా హంగామా చేస్తున్నారు. ఈనెల ఆరున తాజాగా తయారు చేసిన రిపోర్ట్ అది! ఎంతో రహస్య డాక్యుమెంట్ బీజేపీ నేత చేతికి రావడం ఏమిటి? సిఏజి వెబ్ సైట్ లో ఈ రిపోర్ట్ లేదు. సందీప్ పాత్ర చేతికి ఎట్లా వచ్చింది? ఈ విషయం తర్వాత చర్చిద్దాం.

**అంతా ఎన్నికల కోసమే..**

ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5 న జరుగనున్న నేపథ్యంలో ఇప్పుడు బీజేపీ వర్సెస్ ఆమ్ ఆద్మీ పార్టీ మాటల, పరస్పర ఆరోపణల యుద్ధం కొనసాగుతున్న పరిస్థితి ఉన్నది. ఆమ్ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ పీఎం నరేంద్ర మోడీ మీద ఆయన లగ్జరీ భవనం మీద వేల కోట్ల హెలికాప్టర్, చెప్పులు, వాడే పదిలక్షల రూపాయల కలం,కంటి అద్దాలు, సూట్స్ ఇలా వరుసబెట్టి విమర్శలు చేశారు. అటు తాను సామాన్య జీవితం గడుపుతానని చెప్పుకునే కేజీరీ వాల్ కోట్లు ఖర్చు పెట్టి తను ఉంటున్న భవనం రెనవేషన్ కు కోట్లు ఖర్చు చేసిన విషయం మీద చాలా కాలం క్రితం మే,2023 లో సిబిఐ విచారణకు ఎల్జీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అప్పుడు ఒక వీడియో ను ఆమ్ ఆద్మీ పార్టీ వాళు ్ళ నిజం కాదని జారీ చేస్తే, బీజేపీ వాళ్ళు ఒక వీడియో ను వారి ఆరోపణలను రుజువుగా జారీ చేశారు.

**సీఎం ఇంటిలో వీడియో ఎక్కడిది?**

అసలు సీఎం ఇంటి లోపటి వీడియో బీజేపీ వాళ్లకు ఎలా దొరికింది. ఇది తీసింది, ఎవరు అంతా గందరగోళం! ఢిల్లీలో ఉన్నది బీజేపీ రాష్ట్ర ప్రభుత్వమా? లేక బీజేపీ ప్రభుత్వమా?అంతా పరిస్థితిని ఇప్పుడు కేంద్రం లోని ఎన్డిఏ ప్రభుత్వం ఢిల్లీ ని తన కబ్జా లో తీసుకున్నట్లు కనిపిస్తున్నది.దాదాపు పది నుంచి 20 ఏండ్లు గా ఒకే ఇంటిలో ఉంటున్న వివిధ రాష్ట్రాల సీఎం లు, మాజీ సీఎం ల ఇండ్ల మీద ఎన్నడైనా విచారణలు జరిగాయా! విషయం ఆయా నేతల నిజాయితీ, నైతికత కు సంబంధించింది.

**రాజకీయాల కోసం కాగ్ రిపోర్ట్**

2014లో కొత్తగా నరేంద్ర మోడీ పీఎంగా గుజరాత్ కు వెళ్ళినపుడు ఒక సమావేశంలో మాట్లాడుతూ సిఏజి రిపోర్ట్ లను రాజకీయాల కోసం ఉపయోగించుకోవడం తగదు అని చెప్పారు. గతంలో కేంద్ర మాజీ మంత్రి, దివంగత అరుణ్ జైట్లీ కూడ ఈ విషయం చెప్పారు. ఇప్పటికి వినోద్ రాయ్ విషయంలో 2012, 2013లో కాగ్ రిపోర్ట్ మీద ఆందోళన నేటికీ సంధిగ్ధమే అంటే అతిషయోక్తి కాదు.కాగ్ రిపోర్ట్ ల పేరిట అబద్దాల రాజకీయ భవనాలను నిర్మించడం, యూపిఏను అప్పట్లో టార్గెట్ చేసినవాళ్ళు, ఇప్పుడు తమ తప్పులను కప్పిపుచ్చుకోడానికి కేజీరి వాల్ ను టార్గెట్ చేస్తున్నారు. లగ్జరి జీవితాలకు అలవాటు పడిన రాజకీయ నేతలు, వారి తానా షాహీ జీవితాల విషయంలో పరస్పరం విమర్శలు చేసుకోవడం విడ్డూరమే. పబ్లిక్ ను తప్పు దారి పట్టించడమే అవుతుంది. ఇందులో ఎవరి చరిత్ర చూసినా ఏముంది గర్వకారణం అనక తప్పదు. ఆల్రెడీ ముందు నుంచే ఎవరి ఇండ్లు అయితే అద్దాల మేడలు, మిద్దెలు అయి ఉంటాయో, వారు ఇతరుల ఇండ్ల మీద రాళ్ళు వేయడం మానుకుంటే, మంచిది. పిఎంఓ ఖర్చులు, పీఎం కేర్ ఫండ్ లెక్కలు చెప్పని, ఈ వ్యవస్థలో ఒక మాజీ సీఎం ఇంటి రిపేర్ ల కోసం ఇంత హంగామా చేయడం, ఎన్నికల్లో గెలువడం కోసం ఇంత దిగజారడం అవసరమా. ఇక కాగ్ రిపోర్ట్ గురించి మాట్లాడితే, వెబ్ సైట్ లో 2020 నుంచి కూడ పెట్టని చాలా విషయాలు లీక్ అయ్యాయి. అవుతున్నాయి. దీనికి కారణం ఎవరు? ఎందుకిలా? సమాధానం ఇచ్చేవారు ఉండరు. నమ్మకం,అపనమ్మకం మధ్య ఇప్పుడు కాగ్ లీకుల వ్యవహారం ఉన్నది. బాజాప్తా కాగ్ రిపోర్ట్ కాపీలను ఈ నెల 8 న బీజేపీ నేత సందీప్ పాత్ర ప్రెస్ కు చూయిస్తాడు. ఇంత ఓపెన్గా! ఏందిది? వెబ్ సైట్ లో చూస్తే ఈ కాపీ ఎక్కడ కూడ ఉండదు. బీజేపీ నేత కు ఇచ్చింది ఎవరు? ప్రశ్నించాలి కదా.. ఏమైంది ప్రశ్నించే మీడియా? ఆ గొంతు ఎక్కడ?



# భారత్‌ను పీడిస్తున్న రుణభారం-రూపాయి పతనం!?

**మన దేశం రుణభారంలో కూరుకపోవడంతో ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. సంపన్న,పెట్టుబడుదారి దేశాలు లాభార్జనే ధ్యేయంగా పెట్టుబడి పెడుతున్న వేళ, రుణభారం నానాటికి కొండగా పెరిగిపోతోంది. పాలకులకు ముందుచూపు ఆర్థిక క్రమశిక్షణ లేని విధానాలు ఆవలంభించడంతో మన దేశంలోని పెట్టుబడులకు భద్రత కరువవుతుందని పారిశ్రామికవేత్తలు, పెట్టబడిదారులు భావిస్తున్నా దరిమిలా పెట్టుబడులు ఇతర దేశాలకు తరలిపోతాయి.**



అప్పుల ఊబిలో చిక్కుకున్న దేశంలో వాటికి వడ్డీలకే సర్కారీ ఆదాయం కరిగిపోతుంది. అభివృద్ధి అనేది అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. ఇలాంటి విధానాల మూలంగానే సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. ఒక్క శాతం జనాభా చేతిలోనే దేశ ఆర్థిక సంపద కేంద్రీకృతం అవుతుంది. దీనితో సమ్మిళిత అభివృద్ధి అనేది సాధ్యం కావడం లేదు.మన ప్రజాస్వామ్య దేశంలో ఐదేళ్లకు ఓసారి ఎన్నికల్లో అధికారం చేపట్టడానికి దేశం, రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులపై అవగాహన లేకుండా పార్టీలు అమలు చేయలేని హామీలను ఇస్తుంటారు. ఆ తర్వాత వాటి అమలుకు అప్పులు చేసే కాలం గడిపేస్తారు. ఇలాంటి ప్రభుత్వాల విధానాలతో అప్పులు పెరిగిపోతున్నాయి, వాటి వడ్డీలకు మళ్లీ అప్పులు చేస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక పరపతి తగ్గిపోతుంది. అప్పులు, పెట్టుబడులు పుట్టని తీరుకు దారితీస్తుంది. ఆ మేరకు 2025 మార్చి కల్లా మొత్తం రుణభారం రూ,181.6 లక్షల కోట్లకు చేరుతుందన్న అంచనాలు ఉన్నాయి. భారతదేశంలో ప్రభుత్వం చేసిన అప్పుల్లో 67శాతం కేంద్రం ఖాతాలోనిదే, మిగిలింది రాష్ట్రాలు చేసినవి. దేశం, రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ, బడ్జెట్ నిర్వహణ నిబంధనలు విస్మరిస్తూ ఆర్థిక నిపుణుల సూచనలు పాటించకుండా మరీ పరిమితికి మించి అప్పులు చేస్తున్నాయి. ఇలా తెలుగు రాష్ట్రాల్లో గత ప్రభుత్వాలు చేసిన అప్పులు గుది బండగ మారాయి. మరోవైపు ఆదాయం మెరుగు కాకపోవడంతో సంక్షేమ పథకాల అమలు కోసం తరచూ అప్పులు చేయవలసి వస్తుంది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చులు (దుబారాను) తగ్గించుకొని ఆదాయం పెంచే మార్గాలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. సంపన్న, పెట్టుబడిదారుల సంపదపై అదనపు పన్నులు వేసి, పనుల ఎగవేతను కఠినంగా అరికట్టాలి. ఆర్థిక క్రమశిక్షణ పాటించక, ఆర్థిక నిపుణుల సూచనలను లెక్కచేయని పొరుగు దేశాలైన పాకిస్తాన్, శ్రీలంక దేశాల్లోని దుర్భర పరిస్థితి నుంచి గుణపాఠం నేర్చుకోవాలి. లేదంటే? దేశం ఆర్థిక విపత్తును (సంక్షోభాన్ని) ఎదుర్కోవాల్సి వస్తుంది. అధికారమే ధ్యేయంగా దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకోకుండా, ఆర్థిక నిపుణుల సూచనలు పాటించకుండా ఇలానే ప్రభుత్వాలు పాలన విధానాలు కొనసాగితే ఆర్థిక ఎమర్జెన్సీకి దారితీస్తుంది. ఆ తర్వాత ఎన్ని ప్రయత్నాలు చేసిన మరణానంతరం మందు (ఔషధం) ఇవ్వడం లాంటిదే అవుతుంది.

**రూపాయి పతనం :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్లో రూపాయి విలువ భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్ట (క్షీణ) దశకు పతనమవుతోంది. అమెరికన్ డాలర్ తో పోలిస్తే 85.79 కనిష్ట స్థాయికి దిగజారింది. "రూపాయి పతనం గత పది ఏళ్లలో మారకపు విలువ ఎంతగా తగ్గిందంటే?" ఇలా.. 2015-66.15/ 2016-67.93/ 2017-63.87/2018-69.77/ 2019-71.38/2020-73.07/ 2021-74.34/ 2022-82.74/ 2023-83.21/2024/84.70/డిసెంబర్3దాక. ఆధారం లోకసభలో కేంద్రం వెల్లడించిన వివరాలు. రూపాయి పతనానికి కారణాలుబీ ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువగా ఉండడం.. కరెంటు ఖాతా లోటు, ముడి చమురు ధరలు పెరుగుదల తదితర అంతర్జాతీయ, దేశీయంగా ఆర్థిక క్రమశిక్షణ లేమి. దుబారా పెరిగిపోవడం, ఎగుమతులుపెంచి, దిగుబతులు తగ్గించుకోవడంలో పాలన విధానంలో చిత్తశుద్ధి లేకపోవడం లాంటి తదితర విధానాల మూలంగా రూపాయి పతనానికి దారితీస్తుంది. మన దేశ జనాభా లో 60శాతం, 35 ఏళ్లలోపు వారే. ఈ యువశక్తిని, జనాభాలో సగభాగమైన మహిళా శక్తిని నిపుణ వనరులుగా తీర్చిదిద్ది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించబడాలి. అలా దేశ ఉత్పాదక శక్తి పెంచుకోవడం వల్ల ప్రగతికి దారులు పడతాయి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుందన్న సర్కారీప్రచారంతోడు జీడీపీ మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నింపాలి. అంటే ఉపాధి సహిత అభివృద్ధి జరగాలి. మన దేశం వ్యవసాయ ఆధారిత జనాభా 60శాతంకుపైగా ఉంటారు. అందువల్ల వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో సంపన్న దేశాలతో పోటీపడి అభివృద్ధిని సాధించాలి. అతి ప్రధానంగా దిగుమతులపై దృష్టి సారించి, ఆయా దిగుమతుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించి ఎగుమతులు చేసే స్థాయికి చేరుకునే విధానాలు రూపొందించాలి.మన దేశంలో అవినీతి,నిర్లక్ష్యం సమూలంగా నిర్మూలించబడాలి. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చేస్తూ, సమంగా పంచబడినప్పుడే సమ్మిళిత ప్రగతి సాధ్యపడుతుంది. అలాంటి చిత్తశుద్ధితో కూడిన విధానాలు అమలు చేయాలి. ప్రజాస్వామ్య దేశంలో బహుళ పార్టీల పాలన విధానంలో అధికార దాహంతో దేశ ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఓటు బ్యాంకు పథకాలకు చరమగీతం పాడాలి.ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామ్యం దేశంగా వెలుగొందుతున్న వేళ ఆ కీర్తికి కళంకం రాకుండా సమ్మిళిత అభివృద్ధికి పాటుపడండి.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు,
వరంగల్, ఫోన్ : 9573666650

## నీకు అక్కెరవడితే..

పెండ్లీల్లకి పిలుచుకొని బంధుత్వాలు..
సావులకి మందలియ్య సుట్టరికాలు..
సహాయం చేయాల్సి వస్తే మాత్రం
ఏడు సముద్రాల అవతల ఉంటం
అంటే చావే చాలా చిన్నది సహాయం ముందు..
నీకు అక్కెరవడితే నీ ఇంటి పక్కోడన్న పది
రూపాయలిస్తడని..
నీ ఇంట్లోడు కండ్లకు కూడా కనిపియ్యడు..
ఒక తల్లి కడుపున పుట్టిన అన్నదమ్ములనే
దూరం చేస్తున్న ఆస్తులు..
ఒక సూరు కింద పెరిగిన
అక్కచెల్లెళ్ళను విడగొట్టిన పైసలు
పాలోల్లను పగోల్లను చేసే ఈ రంగు కాగితాల ముందు..
మనం పూర్తిగా ఓడిపోయం..
మన సదువు తలదించుకుంది
నోట్లకట్టల ముందు మనం చిల్లర మనుషులమయ్యం
మన అవసరాలు తీర్చుడే కాదు
మన వాళ్ళను కూడా తిరిగి చూడకుండా చేయగలదు
కౌగిలించుకున్న దేహాన్ని కత్తితో నరికేలా చేస్తది
జీవం లేని అది సజీవంగా ఉన్న మనల్ని ఆడిస్తది
మనం దాని మత్తులో ఉన్నాం
దిగాలంటే ఈ జన్మ చాలదు

తుమ్మల కల్పన రెడ్డి
9640462142

## ఒక చ(చె)లిగీతం

కూలర్ ఆన్ చేయలేదు
ఫ్యాన్ స్విచ్ వేయలేదు
తలుపులు కిటికీలు ఏవి తీయనేలేదు
గది చల్లగా ఉంది
మది చల్లగా ఉంది
బెడ్రూమ్ పైకప్పు మేఘమై కుండపోతగా చలికురిస్తే
తడవని దేహమెక్కడ
చలిఆకుల అల్లికలో చలిరేకుల వల్లికలో
కాలచక్ర గమనానికి కామాలు
కామదహన దృశ్యాలివి కాబోలు
ఎంత నాలుక ఎండినా దోసెడు నీళ్లు తాగితే
క్షణంలో దాహం తీరును
ఎంత కడుపు మండినా సగం రొట్టె తింటే
నిమిషంలో ఆకలి పోవును
ఏ జీవుడు ఏ తప్పు చేశాడో
ఆ దేవుడు మానవజాతికి శాపంగా చలి పెట్టాడు
ఏం చేస్తే చలి మాయం.. ఏం చేస్తే చక్కిలిగిలి ఖాయం
పొద్దున్న వరకు కాలాన్ని ఎలా లాగాలో
లాగి కప్పుకున్న బ్లాంకెట్ మళ్లీమళ్లీ జారుతుంటే ఎలా
నిద్రోవాలో
కొటంలో బర్లు గొర్లు ఎలా ఉన్నాయో వేసుకోడానికి
హీటర్ లేదు
పొలంలో చెట్లు పుట్లు ఎలా ఉన్నాయో
కాపుకోడానికి కుంపటి లేదు
రాత్రి పది
వరండాలోనో వంటింట్లోనో
ఆమె సుడిగిళ్లు పెడుతూనే ఉంది
గుంజీళ్లు తీస్తూనే ఉంది.. తప్పదు
చలి సైగలకి సతమతం
చెలి సెగలు అభిమతం
గంగ సాగర గర్భంలో కలిసినట్టు
ఆమె కలిస్తేనే ఈరాత్రికి మోక్షం
హాస్య శృంగార రసాస్వాధనలో చలి సన్నగిల్లుటే సాక్ష్యం

కోటం చంద్రశేఖర్
9492043348

# అవగాహనా రాహిత్యం - ఆందోళనకు మూలం


సాంఘిక మాధ్యమాలు హోరెత్తి పోతున్న తరుణంలో అవాస్తవాలు కూడా క్షణాల్లో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి. పాత వీడియోలను కొత్తగా చూపిస్తూ, ప్రపంచం మరో వైరస్ దాడికి బలికానుందనే సంకేతాలను పంపించడం బాధ్యతారాహిత్యం. కోవిడ్ సమయంలో భయంతో గుండెలాగిన సంఘటనలెన్నో ఉన్నాయి. అలాంటి భయాలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు హ్యూమన్ మెటా నిమో వైరస్ పై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలి.

ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ చూసినా "హ్యూమన్ మెటా నిమోవైరస్"గురించిన చర్చ విస్తృతంగా కొనసాగుతున్నది. కోవిడ్ అనుభవాల దృష్ట్యా ఈ వైరస్ కూడా ప్రణాంతకంగా మారే అవకాశముందనే భయం కలగడం సహజం. కాని వాస్తవాలను తెలుసుకోకుండా బోగస్ ప్రచారాలను నమ్మడం, వాటిని వ్యాప్తి చేయడం సబబు కాదు. ప్రపంచ దేశాలన్నీ చైనాలోని వూహాన్‌లో 2019లో పుట్టిన కరోనా వైరస్‌కు అతలాకుతలమై పోయాయి. 1960 వ సంవత్సరంలో వెలుగు చూసిన కరోనా వైరస్ పక్షులపైన,కొన్ని జీవజాతులపైన తన ప్రభావాన్ని ప్రదర్శించింది. అయితే 2019 లో ఉద్భవించిన కొత్త కరోనా వైరస్ మానవ జాతిపై మహోగ్ర రూపం చూపించింది. లక్షలాది మంది మృత్యువాత పడ్డారు.కోవిడ్ వలన ప్రపంచం సుమారు రెండు సంవత్సరాల పాటు పూర్తిగా స్తంభించి పోయింది. విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. విద్యావ్యవస్థ పూర్తిగా చతికిలబడింది. కోవిడ్ తర్వాత కోవిడ్ ఉత్పరివర్తనాలు కొన్ని దేశాల్లో తన ప్రభావం చూపించినా, భారత్ లో వాటి ప్రభావం అంతగా చూపలేదు.

యూరప్ దేశాల్లో అనేక మంది మృత్యువాత పడ్డారు.కరోనా మహమ్మారి చైనా ల్యాబ్‌లో తయారైనదని, ఈ వైరస్ వ్యాప్తికి చైనా కారణమని పలు ప్రపంచ దేశాలు దూషించాయి. నిజమేదో,అబద్ధమేదో తెలియదు కాని, ఈ వైరస్ వలన చైనాలో ప్రపంచానికి తెలియని మరణాలు సంభవించాయని పలు వార్తాకథనాలు వెలువడ్డాయి. ప్రపంచం కోవిడ్ నుంచి కోలుకున్న తర్వాత కూడా చైనాలో విధించిన నిర్బంధం వలన ప్రజలు బయటకు రాలేక పోయారు. ప్రజలు తిరగబడి, బయటకు రావడం జరగడంతో కమ్యూనిటీ స్ప్రెడ్ వలన వైరస్ కొంతకాలం ప్రజలను పీడించి, సర్దుమణిగింది. ఏ వ్యాధి అయినా పూర్తిగా వ్యాపించిన తర్వాతే బలహీనపడుతుంది. వ్యాధినిరోధక శక్తి పెరిగిన తర్వాత కరోనా వైరస్ తన ప్రభావాన్ని కోల్పోయి,పరిస్థితులు సాధారణ స్థితికొచ్చాయి. కోవిడ్ మహమ్మారి అంతర్ధానంతో ఊపిరి పీల్చుకున్న ప్రపంచానికి నూతన సంవత్సరంలో మరో వైరస్ ఉత్పన్నమై ఖండాంతరాలకు వ్యాపించడం మొదలైనది.భారత దేశంలో కూడా హెచ్ఎంపివి పలు నగరాల్లోకి ప్రవేశించింది. కర్నాటక,రాజస్థాన్,గుజరాత్ తదితర రాష్ట్రాల్లో కొద్ది మంది పిల్లలు ఈ వ్యాధికి గురైనట్లు, హైదరాబాద్ నగరంలో కూడా స్వల్ప స్థాయిలో కేసులు నమోదైనట్లు వార్తలు వెలువడ్డాయి.ప్రజానీకాన్ని ఆందోళనకు గురి చేస్తున్న ఈ వైరస్ 5 సంవత్సరాల లోపు చిన్న పిల్లలకే సోకుతుందని, జలుబు,దగ్గు,జ్వరం,శ్వాస కోశ సంబంధమైన సమస్యలతో హెచ్ ఎంపివీ లక్షణాలు కరోనా వైరస్ మాదిరిగానే



ఉంటాయని తెలుస్తున్నది. ఈ వైరస్ వలన బ్రాంకైటీస్,న్యుమోనియా వంటి వ్యాధులు రావచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.అయితే ప్రస్తుతం వెలువడుతున్న వార్తలో వాస్తవం లేదని, సాంఘిక మాధ్యమాల్లో వెల్లువెత్తుతున్న సమాచారాన్ని నమ్మవద్దని కొంతమంది వైద్యులు చెబుతున్నారు. చైనాలో హెచ్ఎంపివీ వలన ఆసుపత్రులు నిండిపోతున్నాయని, లాక్ డౌన్ ప్రకటించారని చేస్తున్న ప్రచారంలో నిజానిజాలు సంగతి వదిలేసి,అనవసరమైన భయాందోళనలకు గురికావడం మంచిది కాదు.ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధిష్టమైన ప్రకటన చేసేవరకు ప్రజలు ఎలాంటి ఊహాగానాలను నమ్మకూడదు. " "హ్యూమన్ మెటా నిమోవైరస్" సోకడం ఇదే ప్రథమం కాదని, ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఈ వైరస్ నూటికి నూరుశాతం మందికి సోకి ఉంటుందని, ఒకసారి ఈ వైరస్ సోకిన తర్వాత రోగ నిరోధక శక్తి పెరగడం వలన రెండోసారి సోకే అవకాశం లేదని తెలుస్తున్నది. నెలల పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు గల పిల్లలకు హెచ్ఎంపివి సంక్రమించ వచ్చని, ఇది అత్యంత సాధారణమైన జలుబు మాత్రమేనని, భయాందోళన అనవసరమని చెబుతున్నారు. 65 సంవత్సరాల దాటిన వృద్ధుల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి వారికి ఈ వైరస్ సోకవచ్చని,అయినప్పటికీ కోవిడ్ మాదిరిగా ప్రమాదం లేదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఒక సాధారణమైన జలుబు,దగ్గు,జ్వరం వంటి లక్షణాలు వచ్చి పోవడం, దానికి మెటా నిమోవైరస్ కారణం కావడం వలన కొంత ఆందోళన చెందడం సహజమే. కాని కోవిడ్ తో పోల్చుకుని, భయభ్రాంతులకు గురికావడం, కొంతమంది అనవసరమైన ప్రచారాలతో, అవగాహన లేమితో, లేని పోని వార్తలు సృష్టించి, ప్రజలను భయాందోళనలకు గురిచేయడం సబబు కాదు. విశ్వసనీయమైన సమాచారాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పే సలహాలను పాటించాలి. అభివృద్ధి చెందిన దేశాలు, కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ ఉత్పత్తిలో కీలక భూమిక పోషించిన భారత్ వంటి దేశాలతో కలసి తరచూ తలెత్తుతున్న వైరస్ లపై విస్తృతంగా అధ్యయనం చేసి, ప్రపంచాన్ని మహమ్మారుల నుండి కాపాడాలి.మెటా నిమో వైరస్ పై అనవసరమైన భయాలు విడనాడాలి. శారీరక శుభ్రతతో పాటు,పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ,ఇతర అంతర్జాతీయ సంస్థలు, వైద్య విజ్ఞాన రంగాల నిష్ణాతులు కొత్తగా పుట్టుకొస్తున్న వైరస్ ల పై మరింత స్పష్టతనిచ్చి, అనవసర భయాలను పోగొట్టాలి. మహమ్మారుల నివారణకు తగిన విధివిధానాలకు రూపకల్పన చేసి, ప్రపంచానికి బాసటగా నిలవాలి.



సుంకవల్లి సత్తిరాజు
సామాజిక విశ్లేషకులు,
మోటివేషనల్ స్పీకర్
9704903463

# సీఎస్ఆర్ నిధులతో జిల్లాను అభివృద్ధి చేస్తాం..

- నాగర్‌కర్నూలు ఎంపీ మల్లు రవి

**వనపర్తి బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి) :** ప్రభుత్వ నిధులనుంచే కాకుండా, వివిధ సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద నిధులు తెప్పించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎంతో శ్రమిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి అన్నారు.గురువారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన అనంతరం, ఎంపీ మల్లు రవి స్థానిక ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ వివిధ సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిధులు తెప్పించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎంతో శ్రమిస్తున్నట్లు చెప్పారు. ఇన్ఫ్రాస్ట్రక్చరల్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరఫున సిఎస్ఆర్ కింద జిల్లాలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అందరికీ క్యూఆర్ కోడ్ ద్వారా పాఠాలను చదువుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు, అదేవిధంగా మరో సంస్థ ద్వారా సి ఎస్ ఆర్ కింద జిల్లాలో లైబ్రరీ కం రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు.విద్యుత్ సౌకర్యం బాగుంటేనే పంటలు బాగా పండుతాయి అనే ఉద్దేశంతోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వనపర్తి జిల్లాలో రెండు సబ్ స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, ఏడు నూతన సబ్ స్టేషన్ లకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఖరారు అయిన తర్వాత అతి తక్కువ సమయం ఉన్నప్పటికీ అధికారులు ఎంతో శ్రద్ధతో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసి సబ్ స్టేషన్ల శంకుస్థాపనకు సహకరించారని ప్రశంసించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న నీటిపారుదలకు సంబంధించిన ప్రాజెక్టులను సైతం వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇవే కాకుండా, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మరుగుదొడ్ల సహా ఇతర సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. త్వరలోనే వనపర్తిలో యువతకు ఉపాధి, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అనేక కంపెనీలతో త్వరలో జాబ్ మేళా నిర్వహించడంతోపాటు, లోన్ మేలా కూడా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో సోషల్ వెల్ఫేర్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులను సైతం మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్‌కు విజ్ఞప్తి చేశారు. బుద్దారం, గణపురం కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా, బుద్ధారం స్టేజి 2, గొల్లపల్లి, ఏదుల రిజర్వాయర్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి త్వరగా ప్రతిపాదనలు పంపి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 29 లేదా 30 తేదీల్లో వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలోని వీరాయిపల్లిలో వేరుశనగ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. త్వరలోనే జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కి శంకుస్థాపన జరగనుందని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ జీ విజయభాస్కర్ రెడ్డి , డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల పనితీరును ఆన్‌లైన్‌లో తెలియజేయాలి



- సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ
- పోలీసుల పనితీరుపై ప్రజాభిప్రాయం సేకరణ

**వనపర్తి బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్, తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయము తెలుసుకోవడానికి డిజిపి ఆఫీసు నుండి నూతనంగా తయారుచేసిన క్యూఆర్ కోడ్‌ను గురువారం లాంఛనంగా ప్రారంభించగా అందుకు సంబంధించిన పోస్టర్స్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, పోలీసు అధికారులు సిబ్బంది సమక్షంలో ప్రజా అభిప్రాయంకు సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్ను ఆవిష్కరించి,విడుదల చేశారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ యందు, సర్కిల్ కార్యాలయాలు, డిఎస్పి కార్యాలయంలో , జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు దారులకు సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు , పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయ సేకరణ ను సరికొత్త నూతన సాంకేతికత క్యూఆర్ కోడ్ ద్వారా నవీకరించబడిందని తెలియజేశారు. ఇంతకు మునుపు పద్ధతిలో లేనటువంటి పోలీసు సేవలు పిర్యాదులకు ,బాధితులు తమ అభిప్రాయాన్ని ప్రస్తుతం సులభంగా అందించడానికి ఇలాంటి ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ క్యూ ఆర్‌కోడ్ పోస్టర్లు ప్రతి పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాల్లో, డి .ఎస్పి ఆఫీసులో, ఐదు ప్రదేశాలలో రిసెప్షన్, పోలీస్ స్టేషన్ ముందు బాగాన ప్రజలకు విజబుల్ ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందనీ అన్నారు. ప్రజలు వారి అభిప్రాయాలు ఫీడ్ బ్యాక్/ తెలియజేసే అంశాలు ఫిర్యాదులు/ పిటిషన్ ఎఫ్ఐఆర్ /ఫైర్ ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు పాస్ పోర్ట్ ధ్రువీకరణ ఇతర అంశములుపై అంశాలపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలి. రేటింగ్ ఇవ్వవచ్చు జిల్లా ప్రజలు ఈక్యూఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర రావు, డిసిఆర్బి డిఎస్పి,, ఉమామహేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్,వనపర్తి సిఐ, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు ఎండగట్టాలి
- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి గోవర్ధన్ గౌడ్ అన్నారు.అన్ని వర్గాలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి మోసం చేసిందని విమర్శించారు.గురువారం నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నట్టేట ముంచిందని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ ప్రభుత్వం రైతులు, మహిళలు,నిరుద్యోగులు, విద్యార్థులు, కార్మికులను మోసం చేసింద న్నారు. రైతులకు2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆశ చూపి ఎన్నో కొర్రీలు పెట్టీ నేటి వరకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ చేయలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు.నేటికీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నయా పైసా ఇవ్వలేదని పైగా కేంద్రం ఇస్తున్న నిధులను బదిలీ చేస్తూ తామే అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు అన్నారు.వాస్తవానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎప్పుడు కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. కానీ ఆ రెండు పార్టీలో బిజెపి ఒకరితో ఒకరు కలిసి రాజకీయాలు చేస్తున్నాయని అనడం విడ్డూరంగా ఉందన్నారు.విటి బాగోతాలు ప్రజలకు వివరించి కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బిజెపి గెలుపుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# భూ అక్రమదారుల పట్టాలు వెంటనే రద్దు చేయాలి

- రెవెన్యూ అధికారులు అలసత్వం వీడాలి



**కృష్ణ, జనవరి 9 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమల్ దొడ్డి గ్రామ శివారులో సర్వేనెంబర్ 68 లో 36 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని అక్రమంగా మక్తల్ పట్టణ ప్రాంతానికి చెందిన కొంత మంది గత2014లో బిఆర్ఎస్ నాయకులు గత ఏడేళ్ల క్రితం అక్రమంగా భూములను అసైన్మెంట్ పేరుతో రికార్డులలో తమ పేరును నమోదు చేసుకున్నారనీ జ్యోతి బా పూలే బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు. వాస్త వానికి గత 50 ఏళ్లుగా ఆ గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద ఓసి ప్రజలు ఆ భూములను సాగు చేసుకుంటూ బతుకుతున్నారన్నారు. వాస్తవ సాగుదారులతో సంబంధం లేకుండా ఆనాటి అధికారులు అక్రమంగా గత ప్రభుత్వము టిఆర్ఎస్ ప్రభుత్వానికి తలొగ్గి అక్రమ పట్టాలు చేశారనీ తెలిపారు. దీనిపై ప్రజలతో కలిసి జ్యోతిరావు పూలే బీసీ సంఘం గత సంవత్సర కాలంగా వివిధ పద్ధతుల్లో ఉద్యమిస్తూనే చట్టపరమైన చర్యలకు పూనుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చిందన్నారు.. ఈ ఒత్తిడి కారణంగా భూమి ఎలా సంక్రమించింది అనే విషయంపై సమగ్ర వివరణ కోరుతూ గత నెల 28వ తేదీన అక్రమ కబ్జా దారులైన 15 మంది కి రెవె న్యూ అధికారులు నోటీసులు జారీ చేశారనీ తెలిపారు. నోటీసులు జారీ చేసిన మూడు రోజుల్లో వివరణ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఈనా టికి కూడా వివరణ ఇవ్వడం లేదన్నారు. రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమంగా పొందిన భూపట్టాలని రద్దుచేసి, వాస్తవ సాగుదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు అలసత్వం వీడి చర్యలు తీసుకొని పక్షంలో జ్యోతిబాపూలే బీసీ సంఘం నుండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ప్రజలతో కలిసి చేస్తామని హెచ్చరించారు. దాదాపు ఈ 15 మంది కలిసి ప్రజాధనాన్ని 27 లక్షల 60 వేల రూపాయలు రైతు బంధు, పీఎం కిసాన్ రూపం లో లబ్ధి పొందారన్నారు. వెంటనే ప్రజల డబ్బును రికవరీ చేయడంతో పాటు భూపట్టాలు రద్దు చేయాలని కోరారు.ప్రజలకు అన్యాయం చేస్తూ మోసం చేస్తే జ్యోతిబాపూలే బీసీ సంఘం చూస్తూ ఊరుకోమని తప్పనిసరిగా ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తామని తెలిపారు. రెవెన్యూ అధికారులు చర్యలకు పూనుకోకపోతే క్రిష్ణ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్ కృష్ణ మండల అధ్యక్షులు రాయిచూర్ రాజూ, గుడిసే అంజప్ప గుడెబల్లూరు గ్రామ అధ్యక్షులు గొల్లపూడి దేవప్ప, గుడ్లూరు తాయప్ప పాల్గొన్నారు.

# చైన్‌మెన్ కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు

- అధికారుల దృష్టికి వెళ్లకుండా అంతర్గత ఒప్పందాలు
- ఓల్డ్ సఫిల్‌గూడాలో కమర్షియల్ నిర్మాణం



**మల్కాజిగిరి, జనవరి 9 (జనంసాక్షి) :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను గుర్తించే చైన్ మెన్ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా అంతర్గత ఒప్పందాలతో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గీతా నగర్ ప్రధాన రహదారిపై ఓ వ్యక్తి స్టిల్ టు అనుమతి తీసుకొని గ్రౌండ్ పార్కింగ్ స్థలంలో మూడు కమర్షియల్ సెటర్లు వేస్తున్నాడు. ఈ బిల్డింగ్ దగ్గర చైన్‌మెన్ అంతర్గత ఒప్పందాలతో ముడుపులు తీసుకొని, పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతు జేబులు నింపుకుంటున్నాడని స్థానికులు మండిపడుతున్నారు. ఈ బిల్డింగ్ పక్కనే ఓ వ్యక్తి రెండు నెలల క్రితం నిబంధనలకు విరుద్ధంగా కింద కమర్షియల్ సెటర్లు వేస్తున్నాడని నిర్మాణ దశలోనే స్థానికుల నుండి ఫిర్యాదు అందింది. నోటీసులు జారీ చేసి కూల్చివేస్తామని అక్రమ నిర్మాణదారుడినీ బెదిరించి అందిన కాడికి దండుకొని అక్రమ నిర్మాణానికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణం పూర్తి చేయించాడని స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన చైన్ మెన్ వసుళ్ళకు పాల్పడుతూ, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించి జేబులు నింపుకుంటున్నాడని, చైన్ మెన్ అవినీతి, అక్రమ వసూళ్లపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


# డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, జనవరి 9 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ సెంటర్‌ను శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 80 లక్షల వ్యయంతో నిర్మించిన ఉచిత డయాలసిస్ సెంటర్ ను మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి, కౌన్సిల్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, కౌన్సిలర్ సంజయ్ యాదవ్, రేఖా గుప్తా, అజయ్ కుమార్, కో ఆప్షన్స్ సభ్యులు సయ్యద్ అస్లాం, కాంగ్రెస్



నాయకులు గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్, మైలారం సులోచన, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, బుచ్చిరెడ్డి, బొబ్బిలి కృష్ణయ్య, తాజ్ బాబా, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉలిగేపల్లిలో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు



**మల్దకల్, జనవరి 9 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామంలోని 102 103 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గ్రామస్తులకు పట్టాలిచ్చింది. అట్టి ప్రభుత్వ స్థలంలో కొంతమంది కబ్జాదారులు అక్రమంగా కట్టడాలను అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు.1995లో పేదలకు ప్రభుత్వం ప్లాట్లను పంపిణీ చేసింది.సుమారు 85 ప్లాట్ లనుపంచింది.

లప్రస్తుతం తిమ్మయ్య అనే వ్యక్తి తనకు ఇచ్చిన ప్లాట్లలో ఇంటి నిర్మాణం తీసుకొని మళ్లీ ఇప్పుడు ఇంకొక ఇల్లు నిర్మాణం చేపడుతున్నాడు.పూర్తిగా అక్రమ నిర్మాణం ఎలాంటి పట్టాలు లేవు బిల్డింగ్ పర్మిషన్ లేకుండా నిజమైన లబ్ధి పట్టాదారులు ఈ ప్లాట్లు మావని అడిగితే బెదిరింపులు చర్యలకు పాల్పడుతున్నాడు. ఇవి గాక ఇంకా పది ప్లాట్లు కూడా అక్రమంగా ఆక్రమించుకొని పశువుల దొడ్డి ఏర్పాటు చేసుకున్నాడు. నిజమైన లబ్ధిదారులు మా ప్లాట్లు మాకు దక్కేలా న్యాయం చేసి అక్రమ కట్టడాన్ని ఆపి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు లక్ష్మమ్మ శాంతమ్మ తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈనెల 4వ తేదీన ఫిర్యాదు చేసిన కూడా అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు.గురువారం ఉలిగేపల్లి గ్రామానికి ఆర్ఐ నాగిరెడ్డి,చైన్మెన్ శేఖర్ పంచనామ చేసి ఇంటి యజమానికి చెప్పి వచ్చినట్లు తెలిసింది.అధికారులు వచ్చిన వెంటనే యథావిధిగా గ్రామంలో ఇల్లు కట్టడం ప్రారంభించారు.

# వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి

- అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా
- కలెక్టర్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఏఎస్పీ నాగేశ్వరరావు



**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 9 (జనంసాక్షి) :** ప్రమాదాల బారిన పడకుండా ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ర్యాలీని ఎన్టీఆర్ పార్క్ దగ్గర బైక్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతి వేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు.ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్న చిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు.రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతో మంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు.హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు.ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.ఎదుటి వారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికి వారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు.హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు.ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచ్రక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, సూర్యాపేట టూ వీలర్స్ షోరూమ్ అసోసియేషన్ వారు అందజేసిన హెల్మెట్‌లను అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందించారు. అనంతరం ర్యాలీ ప్రధాన వీధులగుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ నాగేశ్వరరావు, ఆర్టిఓ సురేష్ రెడ్డి, ఎంవీఐలు జయప్రకాష్ రెడ్డి,ఆదిత్య, సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
10 జనవరి 2025

# ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతోనే బఫర్‌జోన్‌లో నిర్మాణాలు

- శంషాబాద్‌లోని ధర్మాజీ గొల్లవానికుంటలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- త్రిబుల్ వన్ జీవోలో చూసి చూడనట్టు వదిలేసిన మున్సిపల్ అధికారులు
- నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవు



**శంషాబాద్, జనవరి 9 (జనంసాక్షి) :** నిర్లక్ష్యం వహించిన అధికారులపై క్రిమినల్ కేసులు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చారి నగర్లో ధర్మాజీ కుంట, సర్వేనెంబర్ 73, (పది ఎకరాల 12 గుంటలు,) గొల్లవానికుంట104,( 22 ఎకారాల 23 గుంటలు)లను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ధర్మాజీ గొల్లవాని కుంట బఫర్ జోన్లు త్రిబుల్ వన్ జీవో కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు నిర్మించారు. ఇరిగేషన్ అధికారలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రశ్నించారు. 10 ఎకరాల 12 గుంటలు గల ధర్మాజీ కుంట బఫర్ జోన్ లో మట్టి పోసి అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు కాంపౌండ్ వాల్ నిర్మించాడు. ఈ నిర్మాణం ఎందులో ఉంది అని ఇరిగేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ నిర్మాణం బఫర్ జోన్ లోకి వస్తుందని ఇరిగేషన్ అధికారి ఏఈ మౌనిక తెలిపారు. పవర్ జోన్ లో నిర్మాణాలు చేపడుతుంటే మీరేం చేస్తున్నారని ప్రశ్నించారు.వెంటనే బఫర్ జోన్ లో నిర్మాణాలను తొలగించాలి లేకపోతే తాము తొలగిస్తామన్నారు. సెటిలైట్ ద్వారా ధర్మాజ గొల్లవాని కుంటకు సంబంధించిన వివరాలు తెలుసుకుంటామన్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చెరువులు కుంటాలు నాలాల పై నిర్మాణాలు తలపెడితే కూల్చివేసి, క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఇరిగేషన్ అధికారులు కుంటలు, చెరువులు, నాళాలపై నిర్మాణాలు చేపడితే ఉపేక్షించకుండా వాటిని కూల్చివేయాలని తెలిపారు. లేనిచో ఇరిగేషన్ అధికారులపై క్రిమినల్ కేసులు తప్పని హెచ్చరించారు. త్రిబుల్ వన్ జీవో లో చెరువులు కుంటలు నాళాలపై అక్రమ నిర్మాణాలు చేపడితే బాధ్యత మున్సిపల్ అధికారులు వహించవలసి వస్తుందన్నారు. విధులను సక్రమంగా బాధ్యతగా నిర్వహించి చెరువులు కుంటలు నాలాలను పరిరక్షించాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్టాభూమి కబ్జా



**కొండాపూర్, జనవరి 9 (జనంసాక్షి) :** దౌర్జన్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్ట భూమిని కబ్జా చేసిన సంఘటన కొండాపూర్ మండలం ముందేనిపల్లి, గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళగా ఆ గ్రామానికి చెందిన అర్సగొల్ల లక్ష్మి, ఎర్నోళ్ల ఎల్లమ్మ, సాయి లక్ష్మమ్మ, నర్సగోల్ల కృష్ణ రైతులకు గ్రామ శివారులోని సర్వేనెంబర్ 60లో13గుంటల పట్టా భూమిని ఆనంద్ కుమార్ రెడ్డి,రాములు,కళ్యాణ్ కలిసి రైతుల పట్టా భూమిపై కన్నేసి అన్యాయంగా కబ్జా చేసి స్థానిక రైతులను బెదిరించి కబ్జా చేసి, చుట్టు ప్రహరీ గోడ నిర్మించి, ఇంటి నిర్మాణాలు నాల పర్మిషన్ లేకుండా, ఇష్టానుసారంగా నిర్మాణం చేపడుతూ..మా భూమిని ఎందుకు కబ్జా చేసావు అని ప్రశ్నిస్తే వారి పైన భౌతిక దాడులు,బెదిరింపులకు గురి చేస్తున్నాడు.

## జార్ వినూత్న టెక్ ప్లాట్‌ఫారం

**ఖైరతాబాద్, జనవరి 9 (జనంసాక్షి) :** జార్ ఒక వినూత్న వెల్త్ టెక్ ప్లాట్‌ఫారం వినియోగదారుల కోసం పొదుపు, బంగారంలో పెట్టుబడిని విప్లవాత్మకంగా మారుస్తోందని జార్ వ్యవస్థాపకుడు, సిఈఓ నిశ్చయ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఇది సంపద-నిర్మాణాన్ని అందరికీ అందుబాటులోకి తెస్తోందన్నారు. రోజువారీ చిన్న మొత్తాలను ఆదా చేయడానికి వినియోగదారులను అనుమతిస్తుందని తెలిపారు. జార్ సౌలభ్యంపై దృష్టి పెడుతుందన్నారు. పెద్ద, ఒక పర్యాయ పెట్టుబడుల ఒత్తిడి లేకుండా కాలక్రమేణా సంపదను కూడబె ట్టు కోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. యాప్ యొక్క రోజువారీ పొదుపు ఫీచర్ మధ్యతరగతి కుటుంబాలు అప్రయత్నంగా పొదుపు చేయడాన్ని సాధ్యం చేసిందన్నారు. వారి ఆర్థిక లక్ష్యాలను అతుకులు లేకుండా, వినియోగదారు స్నేహపూర్వక పద్ధతిలో సర్దుబాటు చేస్తుందన్నారు. అంతర్నిర్మిత టెక్ స్టాక్ ద్వారా ప్రాసెస్ను సులభతరం చేస్తూ, ప్రతి ఒక్కరికీ పొదుపులు, పెట్టుబడులను అందుబాటు లోకి తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకు న్నామన్నారు. యుపిఐ 2.0ని ఉపయోగించడం ద్వారా, ఆటోమేటెడ్ రౌండ్-అప్ల వంటి ఫీచర్లను ప్రారంభించడం ద్వారా, రోజువారీ లావాదేవీలను విలువైన పెట్టుబడులుగా మార్చడానికి మేము వినియోగదారులను శక్తివంతం చేస్తామన్నారు.

## ఒత్తిడి లేకుండా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్ కిషన్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి) :** జిల్లాలోని కొల్చారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్ ఎం కిషన్ మరియు డిఐఈఓ జి మాధవి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయుల పాఠ్య బోధన విధానాన్ని పరిశీలించి సంబంధిత పాఠ్యాంశాలలో పలు ప్రశ్నలు వేయగా విద్యార్థులు సమాధానం చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరీక్షల సమయం దగ్గర పడుతున్న తరుణంలో ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థి యొక్క అభ్యాసన స్థాయిని అంచనా వేసి తదనుగుణంగా వారి స్థాయిని బట్టి ఒత్తిడి లేకుండా విద్యార్థులకు బోధిస్తూ వంద శాతం ఉత్తీర్ణత సాధించే క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎంతో కష్టపడవలసిన సమయం ఇది అని దిశా నిర్దేశం చేశారు కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, లెక్చరర్లు యాదయ్య, లక్ష్మీనారాయణ, అశ్విన్, రమేష్, భరత్, గంగ, రాధిక, శోభ, శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలికి కొత్తగా 141 మంది జూనియర్ అసిస్టెంట్లు

- రెండు రోజుల పాటు శిక్షణ తరగతుల నిర్వహణ
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎండీ అశోక్ రెడ్డి




**హైదరాబాద్, జనవరి 9 (జనంసాక్షి) :** జలమండలికి కొత్తగా 141 మంది జూనియర్ అసిస్టెంట్స్ (పీ అండ్ ఏ, ఎఫ్ అండ్ ఏ) వచ్చారు. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-4 పరీక్షల్లో ఉద్యోగం సాధించిన వీరిని ప్రభుత్వం జలమండలికి కేటాయించింది. నేటి నుంచి రెండు రోజుల పాటు వీరికి శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. గచ్చిబౌలిలోని ఈస్కి క్యాంపస్ లో జరుగుతున్న ఈ శిక్షణ తరగతుల్ని ఎండీ అశోక్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. 1.3 కోట్ల జనాభా కలిగిన హైదరాబాద్ మహానగరానికి జలమండలి తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ సేవలు అందిస్తోంది. ఇలాంటి మహత్తరమైన సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలన్నారు. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన జలమండలిలో చేరబోతున్న మీరంతా.. ప్రజలకు సేవలందించడమే పరమావధిగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడానికి ఎలాగైతే కష్టపడ్డారో.. అలాగే నిజాయతీగా కష్టపడి జలమండలికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా గ్రూప్-4 లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి.. పెద్దపల్లిలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ఈస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు, సీజీఎంలు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రభు, పద్మజ తదిరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ఉపముఖ్యమంత్రి మల్లు సూచన



**కద్తాల్, జనవరి 9 (జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోని ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వాటిని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. శుక్రవారం జాతీయ రహదారి వెంట రోడ్డు మార్గాన వనపర్తి జిల్లా పర్యటనకు వెళుతున్న సందర్భంలో మార్గమధ్యలో కద్తాల్ పట్టణ కేంద్రంలో పార్లమెంటు సభ్యులు మల్లు రవి,తో కలిసి కాంగ్రెస్ నాయకులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్,జిల్లా అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క,కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని నాయకులను కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను సమిష్టి కృషితో అన్ని స్థానాలను గెలుపొందేలా కార్యచరణ రూపొందించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నరేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిచ్యా నాయక్,కాంగ్రెస్ నాయకులు హన్మ నాయక్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్,మల్లేష్,నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేటజిల్లా బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో గల బీసీ కాలనీ అంగన్ వాడీ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారుల విద్యా ప్రమాణాల నైపుణ్యాన్ని ఆమె పరిశీలిం చారు. కేంద్రంలో అంగన్ వాడీ టీచర్ బోధిస్తున్న పూర్వ ప్రాథ మిక విద్యను పర్యవేక్షించారు. కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం (పాలు, గుడ్లు, బాలామృతం) గురించి ఆరా తీశారు. పాలు, గుడ్లు నాణ్యతగా ఉంటు న్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. శ్యామ్ మ్యామ్ పిల్లల వివరాలను అడిగారు. కేంద్రంలో చిన్నా రులకు అందుబాటులో ఉన్న బోధనా పరికరాలను చూశారు. పిల్లలను కింద కాకుండా కుర్చీలలో కూర్చోబెట్టాలని, ఎంత మంది చిన్నారులకు ఎన్ని కుర్చీలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా అవసరమైతే సమకూర్చాలని డీడబ్ల్యుఓ జయకు సూచించారు. జిల్లాలో కంటైనర్‌లో కొనసాగు తున్న అంగన్ వాడీ కేంద్రాలు ఇది కాకుండా ఇంకా ఎక్కడ ఉన్నాయని డబ్ల్యు ఓ జయను ప్రశ్నించగా బీసీ కాలనీతో పాటు జిల్లాలోని నర్వ మండలం యాంకీ గ్రామంలో మరొకటి ఉందని తెలిపారు. కానీ కంటైనర్ లో కేంద్రాన్ని కొనసాగించడం చాలా ఇబ్బందిగా ఉంటుందని జయ కలెక్టర్‌కు విన్నవించారు.

# టీచర్‌గా మారిన జిల్లా కలెక్టర్



**పాపన్నపేట, జనవరి 9 (జనంసాక్షి) :** విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. పాపన్నపేట మండలం చీకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాన్ని గురువారం కలెక్టర్ సందర్శించారు. ముందుగా విద్యార్థుల భోజన శాలను,స్టోర్ గదిని పరిశీలించారు. మెనూ అమలు తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ టీచర్ గా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రశ్నలతో విద్యార్థుల ప్రతిభ ను గుర్తించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,అందులో భాగంగా మెనూ సమర్థవంతంగా అమలు చేసున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో చీకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి తదితరులు ఉన్నారు.

## బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకానికి అదనంగా 87 లక్షలు

- మంజూరు చేసిన మంత్రి దామోదర
- హర్షం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు రైతులు



**రాయికోడు, జనవరి 9 (జనంసాక్షి) :** రాయికోడు మండల పరిధిలోని బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకానికి మంచి రోజులు వచ్చాయి 10 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్టు కు అదనంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ 87.10 లక్షలు మంజూరు చేయించారు. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బొగ్గులంపల్లి ఆయకట్టు కింద హస్నాబాద్, బొగులంపల్లి, ఇందూరు, రాయిపల్లి, నాగన్ పల్లి, కర్చల్, తదితర గ్రామాలు ఉన్నాయి.

### హర్షం వ్యక్తం చేసిన నాయకులు రైతులు

బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ 87 లక్షల రూపాయలు అదనంగా మంజూరు చేయించడం పట్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు ఎత్తిపోతల పథకం ఆయకట్టదారుల చైర్మన్ జంబిగి యాదుల్లా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టు వ్యయం పద్దెనిమిది కోట్ల 64 లక్షల రూపాయలు ఉండగా ప్రభుత్వం అదనంగా 87 లక్షలు మంజూరు చేసిందన్నారు.ఆరు గ్రామాల రైతులకు సంబంధించి 2640 ఎకరాల భూమి సాగులోకి రానుందన్నారు. రైతులకు సంబంధించి ప్రతి ఎకరాకు 70 వెయిల ఖర్చు చేసి అదనంగా పైప్ లైన్ వేయించి సాగు నీరు అందజేయడం జేరుగు తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలపాటు ఈ ప్రాజెక్టు పనులకు నిర్లక్ష్యం చేశారన్నారు. నిర్లక్ష్యం ద్వారా ట్రాన్స్ఫార్మర్లు కూడా గతంలో దొంగిలించబడ్డాయి అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రాజెక్టుకు మంచి రోజులు వచ్చాయని పలువురు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహకు తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని పలువురు ఆయకట్టు రైతులు తెలిపారు.


## కడిగిన ముత్యంలా కేటీఆర్ బయటకు వస్తారు

- మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా ఏసీబీ వారిచే తప్పుడు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు . దాదాపుగా ఏడు గంటలు ఏసీబీ అధికారులు విచారించి కనీసం కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేక పోయారు అనే విషయం గుర్తు చేస్తూ ఏసీబీ వాళ్లు పెట్టినటువంటి కేసులో ఏ మాత్రం కూడా పసలేదన్నారు. కేటీఆర్ పైన పెట్టిన కేసు నూటికి నూరు శాతం ఈ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు 420 హామీలపై ప్రశ్నిస్తున్నందునే అన్నారు. ప్రశ్నించే గొంతుక అయిన కేటీఆర్ పై రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే ఈ కేసు పెట్టారు. కచ్చితంగా కడిగిన ముత్యంలా కేటీర్ ఈ కేసు నుండి బయటకు వస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేత నిర్వహింపబడుతున్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ , మహా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేము మరియు సాధారణ గరుకుల పాఠశాలల్లో 2025-26 సంవత్సరానికి వివిధ తరగతులలో ప్రవేశించడానికి, ప్రవేశానికి ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష టిజిసెట్-2025 ఆన్లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కొల్చారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి . సత్యకుమారి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4, 5, 6, 7, 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 6వ నుంచి 9వ తరగతి బ్యాక్లాగ్ ఖాళీలలో మిగిలిన సీట్లలో) ప్రవేశానికి దరఖాస్తులు కోరుతుందన్నారు. వంద రూపాయల రుసుముతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులకు ఫిబ్రవరి 1 చివరి గడువు కాగా, ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

## రంగారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి భీమ్ భారత్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 9 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి భీం భరత్ ఎన్నికయ్యారని కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు పది వేల మందికి పైగా సభ్యులు పాల్గొన్న ఆన్లైన్ ఎన్నికలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా జ్యోతి భీమ్ భరత్ ఎన్నికయ్యారు. ఇప్పటివరకు జిల్లా ఉపాధ్యక్షురాలు పదవిలో ఉన్న ఆమె అనతి కాలం లోనే పార్టీ అభివృద్ధికి చేసిన కృషికి ఇది దక్కిన ఫలితం అని అభిమానులు, మహిళా కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమ నేపథ్యం నుంచి ప్రజాస్వామిక రాజకీయాల్లోకి తన సహచరుడు, చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీం భరత్‌తో పాటు ప్రారంభించిన తన రాజకీయ ప్రస్థానం లో ఎల్లవేళలా పార్టీ అభివృద్ధికి, ముఖ్యం గా మహిళా సాధికారత సాధన తో పాటు, పార్టీ కి మహిళలకు అను సంధాన కర్తగా కీలక పాత్ర పోషించి, అందరూ మన్ననలు పొందారు. జాతీయ నాయకులు సోనియా, ప్రియాంక గాంధీల నాయకత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీవెనలతో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రతి మహిళా కార్యకర్తకూ అందుబాటులో ఉంటానని వినయపూర్వకంగా తెలిపారు.

## కలాం స్ఫూర్తితో పరిజ్ఞానం పెంచుకోవాలి




**గద్వాల నడిగడ్డ, జనవరి 9 (జనంసాక్షి) :** అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సామర్థ్యం పెంపొందించుకొనాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం స్థానిక ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో పాఠశాల విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహించిన కలాం స్ఫూర్తి యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ కలాంతో పాటు ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. ఫ్లో బస్సు ద్వారా రోబోటిక్స్ 3డి ప్రింటింగ్ ఏ ఆర్, వి ఆర్, ఎం ఎల్ వంటి సాంకేతికత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. రాబోవు రోజులలో అన్ని పనులను రోబోటిక్ ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. ఫ్లో బస్సులో ఏర్పాటు చేసిన టెక్నాలజీని శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి జితేందర్, ఉపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు, కళ స్ఫూర్తి యాత్ర సీఈఓ మధులాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో పీడియాట్రిక్స్ వార్షిక జాతీయ కాన్ఫరెన్స్

**వివిధ వైద్య విభాగాల నుండి 100 మందికి పైగా హాజరైన ప్రతినిధులు**

**ఖైరతాబాద్, జనవరి 09 (జనం సాక్షి)**



: డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడికల్ జెనెటిక్స్, నిమ్స్ ఇండి యన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ యొక్క వార్షిక జాతీయ కాన్ఫరెన్స్ అయిన 62వ పెడికన్ యొక్క ప్రీ కాన్ఫరెన్స్ వర్క్‌షాప్ క్లినికల్ జెనెటిక్స్‌పై వర్క్‌షా ప్‌ను హైదరాబాద్ లోని నిమ్స్ దవాఖాన ఆడిటోరి యంలో నిర్వహించారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, ఇండియన్ అకాడమీ ఆఫ్ మెడికల్ జెనెటిక్స్, పీడియాట్రిక్ రేర్ జెనెటిక్ డిజా ర్డర్స్‌పై డిబిటి మిషన్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో 'యు టిలిటీ అండ్ ఇంటర్‌ప్రెటేషన్ ఆఫ్ జెనెటిక్ టెస్ట్ ఇన్ క్లినికల్ ప్రాక్టీస్' పేరుతో వర్క్‌షాప్ నిర్వహిం చబడింది. వర్క్‌షాప్‌కు పీడియాట్రిక్స్, వివిధ ఇతర వైద్య విభాగాల నుండి 100 మందికి పైగా ప్రతిని ధులు హాజరయ్యారు. జన్యు పరీక్షకు సంబంధిం చిన అన్ని అంశాలు, కార్యోటైపింగ్ వంటి ప్రాథమిక పద్ధతుల నుండి తదుపరి తరం సీక్వెన్సింగ్, ఆప్టిక ల్ జీనోమ్ మ్యాపింగ్ వంటి అధునాతన పరీక్షల వరకు చర్చించబడ్డాయి. రోగుల నిర్ధారణ, నిర్వహ ణలో వాటి ప్రాముఖ్యత తెలిపింది. ఈ కార్యక్రమా నికి నిమ్స్ డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్లినికల్ ప్రాక్టీస్‌లో జన్యుశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వర్క్‌షాప్‌కు మెడికల్ జెనెటిక్స్ విభాగం ప్రొఫెసర్, ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రజ్ఞ రంగనాథ్ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు జన్యుశాస్త్రం యొక్క ప్రాథమిక భావనలను అర్థం చేసుకోవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన సెంటర్ ఫర్ డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్(సీ.డీ.ఎఫ్.డీ) హైదరాబాద్ డయాగ్నోస్టిక్స్ విభాగాధిపతి డాక్టర్ అశ్విన్ దలాల్, జన్యు నిర్ధారణ, నిర్వహణపై అవగాహన కల్పించేందుకు చొరవ తీసుకున్నందుకు నిమ్స్ మెడికల్ జెనెటిక్స్ విభాగానికి అభినందనలు తెలిపారు.

# మాదకద్రవ్యాలతో జీవితాలు చిత్తు




**యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి బుచ్చయ్య**

**బిజినేపల్లి, జనవరి 9 (జనంసాక్షి)**

మాదక ద్రవ్యాల మత్తుకు బానిసలై జీవితాలు చిత్తు చేసుకోవద్దని యాంటీ నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ బ చ్చయ్య అన్నారు. మండలంలోని పాలెంలోని ప్రభుత్వ వెంకటేశ్వర డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. తెలిసి తెయని వయస్సులో మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం సర్వనాశనం అవుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ ను తీసుకున్న వ్యక్తి శారీరకంగా, మానసికంగా పూర్తిగా దెబ్బతిని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడి జైలుపాలయ్యా రని హెచ్చరించారు. వ రికొంత మంది మత్తుకు బానిసలై కొంతకాలానికి తీవ్ర మానసిక సంఘర్షణ లతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల స్థాయి నుంచే యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్య సాధన దిశగా సాగాలని కోరారు. తద్వారా సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం దక్కుతుందన్నారు. చుట్టు పక్కల ఎవ్వరైనా చెడు అలవాట్లకు లోనైతే వారిని బాధ్యతగా మార్చేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ సీఐ కనకయ్య గౌడ్, ఎస్సై నరేందర్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాసులు, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**సోలార్ ప్లాంట్లను స్థలం కేటాయించాలని ఆదేశం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి శివారులో గల సర్వే నంబర్ 17 లోని ప్రభుత్వ భూమిని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఆ సర్వే నెంబర్ లో మొత్తం ఎంత భూమి ఉందని ఆర్డీఓ రాంచందర్ నాయక్ ను అడి గారు. గుట్ట ప్రాంతమైన 17 సర్వే నంబర్ లో మొత్తం 57.28 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని ఆర్డీవో తెలప గా, వాటిలో సోలార్ పవర్ ప్లాంట్ కు అనువైన దక్షిణ భాగ 10 ఎకరాల భూమిని గుర్తించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు. రాష్ట్ర ప్రభు త్వం మహిళా స్వయం సహా యక సంఘాల ద్వారా సోలా ర్ పవర్ ప్లాంట్ లను ఏర్పా టు చేసేందుకు అన్ని జిల్లాల లో అనువైన ప్రభుత్వ స్థలాల ను గుర్తించాలని ఈ నెల 8 న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లను ఆదేశించిన విష యం విధితమే. అందులో భాగంగానే గురువారం జిల్లా కలెక్టర్ మండలంలోని అప్పి రెడ్డిపల్లి శివారులో గల 17 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. జిల్లా మొత్తంగా అన్ని మండలాల్లో దాదాపు 196 ఎకరాల ప్రభు త్వ స్థలాలలో మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వాన్ని నిబంధనల మేరకు కలెక్టర్ అప్పిరెడ్డిపల్లి శివారులోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్డిఓ రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మండలంలోని బైరంకొండ, అమ్మిరెడ్డిపల్లి లో గల ప్రభుత్వ స్థలాలను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో డిటి రామకృష్ణ, సర్వేయర్, ఆర్ ఐ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ప్లే స్కూల్‌గా మార్చేందుకు కృషి

**షాద్ నగర్ (జనంసాక్షి)**



**ప్రభుత్వ పాఠశాలల్లో రేషియో విధానాన్ని అమలు చేయాలి**

**డిప్యూటీ డిఈఓ ఎంఈఓలకు ప్రమోషన్లు కల్పించాలి**

**గెజిటెడ్ హెడ్ మాస్టర్ల సంఘం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్..**

ప్రభుత్వ పాఠశాలలో ప్లే స్కూల్ విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని గెజిటెడ్ హెడ్ మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ అన్నారు గురువారం షాద్ నగర్ పట్టణంలోని స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర హెడ్ మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శంకర్ రాథోడ్,జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మనోహర్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా జిహెచ్ఎం గెజిటెడ్ హెడ్ మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో రేషియో విధానాన్ని అమలు చేయాలని ,రేషియో విధానం అమలు చేయడం ద్వారా విద్యార్థులకు సరైన విద్య సకలంలో అంది విద్యార్థులు అన్నీ విధాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు అదే విధంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న డిప్యూటీ డిఈఓ, ఎంఈఓ లకు ప్రమోషన్లు కల్పిం చాలని డిమాండ్ చేశారు అదే విధంగా ఎన్నో

ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యా యుల బధిలిలను కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.. సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృత్షతలు తెలిపారు...ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రధానోపాధ్యాయులకు మూడి పెట్టకుండా ఒక సంస్థకు అప్పగించాలని అన్నారు కొత్తగా ఏర్పడిన మండలాలలో అదనపు ఇంచార్జీ గా ఎమ్ఈఓ లు బాధ్యతలు స్వీకరించారనీ త్వరితగతిన ప్రమోషన్ లు బదిలీలు చేపట్టాలని అన్నారు ..ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు..

# అవినీతి అధికారుల గుండెల్లో గుబులు

**విధుల పట్ల నిర్లక్ష్యం, అవినీతిపై జనంసాక్షి కలంపోటు**

**ఖుదాబక్ష్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్**

**ఆరోపణలన్నీ వాస్తవాలేనని తేలడంతో కలెక్టర్ స్పందన**

**ఖుదాబక్ష్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉత్తర్వులు**

**మర్రిగూడ, జనవరి 9 (జనంసాక్షి)**


జనంసాక్షి
విధుల్లో నిర్లక్ష్యం.. చర్యలు ఏవి?
బ్రతికి ఉన్న మనిషికి మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేసింది
వాస్తవం మా అవాస్తవం మా...

మర్రిగూడ మండలంలోని ఖుదాబక్ష్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి నక్క పార్వతిని సస్పెన్షన్ చేస్తూ గురువారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు, విధుల పట్ల నిర్లక్ష్యం, బ్రతికి ఉన్న మనిషికి మరణ ధ్రువీకరణ పత్రం, గృహ యాజమాన్యాల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం, ఇటీవల ప్రచురితమైన గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం గ్రామస్తులు సమస్యలపై పరిష్కారానికి కార్యదర్శి నిలదీస్తే పోలీస్ స్టేషన్లో తమపై ఫిర్యాదులు చేస్తుందని గ్రామస్తులు ప్రజావాణిలో సెప్టెంబర్ 23, 2024న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కలెక్టర్ కార్యాలయం నుండి మర్రిగూడ ఎంపీడీవోకు విచారణ చేయాలని ఆదేశాలు వచ్చాయి. మర్రిగూడ ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యదర్శి నక్క పార్వతిపై గ్రామంలో విచారణ జరిపి నివేదిక జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించారు. విచారణలో గ్రామపంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఆరోపణలన్నీ వాస్తవాన్ని తెలియడంతో గురువారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఖుదాబక్ష్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి నక్క పార్వతిని సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారని మర్రిగూడ ఎంపీడీవో మునయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# జనాభా ప్రాతిపదికన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



**మాజీ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి**

**కీసర , జనవరి 09(జనం సాక్షి):**

జనాభా ప్రాతిపదికన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మాజీ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. కీసర మండలం ,అహ్మద్ గూడ లో ఉమ్మడి కీసర మండల మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ అధ్యక్షుడు పిడమర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష డప్పులు...వేయి గొంతులు కార్యక్రమం ప్రభుత్వానికి వ్యతిరేకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేస్తానంటే కూడా అమరావతి లో చేయాల్సిన ఉద్యమాన్ని హైదరాబాద్ చేయాలనుకోవడం చాలా బాధాకరం అంటూ పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వర్గీకరణ కొరకు ఉద్యమం చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటే ఉంటూ వర్గీకరణ సాధించుకుంటామన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ లో ఫిబ్రవరి 2న మాదిగ విద్యార్థి యువ గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాదిగలంతా పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర నాయకులు డాక్టర్ మీసాల మల్లేష్ , బక్కని నర్సింగ్ రావు , కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ ,ప్రధానకార్యదర్శి తుడుం శ్రీనివాస్ ,సమ్మయ్య ,శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ గంగి మల్లేష్ ,చినింగని నర్సింహ్మ ,బాలయ్య ,లింగం ,బందెలా స్వామి ,బక్కని కుమార్ ,బొడ జంగయ్య ,మంచాల రాజలింగం , గరుగుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భిక్షాటన చేస్తున్న వీధి బాలలను గుర్తించాలి

**గద్వాల (జనంసాక్షి)**



ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా బాల కార్మికులు భిక్షాటన చేస్తున్న వీధి బాలలను గుర్తించి వారికి ఆశ్రమం కల్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బాల్యాన్ని బాలల హక్కులను హరించడం నేరమని,14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు. 14 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 18 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లా న్యూట్రీషియన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మానవ వనరులు ఆరోగ్యంగా ఉంటే దేశాభివృద్ధి జరుగుతుందని, గర్భిణీలు బాలింతలకు మంచి పౌష్టికాహారం అందిస్తే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జిల్లా శిశు సంక్షేమ అధికారిని సునంద, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి అక్బర్, సిపిఓ లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,అదనపు పిడి నర్సింలు, డిఎస్పీ మొగలయ్య, ఏఆర్ డి ఎస్ పి నరేందర్ రావు, చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, డిసిపిఓ నరసింహులు, సిడిపిఓలు, ఎన్.జీ.ఓలు , చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శబరిమలలో అన్న సంతర్పణ చేయుటకు తాడికల్ అయ్యప్ప స్వాములు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 09 (జనం సాక్షి) :**



గురువారం రోజు తాడికల్ నుండి అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శబరిమలలో జరుగు అన్నసంతర్పణకు వంట సామాగ్రితో వ్యాను తోపాటు అయ్యప్ప స్వాములు బయలుదేరినారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ వ్యవస్థాపకులు 29వ సారి మాలధారణ స్వీకరించిన గురుస్వామి జనగాం శ్రీనివాస్ మాట్లాడుతూ... జనవరి 12, 13, 14 తేదీలలో శబరిమలలోని లక్కాల్ వెహికల్ పార్కింగ్ స్థలం దగ్గర తుళ్లపల్లి వైకుంఠపురం శ్రీ కృష్ణ దేవాలయం లో అయ్యప్ప మకరజ్యోతి దర్శనంకు వచ్చే భక్తులకు 3 రోజుల పాటు అన్న దాన సంతర్పణ ఓఇస్తామని తెలిపారు. అక్కడ ఉచిత పార్కింగ్ వసతి సదుపాయాలు కలవని, తెలుగు రాష్ట్రాల భక్తులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గురుస్వామి జనగామ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు, గురు స్వామి జనగాం శ్రీనివాస్, సభ్యులు బండి కుమారస్వామి, కర్నాల రంజిత్, జనగాం శ్రీనివాస్, బండి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కలెక్టర్

**గిరిజన బాలర వసతి గృహంలో అందుబాటులో లేని వార్డెన్**

**మర్రిగూడ, డిసెంబర్ 9,( జనం సాక్షి)**





మొదటి సారి ప్రసవం అయిన కేసుల విషయంలో ప్రసవం తర్వాత కూడా వైద్యులు వారిని పరీక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డాక్టర్లకు సూచించారు. గురువారం నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఔట్ పేషెంట్ల వివరాలు, స్టాఫ్ వివరాలు, మందులు ,ఆస్పత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు తదితర అంశాలను పరిశీలించారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాలు, ఇమ్యునైజేషన్ వంటి వాటిపై అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో తగినంత మంది డాక్టర్లు, సిబ్బంది లేనందున ఇబ్బందిగా ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకు రాగా, సాధ్యమైనం త త్వరగా ఖాళీలన్నింటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుం టామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై క్షుణ్ణంగా పరిశీలిం చారు. ప్రసవమైన తర్వాత మొద టి కాన్పుల కేసుల విషయంలో పూర్తి జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రసవం తర్వాత సైతం డాక్టర్లు



ఫాలో చేయాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరిజన బాలర వసతి గృహాన్ని తనిఖీ చేయగా వార్డెన్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి 7 వ తరగతి విద్యార్థులతో సైన్స్ పై ప్రశ్నలు, జవాబులను అడిగారు. వివిధ రకాల వైరస్ లు, బ్యాక్టీరియాల గురించి అడిగారు. వైరస్ లు రావడానికి గల కారణాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరస్లు సోకిన తర్వాత చికిత్సలు, తదితర అంశాలపై పిల్లలకు బోధించారు. కలెక్టర్ వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, మర్రిగూడ తాసిల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య, సిహెచ్ సి హాస్పిటల్ సూపరింటెండెంట్ శంకర్ నాయక్, ఇతర అధికారులు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
10 జనవరి 2025

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 9 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా సందర్శించారు.అక్కడ ఉన్న రోగులను అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.ముందుగా మునగాల నుండి వచ్చిన ఆసిఫ్ ను డాక్టర్లు పరిశీలించరా, టెస్టులు చేశారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వద్ద నొప్పిగా ఉండటం వల్ల మునగాల నుండి వచ్చినట్లు ఆసిఫ్ తెలిపారు.బాగా చూశారని ఆసిఫ్ కలెక్టర్ కు తెలిపారు.నల్గొండ నుండి పని మీద సూర్యాపేటకు వచ్చిన ఉదయ్ కుమార్ బైక్ పై నుండి పడిపోవటం వల్ల గాయాలతో వచ్చినట్లు తెలుపగా వైద్యం అందిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. శాలిగౌరారం మండలం, కేతులూరు నుండి వచ్చిన సోమయ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది మంచిగా చూస్తున్నారా లేదా అడిగారు, శ్వాస సరిగా అందకపోవడం వల్ల మూడు రోజుల క్రితం హాస్పిటల్ కి రావడం జరిగిందని డాక్టర్లు పరిశీలించిన తర్వాత ఇప్పుడు బాగానే ఉందని కలెక్టర్ కి సోమయ్య వివరించారు. సూర్యాపేట పట్టణంలోని చర్చి కాంపౌండ్ నుంచి వచ్చిన టి.సిరి ఇంటర్ సెకండియర్, చదువుతున్న విద్యార్థిని తనకి సడన్ ఫిట్స్ రావడం వల్ల హాస్పిటల్ తీసుకొని రావడం జరిగిందని వివరించారు. హుజూర్ నగర్ నుండి వచ్చిన మహిళ తన కూతురు డెలివరీ కాగా హాస్పిటల్‌కి వచ్చినట్లు చెప్పారు. డాక్టర్లు సాధారణ కాన్పు ద్వారా డెలివరీ చేశారని మనవడు పుట్టాడని కలెక్టర్‌కి సంతోషంగా తెలిపారు. అన్ని విభాగాలను పరిశీలించిన ఆయన డాక్టర్లకు, సూపరింటెండెంట్ సత్యనారాయణకు పలు సూచనలు,సలహాలు చేశారు. హాస్పిటల్ ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని, అత్యవసర విభాగంలో రోగుల వద్ద అసిస్టెంట్లు పేషెంట్లకు తమ సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, జీజీహెచ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, డాక్టర్లు పాల్గొన్నారు.

## 4.83 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

- ప్రతి పల్లెను ప్రగతి పథంలో నిలుపుతాం
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, జనవరి 9 (జనంసాక్షి) :** ప్రతిపల్లెను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం అనంతగిరి మండలం పరిధిలోని కొత్తగూడెం, గోండ్రియాల, శాంతినగర్, పాలవరం, పాలవరం తండా, వసంతాపురం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి మంజూరైన 35 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనాలకు, అంతర్గత సిసి రోడ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. గోండ్రియాల గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షలతో గ్రామపంచాయతీ నూతన భవనం, శాంతినగర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 12 లక్షలతో అంగన్వాడి భవనం శంకుస్థాపన, పాలారం గ్రామంలో



ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 32 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం అంగనవాడి భవనాలు,అదే గ్రామంలో సిఆర్ఆర్ నిధుల నుండి కోటి 70 లక్షలతో పాలవరం నుండి కిష్టాపురం వరకు బిటి రోడ్డుకు శంకుస్థాపన, అదే గ్రామంలో ఎంఆర్ఆర్ నిధుల నుండి కోటి 62 లక్ష రూపాయలతో పాలవరం నుండి వయా రంగయ్యగూడం మీదుగా సిపిడి రోడ్డు వరకు బిటి రోడ్డుకు శంకుస్థాపన, అనంతరం పాలవరం తండాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 32 లక్షలతో గ్రామపంచాయతీ భవనం అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన చేశారు. వసంతాపురం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 22 లక్షలతో గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు.గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపించడంతో చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ,అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో షేక్ సుష్మ, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్, కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి,గునుకుల గోపాల్ రెడ్డి, దేగ కొండయ్య, బుర్ర నర్సింహా రెడ్డి, ఈదుల కృష్ణయ్య,ఆయా గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టాల కారణంగానే టీజీబీసీఎల్‌కు యూబీఎల్ సరఫరా నిలిపివేత

- స్పష్టతనిచ్చిన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ ప్రతినిధులు

**ఖైరతాబాద్, జనవరి 9 (జనంసాక్షి) :** తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(టీజీబీసీఎల్)కి తమ సరఫరాలను నిలిపివేయడం గురించి నిన్న విడుదల చేసిన ప్రకటన గురించి యునైటెడ్ బ్రూవ రీస్ లిమిటెడ్ ప్రతినిధులు గురువారం మరింత స్పష్టత ఇచ్చారు.

రాష్ట్రంలో స్థిరంగా పెరుగుతున్న తమ నిర్వహణ నష్టాల కారణంగా తమ ప్రస్తుత ప్రాథమిక ధరలు టీజీబీసీఎల్‌కి 2019లో తాము సమర్పించిన ఖర్చులపై ఆధారపడి ఉన్నాయన్నారు. అప్పటి నుంచి నేటి వరకు ఈ ప్రాథమిక ధరలలో తదుపరి సవరణలు లేవని, గత 5 సంవ త్సరాలుగా మేము నిత్యావసరాలు, కార్యకలా పాల ఖర్చులో అధిక వార్షిక ద్రవ్యోల్బణాన్ని చూశా ము ఫలితంగా తాము గత చాలా నెలలుగా నష్టా లతోనే టీజీబీసీఎల్‌కి సరఫరా చేస్తున్నామన్నారు. గత సంవత్సర కాలంగా మేము టీజీబీసీఎల్‌తో అనేక సమావేశాలలో ధర సవరణల ఆలస్యం గురించిన సమస్యను తెలియజేసామన్నారు. ప్రభుత్వానికి అధికారికంగా ఈ సమస్య గురించి యుబీఎల్ నుంచి అభ్యర్థనలను కూడా అందిం చామని చెప్పారు. ప్రస్తుత ప్రాథమిక ధరల స్థాయి ల క్రింద తమ కార్యకలాపాల నిర్వహణలో లాభ దాయకత లేకపోవడంతో పాటుగా ధరల సవరణ యొక్క తక్షణ అవసరాన్ని సైతం వెల్లడించామన్నారు. గత జూలై, ఆగస్టు–24లో బీర్ పరిశ్రమతో పాటు, తాము కూడా ధరల స్థిరీకరణ కమిటీకి వివ రణాత్మకంగా ధరల స్థిరీకరణ ఆవశ్యకత గురించి వివరణాత్మక ప్రదర్శన చేసామన్నారు. రాష్ట్రంలో తమ కార్యకలాపాల స్థిరత్వాన్ని నిర్ధారించడానికి టీజీబీసీఎల్ నుండి తాము అభ్యర్థిస్తున్న ధరల సవరణ చాలా అవసరం అన్నారు. బీరును సరస మైనదిగా ఉంచాలనే టీజీబీసీఎల్ లక్ష్యంకు అను గుణంగా తాము కార్యకలాపాలను సమలేఖనం చేసామని, బీర్ బ్రాండ్‌ల వినియోగదారుల ధరలో దాదాపు 70 శాతం సుంకాలు, వాట్, ఇతర లెవీ లతో సహా తెలంగాణ రాష్ట్ర పన్నులు ఉన్నాయని మేము ఈ సందర్భంగా వెల్లడి చేయాలనుకుం టున్నామని చెప్పారు. సమస్యలను పరిష్కరిం చడానికి సత్వర అవసరమైన చర్యలు తీసుకుం టారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భూ ఆక్రమణలపై ఉక్కుపాదం

- షెడ్లను కూల్చివేసిన అటవీశాఖ అధికారులు



**హత్నూర, జనవరి 9 (జనంసాక్షి) :** భూ ఆక్రమణలపై అటవీశాఖ అధికారులు ఉక్కు పాదం మోపారు.అక్రమంగా వేసిన షెడ్లను రాత్రికి రాత్రే కూల్చివేశారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం షేర్ ఖాన్ పల్లి గ్రామ శివారులో గల పలుగుమీది పోచమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో కొంత మంది అటవీ శాఖ పరిధిలోని భూమిని ఆక్రమించి షెడ్లు నిర్మించుకున్నారు. అటవీ భూమి ఆక్రమణకు సంబంధించి పలుమార్లు వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు స్పందించిన అటవీ శాఖ అధికారులు ఆక్రమణకు గురైన భూమి వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.అటవీ భూమిలో అక్రమంగా వేసిన షెడ్లను తొలగించాలని సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ భూ ఆక్రమణదారులు అధికారుల ఆదేశాలను పెడచెవిన పెట్టడంతో అధికారులు రంగంలోకి దిగారు.బుధవారం రాత్రి భారీ యంత్రాలతో రేకుల షెడ్లను కూల్చివేశారు.

## పోలీస్ సేవలు పనితీరు పర్యవేక్షణకు క్యూఆర్ కోడ్



**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 9 (జనంసాక్షి) :** పోలీసులు అందిస్తున్న సేవలపై ప్రజలు వారి అభిప్రాయం తెలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు శాఖ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, డిసిఆర్బీ డీఎస్పీ మట్టయ్యతో కలిసి అవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్‌ను ఇంటర్నెట్ మాధ్యమాల ద్వారా స్కాన్ చేసి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్‌ను తెలిపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో పోలీసుల సేవలపై ఫిర్యాదుదారులకు ఫోన్ చేసి అభిప్రాయాలు సేకరించేవారని, ప్రస్తుతం ఈ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి పిటిషన్, ఎఫ్ఐఆర్, ఈ చలాన్, పాస్ పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశాలపై పోలీస్ అధికారుల ప్రతిస్పందన, ప్రవర్తన వారి అభిప్రాయాలను నమోదు చేయవచ్చని చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో అధికారులు సేకరించిన అభిప్రాయాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌లకు రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ విధానం పోలీస్ సిబ్బందిలో బాధ్యత పారదర్శకతను పెంచుతుందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్, ప్రతి పోలీస్ కార్యాలయం నందు ఈ క్యూఆర్ కోడ్ ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రదర్శిస్తామన్నారు.ఈ క్యూఆర్ కోడ్ ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ లలో ప్రజలకు సులభంగా కనిపించే విధంగా రిసెప్షన్ సెంటర్, స్టేషన్ హౌస్ అధికారి రూమ్, ప్రజలు వేచి ఉండే గది, బయటి ప్రవేశ ద్వారం వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఐటీ కోడ్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు పోడు భూముల హక్కుల చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**నాగార్జునసాగర్, జనవరి 9 (జనంసాక్షి) :** దున్నటానికి భూమి లేని స్థితిలో గిరిజనులకు పోడు భూముల హక్కుల చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని 5వ షెడ్యూల్ ద్వారా ఆదివాసీయులకు భారత రాజ్యాంగంలో ప్రత్యేక హోదా కల్పిస్తూ తీర్మానం జారీ చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అందుకు ఈ దేశ నిర్మాణంలో ఆదివాసీయులు భాగస్వాములు కావాలని సీతక్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక ప్రాజెక్ట్ హౌస్ లో ఈనెల 5 నుంచి 11 వరకు ఏడు రోజులపాటు జరిగే గిరిజన,ఆదివాసీ సాధికారిత శిక్షణా కార్యక్రమం గురువారం ఐదవ రోజుకు చేరుకొంది.ఈ సభకు ముఖ్య అతిదులుగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మానవ హక్కుల సమన్వయకర్త ప్రొఫెసర్ హరగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఆదివాసీయులకు పోరాటాలు ఎక్కువున్నాయి కానీ ఫలితాలు మాత్రం శూన్యమని గిరిజనులు అనుభవించే ప్రతి హక్కు, చట్టం, సంక్షేమ పథకాలు, ఇలా ఐదవ షెడ్యూల్ నుంచి మొదలు గ్రామసభల్లో తీర్మానాలవరకు



ఆదివాసీయులకు ఎంకావాలో వారే నిర్ణయించుకునే అధికారంతో పాటు పీసా చట్టం, ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్స్ రావడానికి ముఖ్య కారకులు ఆనాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహానుభావులు, ఎస్ ఆర్ శంకరన్,హరగోపాల్ లాంటి మేధావుల సలహాలు కారణమని అన్నారు. ఆ తర్వాత ఆమె కిన్నెర వాయిద్య కళాకారులతో కాసేపు ముచ్చటించి, మానవ హక్కుల సమన్వయకర్త హరిగోపాల్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో , డి.ఎస్.పి శేఖర్ రాజు, స్థానిక సీఐ బీసన్న, పోలీసు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో నల్గొండ ఎంపీ, దేవరకొండ ఎమ్మెల్యే

**దేవరకొండ, జనవరి 9 (జనంసాక్షి) :** నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.డిండి (గుండ్లపల్లి) మండల కేంద్రంలోని అంగడి బజార్ లో సెంట్రల్ లైటింగ్‌తో కూడిన రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన చేసి, తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. మండల కేంద్రంలో స్త్రీ నిధి, మత్స్య శాఖల ద్వారా సబ్సిడీతో ఏర్పాటు చేసిన సంచార చాపల విక్రయ వాహనం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ



పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ తూమ్ నాగార్జున రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పీడీ శేఖర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి చారితా,డి ఈ,తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రోడ్డు భద్రత జాతీయ వారోత్సవాలు



**మేడ్చల్, జనవరి 9 (జనంసాక్షి) :** రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భారీ, చిన్న తరహా రవాణా వాహన చోదకులకు రోడ్డు భద్రత రిప్ లెక్ట్ టేపు ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాన్ని కొంపల్లి జాతీయ రహదారితో పాటు ఆర్ఆర్ మేడ్చల్ వద్ద నిర్వహించారు. మేడ్చల్ డిటిఓ రఘునందన్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీ అధికారులు సాదుల శ్రీనివాస్, శిల్పా సహాయ అధికారిని త్రివేణి భాయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రవాణా వాహనాలను ఆపి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ రీఫ్లేలెక్ట్ టేప్స్‌ను అతికించారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు రోడ్డు భద్రత, మద్యపానం సేవించకుండా వాహనాల నడపాలని, ఎమర్జెన్సీ వాహనాలకు దారి వదులుతూ వేగ పరిమితి మించకుండా భద్రంగా వాహనాల నడపాలని సూచించారు.

## పిల్లలకు విద్యతో పాటు విలువలు కూడా నేర్పాలి

- రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీదేవి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 9 (జనంసాక్షి) :** పిల్లలకు విద్యాతో పాటూ విలువలు కూడా నేర్పాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీదేవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా న్యాయ సేవ సంస్థ ఆద్వర్యంలో న్యాయవాదులకు ప్యానెల్,ప్యారా లీగల్ వాలంటీర్లకు జాతీయ న్యాయ సేవా సంస్థ వారు అందించిన పిల్లల కోసం నల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ అనే కొత్త బాలల చట్టం మీద శిక్షణా శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ భారతదేశంలోని లీగల్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూషన్ల పిల్లలకు అనుకూలమైన చట్టపరమైన సేవలను అందించడంలో బలోపేతం చేయడానికి, నిర్ధారించడానికి పథకం కృషి చేస్తుందని అన్నారు. వైకల్యాలున్న పిల్లలతో సహా పిల్లలు నిపుణులు, ప్రత్యేకత కలిగిన మరియు సమర్థులైన న్యాయ నిపుణులను సంప్రదించడానికి, వారి చట్టపరమైన హక్కులు, హక్కులు, కోర్టు ప్రక్రియలు, విధానాలను అర్థం చేసుకోవడానికి అధికారం పొందేలా పథకం నిర్ధారిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ రమాదేవి, నీరజ, సోషల్ వర్కర్ అమిత రాణి ,జ్యోతి రావు, న్యాయవాదులు కుషీల్, హేమలత పాల్గొని బాలల హక్కులమీద అవగాహనా కల్పించారు.




## ధరణిలో ఎలాంటి సమస్యలు లేకుండా తహసీల్దార్లు చూడాలి

- జిల్లా కలెక్టర్

**నల్లగొండ బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి) :** ధరణిలో ఎలాంటి సమస్యలు లేకుండా తహసిల్దార్లు చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా,చండూరు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధరణి ఫైళ్లను, ధరణి పోర్టల్ ను పరిశీలించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులు,ఇప్పటివరకు ధరణి ద్వారా పరిష్కరించిన సమస్యలు, తదితర వివరాలను పరిశీలించారు.ధరణి ద్వారా వచ్చే దరఖాస్తులన్నింటిని పెండింగ్లో ఉంచకుండా పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు. ముఖ్యంగా ధరణి మాడ్యూల్స్ అన్నింటిపై తహసిల్దార్లు పూర్తి అవగాహనతో సమస్యలను పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా తనిఖీ చేసే వాటిని క్షేత్ర స్థాయి సందర్శన తర్వాతే పరిష్కారం చేయాలని,భూ సమస్యల పరిష్కారంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యమైన సమస్యలపై ఆర్డీవో సైతం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని చండూర్ ఆర్డీవో శ్రీదేవిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ సమస్యలపై తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులతో మాట్లాడారు.



## పేదల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం..

- ఎమ్మెల్యే మట్టా రాగమయి

**కల్లూరు, జనవరి 9 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా కృషి చేస్తూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పలు రకాల అనారోగ్య సమస్యలకు వైద్య సేవలు అందించడంతోపాటు, పలు ఆస్పత్రులలో వైద్యచికిత్సలు చేయించుకున్న పేద కుటుంబాలకు అండగా సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ఆర్థికంగా చేయూతను అందిస్తున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. గురువారం కల్లూరు మండల పరిధిలోని – పుల్లయ్య బంజర్ గ్రామంలో 10లక్షల 50వేల రూపాయలతో నిర్మించినటూతన అంగన్వాడీ భవనంను ఎమ్మెల్యే మట్లరాగమై, పలువురు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మట్టారాగమై ప్రసంగించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు గర్భిణీలు చిన్నారులకు పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం అందించడం



జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. అదేవిధంగా పలు రకాల అనారోగ్య సమస్యలతో పలు ఆస్పత్రులలో వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేసి ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం, పుల్లయ్య బంజర్, కప్పల బంధం పడమరలోకవరం, బత్తుల పల్లి తదితర గ్రామాలకు చెందిన పలువురులబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన ఐదు లక్షల నలభై వేల రూపాయల ను చెక్కులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమం కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి, తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో దయాగల చంద్రశేఖర్, స్థానిక ఎస్సై డి హరిత ఐసిడిఎస్ ఏసిడిపిఓ రత్తమ్మ, అంగనవాడి వర్కర్లు ,సూపర్వైజర్లు, పలువురు కాంగ్రెస్ పార్టీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాపబత్తిని నగేష్ , నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పరిమి భరత్.యాస శ్రీకాంత్, బొల్లం ఉపేందర్,హనుమ తాండ మాజీ సర్పంచ్.ధారావత్ మోహన్ ,పొన్నూరు వెంకటేశ్వరరావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, మాడిశెట్టి శ్రీనివాసరావు, బీరవెల్లి మాధవ్, కొర్ర నరసింహ, నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# రూ.42 వేల కోట్లపై కీలక అప్డేట్..

**బ్యాంకుల్లో మూలుగుతోన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై కీలక ప్రకటన చేసింది**



బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఏకంగా రూ.42 వేల కోట్లకుపైగా ఉన్నాయి. వీటిని సంబంధించిన కీలక అప్డేట్ ఇచ్చింది ఆర్‌బీఐ. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను అందించేందుకు ఏర్పాటు చేసిన పోర్టల్ పరిధిలోకి 30 బ్యాంకులు వచ్చినట్లు తెలిపింది. ఇకపై ఈజీగా తమకు సంబంధించిన డిపాజిట్లను తనిఖీ చేసుకోవచ్చు.
బ్యాంకుల్లో మూలుగుతోన్న రూ.42 వేల కోట్లకుపైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై కీలక ప్రకటన చేసింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్గమ్ పోర్టల్ ద్వారా తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు లేదా అకౌంట్ల వివరాలను తనిఖీ చేసుకునేందుకు 30 బ్యాంకులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. అంటే ఈ ఉద్గమ్ పోర్టల్ లోకి 30 బ్యాంకులు చేరినట్లు వెల్లడించింది. అలాగే మిగిలిన బ్యాంకులు సైతం త్వరలోనే ఉద్గమ్ పోర్టల్ పరిధిలోకి వస్తాయని, ఆ ప్రాసెస్ కొనసాగుతు న్నట్లు తెలిపింది.
ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఆన్‌లైన్ పోర్టల్ ఉద్గమ్ ని తీసుకొచ్చిన సంగతి తెలిసింది. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు లేదా ఖాతాలు అనేవి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవార్నెస్‌లో భాగం. మీకు సంబంధించిన అకౌంట్లు, డిపాజిట్లు ఏమైనా ఉంటే మీరు ఉద్గమ్ పోర్టల్‌లో రిజిస్టర్ అయి తనిఖీ చేయవచ్చు. ఏవైనా డిపాజిట్లు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని మీరు క్లెయిమ్ చేసుకునేందుకు వీలుంటుంది. 'మార్చి 4, 2025 నాటికి మొత్తం 30 బ్యాంకులు ఉద్గమ్ పోర్టల్ లోకి వచ్చాయి. ఆర్‌బీఐ డీఈఏ ఫండ్ లోని ఈ అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల మొత్తంలో ఈ బ్యాంకుల్లోనే 90 శాతంగా ఉన్నాయి.' అని తెలిపింది సెంట్రల్ బ్యాంక్. ఈ మేరకు ఉద్గమ్ పోర్టల్‌లో తరుచూ అడిగే ప్రశ్నలకు సమాధానాలు అందించింది. ఉద్గమ్ పోర్టల్‌లో తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల వివరాలు తెలుసుకోవాలంటే ముందుగా యూజర్లు తమ పేరు, మొబైల్ నంబర్ సాయంతో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, ఈ పోర్టల్ కేవలం వివిధ బ్యాంకుల్లోని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించిన వివరాలను తనిఖీ చేసేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. అలాగే వివిధ బ్యాంకులకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రాసెస్ సంబంధించి సమాచారం మాత్రమే అందిస్తుంది. అంటే ఈ పోర్టల్ ద్వారా తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం లేదు. మీరు సదరు బ్యాంకుకు వెళ్లి క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది.
మరోవైపు.. 2025, మార్చి 31 నాటికి దేశంలోని వివిధ బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్ల విలువ రూ.42,270 కోట్లకు చేరినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన చూసుకుంటే ఈ డిపాజిట్లు 28 శాతం పెరిగాయి. 2021-22 ఆర్థిక ఏడాదిలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల వద్ద అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.32,934 కోట్లు ఉండేవి. 2024-25 ఏడాదిలో ప్రభుత్వ రంగ బ్యాంకుల వద్దే రూ.36,185 కోట్లు ఉండగా.. ప్రైవేట్ బ్యాంకుల్లో రూ.6,087 కోట్లు ఉన్నాయి. సాధారణంగా 10 ఏళ్లు లేదా అంత కంటే ఎక్కువ కాలం పాటు క్లెయిమ్ చేయని డిపాజిట్లను బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకుకు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ నిధికి బదిలీ చేస్తాయి.

# అక్కడ సీక్రెట్ బంకర్ నిర్మించుకుంటున్న మార్క్ జుకర్‌బర్గ్..



ప్రపంచంలోనే అత్యంత కుబేరుల్లో ఒకరైన మెటా సీఈఓ మార్క్ జుకర్‌బెర్గ్.. హవాయి దీవుల్లో పెద్ద మొత్తంలో భూమి కొనుగోలు చేశారట. అక్కడే ఒక విలాసవంతమైన ఎస్టేట్ నిర్మించుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఏకంగా 260 మిలియన్ డాలర్లు ఖర్చు పెడుతున్నట్లు సమాచారం.
ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఫౌండర్ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పుడు ప్రపంచంలోని కుబేరుల్లో టాప్-10లో ఉటారు. ఈయన ఇప్పుడు హవాయి ద్వీపాల్లోని కవాయిలో కొంత భూమి కొనుగోలు చేసేందుకు కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. అక్కడే ఇప్పుడు విలాసవంత ఎస్టేట్‌ను నిర్మించుకుంటున్నట్లు సమాచారం. దీంట్లోనే ఒక రహస్య బంకర్ ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఇప్పటికే అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. హవాయి ద్వీపాల్లోని కవాయి ప్రాంతంలో దాదాపు 1400 ఎకరాల భూమిని మార్క్ జుకర్‌బర్గ్ కొనుగోలు చేశారట. దీంట్లో ఏకంగా 5 వేల చదరపు అడుగుల్లో బంకర్ నిర్మిస్తున్నారు. బంకర్‌లోనే విద్యుత్, ఆహారం వంటి సదుపాయాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు మార్క్. దీని కోసం 260 మిలియన్ డాలర్ల వరకు ఖర్చు పెడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ. 2 వేల కోట్లకుపైనే ఉంటుందంట. అయితే దీనిపై ఇప్పటివరకు మార్క్ జుకర్‌బర్గ్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్ట్ విషయాలు ఎక్కడా బయటికి రాకుండా జుకర్‌బర్గ్ జాగ్రత్త పడుతున్నట్లుగా తెలిసింది. దీనికి సంబంధించిన వివరాల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన చాలా మంది సహచరుల్ని ప్రాజెక్ట్ నుంచి తప్పించినట్లు అక్కడ పనిచేస్తున్న కార్మికులు చెప్పారట. ఆ ప్రాజెక్ట్ వివరాల్ని బయటకు వెల్లడిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించగా.. అక్కడ ఫొటోలు తీసుకునేందుకు కూడా కార్మికులు భయపడుతున్నారట. కవాయి దీవుల జనాభా దాదాపు 73 వేలుగా ఉంది. స్వర్గాన్ని తలపించే ఈ ప్రాంతాన్ని ది గార్డెన్ ఐల్‌గా చెబుతుంటారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులకు ఈ ప్రాంతం వేదికగా నిలుస్తుంటుంది. పైరేట్స్ ఆఫ్ ది కరేబియన్, జురాసిక్ పార్క్ వంటి చాలా హాలీవుడ్ సినిమాల్ని ఇక్కడే తీశారు. 2014 ఆగస్టులోనే జుకర్‌బర్గ్ ఈ ప్రాంతంలో భూమి కొనుగోలు చేసినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. 2016 క్రిస్మస్ హాలిడే నేపథ్యంలో కవాయి దీవుల్లో మార్క్ పర్యటించి.. కుటుంబంతో కలిసి దిగిన కొన్ని ఫొటోల్ని కూడా పోస్ట్ చేసినట్లు మీడియా కథనాల్లో వచ్చాయి.

# వరుసగా 3 రోజులు బ్యాంకులు బంద్..




మీకు బ్యాంకులో ఏదైనా పని ఉందా? అయితే వీకెండ్ వరకు ఆగకండి. ముందే చూస్కుంటే బెటర్. ఎందుకంటే వరుసగా రెండు వారాంతాలు బ్యాంకులకు వరుసగా 3 రోజుల చొప్పున సెలవులు వస్తున్నాయి. ఇప్పుడు మార్చి 8 నుంచి 10 వరకు బ్యాంకులకు సెలవు ఉంది. ఈ నెలలో మొత్తం వేర్వేరు ప్రాంతాల్ని బట్టి 14 రోజులు బ్యాంకులకు హాలిడే ఉంది.
బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్. వరుసగా 3 రోజులు బ్యాంకులకు సెలవు ఉంది.
బ్యాంక్ హాలిడేగా నిర్ణయించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. దేశంలో చాలా ప్రాంతాల్లో ఈ రోజున సెలవు ఉంది. మార్చి నెలకు సంబంధించి ఆర్‌బీఐ క్యాలెండర్ ప్రకారం మొత్తం 14 రోజులు బ్యాంక్ సెలవులు ఉన్నాయి. వీటిల్లో రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలు కూడా ఉండటం గమనించొచ్చు. అయితే ఇక్కడ విశేషం ఏంటంటే.. రెండు లాంగ్ హాలిడే వీకెండ్స్ ఉన్నాయి. అంటే 3 రోజుల చొప్పున రెండుసార్లు సెలవులు ఉన్నాయి. ఇప్పుడు మార్చి 8న మహాశివరాత్రి సెలవు కాగా.. మార్చి 9న రెండో శనివారం, మార్చి 10న ఆదివారం ఉంది. అంటే ఈ 3 రోజుల పాటు బ్యాంకులకు హాలిడే ఉండటంతో ఏదైనా పని చూసుకోవాలంటే ఈ రెండు రోజుల్లోనే చూసుకోవడం బెటర్. ఉద్యోగాలు చేసే వారికి సెలవులు దొరకడం కష్టం. అందుకే బ్యాంకులో ఏదైనా పని ఉంటే దానికి తగ్గట్లుగా షెడ్యూల్ చేసుకొని వెళ్లాల్సి ఉంటుంది. తీరా అక్కడికి వెళ్లాక బ్యాంక్ క్లోజ్ ఉంటే సమయం వృథా అవుతుంది. పని ఆలస్యం అవుతుంది. అందుకే బ్యాంకులు ఎప్పుడెప్పుడు పనిచేస్తున్నాయి.. హాలిడేస్ ఎప్పుడు ఉన్నాయి అనేది ముందుగానే తెలుసుకోవాలి.
మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న తెలంగాణ,
ఆంధ్రప్రదేశ్ సహా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, చండీగఢ్, ఉత్తరాఖండ్, జమ్మూ- శ్రీనగర్, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాంకులకు హాలిడే ఉంది.
తర్వాత మళ్లీ మార్చి 25న బ్యాంకులకు హోలీ సందర్భంగా పలు రాష్ట్రాల్లో సెలవు ఉండగా.. అంతకుముందు రెండు రోజులు అంటే మార్చి 23న నాలుగో శనివారం, మార్చి 24న ఆదివారం హాలిడే ఉంది. ఇక్కడ కూడా లాంగ్ హాలిడే వీకెండ్ వచ్చిందన్నమాట. బ్యాంకులకు సెలవుల్ని ఆర్బీఐ జాతీయ సెలవులు, ప్రాంతీయ సెలవులు, రెండో నాలుగో శనివారాలు, ఆదివారాలు ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని నిర్ణయిస్తుంటుంది.

# ట్యాక్స్ పేయర్స్‌కి గుడ్‌న్యూస్..

పెండింగ్ రిఫండ్స్ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పన్ను చెల్లింపుదారులకు అదిరే శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్. పెండింగ్ రిటర్న్స్ ప్రాసెసింగ్ పూర్తి చేసి రిఫండ్స్ రిలీజ్ చేస్తామని వెల్లడించింది. అందుకు డెడ్‌లైన్ ఫిక్స్ చేసింది. అర్హులైన వారికి ఇ-మెయిల్స్ పంపిస్తోంది. మరి మీకు వస్తుందమే చెక్ చేసుకోండి. పన్ను చెల్లింపుదారులకు అదిరే శుభవార్త. ఆర్థిక ఏడాది 2020-21 (అసెస్మెంట్ ఇయర్ 2021-22)కు సంబంధించిన ఆదాయపు పన్ను రిఫండ్ కోసం ఎదురుచూస్తున్న వారికి తీపికబురు అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్. ఈ మేరకు మార్చి 1,2024 రోజునే ఆదేశాలు జారీ చేసింది సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్. పెండింగ్ రిఫండ్స్ కోసం చూస్తున్న ట్యాక్స్ పేయర్స్ కి ఆదాయపు ట్యాక్స్ రిఫండ్ ఏప్రిల్ 30, 2024 నాటికి అందజేయనున్నట్లు వెల్లడించింది. ఎవరైతే చాలా రోజులుగా ఆయా పెండింగ్ రిఫండ్ కోసం చూస్తున్నారో వారికి మెయిల్స్ పంపిస్తోంది ఐటీశాఖ. వారు తమ స్టేటస్ తెలుసుకునేందుకు ఇమెయిల్స్ చెక్ చేసుకోవచ్చని తెలిపింది. అలాగే ఏదైనా రిఫండ్ చెల్లించే అవకాశం ఉన్న వారికి సమాచార నోటీసులు పంపించే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు ఇ-మెయిల్స్ చెక్ చేసుకుంటూ ఉండాలని తెలిపింది. సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ ఐటీఆర్స్ ని నిర్ణీత సమయంలోపూ ప్రాసింగ్ చేసిన తర్వాత వాటికి సంబంధించి ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 143(1) ప్రకారం ట్యాక్స్ పేయర్స్‌కి సమాచార నోటీసులు జారీ చేస్తారు. ఇలాంటి సమాచార నోటీసులు అందినట్లయితే వారి ఐటీఆర్ విజయవంతంగా ప్రాసెసింగ్ పూర్తయిందని అర్థం. ఏదైనా రిఫండ్ అమౌంట్ రావాల్సి ఉంటే అది బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. అయితే, చాలా మంది పన్ను చెల్లింపుదారులు ఆర్థిక ఏడాది 2020-21కి సంబంధించిన ఐటీ రిటర్న్స్ ప్రాసెసింగ్ కోసం వేచి చూస్తున్నారు. ఆ ఆర్థిక ఏడాదికి సంబంధించిన ఐటీఆర్ ప్రాసెసింగ్ లో జాప్యం జరిగిన వాటికి ఇప్పుడు మోక్షం లక్షించనుంది. సాంకేతిక సమస్యలు, ఇతర కారణాల వల్ల అసెస్మెంట్ ఇయర్ 2021-22కి సంబంధించిన కొన్ని ఐటీ రిటర్న్స్ ని ప్రాసెసింగ్ చేయలేదని గతంలోనే ఐటీ శాఖ తెలిపింది. సెక్షన్ 143 (1)లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వాటి ప్రాసెసింగ్ నిలిపివేసినట్లు తెలిపింది. దీని కారణంగా సరైన సమయానికి ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారికి సైతం రిఫండ్స్ అందలేదు. అయితే, ఇప్పుడు వాటి ప్రాసెసింగ్ కి డెడ్‌లైన్ ఫిక్స్ చేసింది ఐటీ శాఖ. ఏప్రిల్ 30 లోపు ప్రాసెస్ పూర్తి చేయనున్నట్లు మార్చి 1, 2024 రోజున ప్రకటన చేసింది.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

## ముగ్గురు నక్సల్స్ హతం



ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

# 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో పప్పు.. రెస్టారెంట్‌లో సరికొత్త వంటకం

బంగారం ఎక్కువగా ఉన్న వారిని సాధారణంగా ఏం అంటారు. అంత బంగారం ఎందుకు దాన్ని ఏమైనా తింటారా అని సరదాగా ఆటపట్టిస్తూ ఉంటారు. అయితే ఇది ఇప్పటివరకు కేవలం సామెతగానే ఉన్నా.. ఒక రెస్టారెంట్ మాత్రం సీరియస్‌గా తీసుకుంది. ఏకంగా బంగారంతో కర్రీలు ట్రై చేసింది. బంగారంతో దాల్ కర్రీ వండి ప్రస్తుతం సంచలనం సృష్టించింది. ఇంతకీ ఈ గోల్డెన్ దాల్ కర్రీ ఎలా ఉంటుంది. దాన్ని ఎలా తయారు చేస్తారు. ఆ కర్రీని ఎవరు తయారు చేశారు అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.
రెస్టారెంట్లలో చెఫ్‌లు రోజు రోజుకూ రకరకాల వంటకాలు తయారు చేస్తూ ఉంటారు. ఆ వంటకాలను స్పెషల్ డిష్‌లుగా ప్రచారం చేస్తే.. వాటిని తినడానికి జనం ఎగబడిపోతూ ఉంటారు. తాజాగా 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో చేసిన దాల్ ఫ్రై తయారీకి సంబంధఇంచిన ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. బంగారంతో పప్పు కర్రీని వండడం చూసి నెటిజన్లు అవాక్కవుతున్నారు. దీనికి దాల్ కష్మన్ అని పేరు పెట్టారు. దుబాయ్ ఫెస్టివ్ సిటీ మాల్‌లో చెఫ్ రణ్ వీర్ బ్రార్.. ఈ దాల్ కష్మన్‌ను తయారు చేశారు. అయితే ఇలాంటి వంటకాలతో ఏంటి ఉపయోగం అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ దాల్ కష్మన్‌కు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో 'స్ట్రీట్ ఫుడ్ రిసిప్' అనే అకౌంట్ నుంచి పోస్ట్ చేశారు. దుబాయ్ ఫెస్టివ్ సిటీ మాల్‌లో చెఫ్ రణ్‌వీర్ బ్రార్ తయారు చేశారని.. దానికి 24 క్యారెట్ గోల్డెన్ తడ్కే వాలీ దాల్ అని క్యాప్షన్ కూడా ఇచ్చారు. ఇక ఈ దాల్ కష్మన్ ధర 58 దిర్హామ్‌లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.1300 ఉంటుందని తెలిపారు. ఇక ఈ దాల్ కష్మన్



తయారీలో నూనేను వాడలేదు. ఆ స్థానంలో బంగారం పూతను ఉపయోగించారు. అయితే ఈ దాల్ కష్మ తయారీకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారుతుండటంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. బంగారంతో తయారు చేసిన దాల్ కర్రీ శరీరంలో ఎలా వెళ్తుందని.. ప్రశ్నిస్తున్నారు. ఇక మరికొందరు నెటిజన్లు.. ఈ దాల్ కర్రీని తినాలా లేక భద్రంగా దాచుకోవాలా అని అడుగుతున్నారు. వెల్‌కమ్ టు హెవీ మెటల్ పాయిజన్ అంటూ మరొకరు కామెంట్ చేశారు. రేడియం కా తడ్కా ప్రయత్నించండి అని మరొకరు ట్వీట్ చేశారు. ప్రజలు రోజు రోజుకూ పిచ్చివాళ్లు అయిపోతున్నారన మరో నెటిజన్ ఫైర్ అయ్యాడు. ఇక దుబాయ్‌లో ఆహార పదార్థాల్లో బంగారాన్ని కలిపి వండడం చాలా సర్వసాధారణం. ఐస్‌క్రీమ్‌ల నుంచి చాక్లెట్ల వరకు.. అన్ని రకాల ఆహార పదార్థాల్లో బంగారం పొడిలా చేసి ఉపయోగిస్తారు. హార్డ్ రాక్ కేఫ్‌లో బంగారు బర్గర్‌లను తయారు చేస్తారు. ఆ కేఫ్‌లో స్టీక్ ప్యాటీ అనే బర్గర్‌ను 24 క్యారెట్ల బంగారంతో తయారు చేస్తారు. ఇక స్కూపీ అనే మరో రెస్టారెంట్‌లో బంగారంతో తయారు చేసిన బ్లాక్ చార్‌కోల్ ఐస్‌క్రీమ్ దొరుకుతుంది. ఈ ఐస్‌క్రీమ్ ధర 3 వేల దిర్హామ్‌లు అంటే భారత కరెన్సీలో అక్షరాలా రూ.67715 ఉంటుంది. ఇక సాఫ్నా ఎడ్డార్ రెస్టారెంట్‌లో బంగారు ట్రే, బంగారు స్పూన్, గోల్డెన్ బోన్ చైనా కప్‌పై 24 క్యారెట్ల బంగారంతో కాఫీ తయారు చేస్తారు.

# ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండట ంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరపున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది.

# ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో ఆ ప్రక్రియ మళ్లీ వాయిదా

**న్యూఢిల్లీ:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.

# విమానం వదిలేసి డెలివరీ చేసిన పైలట్.. చివరికి ఏం జరిగిందంటే?

విమానంలో ప్రయాణించే ప్రయాణికులకు.. ప్రయాణం మధ్యలో అస్వస్థత, అనారోగ్యం రావడం జరుగుతూనే ఉంటాయి. అలాంటి సమయంలో విమానంలో ఉండే సిబ్బంది వారికి చికిత్స అందిస్తూ ఉంటారు. ఇంకా ఏవైనా పెద్ద ఆరోగ్య సమస్యలు ఎదురైతే అత్యవసర ల్యాండింగ్ చేసి వారిని హాస్పిటల్‌కు తరలిస్తారు. కానీ తాజాగా ఓ విమానంలో ప్రయాణిస్తున్న గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో పైలట్ వచ్చి డెలివరీ చేయడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఇంతకీ ఈ సంఘటన ఎక్కడ జరిగింది. డెలివరీ తర్వాత ఆ తల్లీబిడ్డలు ఎలా ఉన్నారు. అసలు ఆ పైలట్ డెలివరీ ఎలా చేశారు. విమానం గాల్లో ఉండగా అనారోగ్య సమస్యలు తలెత్తడం, హెల్త్ ఎమర్జెన్సీ రావడం మనం ఇప్పటివరకు ఎన్నోసార్లు చూశాం. అలాంటి సమయం లో ఆ విమానంలో ఉన్న ప్రయాణికుల్లో ఎవరైనా డాక్టర్లు ఉంటే ప్రథమ చికిత్స చేసి వారి ప్రాణాలు కాపాడిన సంఘటనలు చాలానే ఉన్నాయి. డాక్టర్లు ఎవరూ లేకపోతే ఆ విమానాన్ని దగ్గర్లో ఉన్న ఎయిర్‌పోర్టుల్లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసి.. వారిని హుటాహుటిన ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తూ ఉంటారు. అయితే తాజాగా విమానంలో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలికి ఆ విమానం గాల్లో ఉండగా.. పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో ఆ విమానాన్ని నడుపుతున్న పైలట్ రంగంలోకి దిగాడు. ఆ మహిళకు ప్రసవం చేసి బిడ్డను బయటికి తీశాడు. దీంతో ఆ విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అంతా ఆ పైలట్ చేసిన పనికి ప్రశంసల జల్లు కురిపించారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు విమానంలోనే ఓ పైలట్ సక్సెస్‌ఫుల్‌గా డెలివరీ చేసి.. తల్లీబిడ్డలను కాపాడాడు. తైవాన్ నుంచి బ్యాంకాక్‌కు బయల్దేరిన వీట్‌జెట్‌కు చెందిన ఒక విమానంలో ఈ సంఘటన చోటు చేసుకుం ది. ఆ విమానం గాల్లోకి ఎగిరిన కొద్ది సేపటికి అందులో ప్రయాణిస్తున్న ఓ గర్భిణీకి నొప్పులు ప్రారంభం అయ్యాయి. ఆ తర్వాత ఆ పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో బాత్‌రూంకు వెళ్లింది. అయితే ఆమె పరిస్థితిని చూసిన విమాన సిబ్బంది.. విషయాన్ని ఆ విమానం పైలట్ అయిన జాకరిన్‌కు తెలిపారు. అయితే ఆ విమానం ల్యాండింగ్ కావడానికి సమయం ఉండ టం, ఆ విమానంలో ఎవరూ డాక్టర్లు అందుబాటు లో ఉండకపోవడంతో వెంటనే ఆ విమానం నడిపే బాధ్యతను జాకరిన్ తన కో-పైలట్‌కు అప్పగించాడు. వెంటనే తనకు తెలిసిన డాక్టర్లకు ఫోన్ చేసిన జాకరిన్.. గర్భిణీ పరిస్థితిని వారికి వివరించాడు. ఈ క్రమంలోనే వారు ఇచ్చిన సూచనలతో ఈ మహిళకు ప్రసవం చేయడం ప్రారంభించాడు. ఆ డాక్టర్లు చెప్పిన సూచనలు, విమా నంలో ఉన్న ఇతర ప్రయాణికుల సహాయంతో ఆ మహిళకు విజయవంతంగా ప్రసవం చేసి.. మగబిడ్డను బయటికి తీశాడు. దీంతో ఆ విమానంలో ఉన్న ప్రయాణికులు అంతా జాకరిన్ చూపించిన సమయ స్ఫూర్తికి ప్రశంసలు కురిపించారు. ఇక విమానం బ్యాంకాక్‌కు చేరుకోగానే.. ఆ తల్లీబిడ్డను ఆస్పత్రికి తరలిం చి తర్వాతి చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరూ సురక్షితంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు. ఇక ఆ విమానం గాల్లో ఉండగా.. జన్మించిన మగ శిశువుకు 'స్కై బేబీ' అని పేరు కూడా పెట్టారు. ఈ విషయాన్ని జాకరిన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడిం చాడు. తాను 18 ఏళ్లుగా పైలట్‌గా విధులు నిర్వర్తి స్తున్నా.. ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు ఎదురుకా లేదని తెలిపాడు. అయినప్పటికీ డాక్టర్ల సహాయంతో ఆ మహిళకు సక్సెస్‌ఫుల్‌గా డెలివరీ చేసినట్లు చెప్పాజు. 2020 లో ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ట్రావెల్ మెడిసిన్ నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. 1929 నుంచి 2018 మధ్య విమానాల్లో ఇలాంటి డెలివరీ ఘటనలు జరిగాయి.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ స్థాయి శిక్షణ



**వివిధ పోటీ పరీక్షల్లో రాణించేలా తర్ఫీదు**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రుద్రంగి జనవరి 9 (జనం సాక్షి)**

ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభించామని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వెల్లడించారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కెజిబివి) లలో ఐఐటి, జేఈఈ, నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి కెజిబివి లో విద్యార్థినులకు ఐఐటి, జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమర్ ఝా కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. రుద్రంగిలోని కేజీబీవీ లో ఇప్పటికే ప్రహరీ గోడ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయనీ విప్ చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 కెజిబివిలలో అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఐఐటి, జేఈఈ, నీట్, యూజి ఫౌండేషన్ కోర్సులను ఆన్లైన్ కోచింగ్ , లైవ్ క్లాసెస్ చెప్పి, విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి అవకాశం, వారంతరాల్లో టెస్టులు నిర్వహిస్తారని వివరించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేజీబీవి లలో ఆన్లైన్ క్లాసులు ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. డిల్లీ, హైద్రాబాద్, రాజస్థాన్, కోట లలో ఇచ్చే కోచింగ్ అన్ అకాడమీ సౌజన్యంతో ముందుకు పోతున్నారనీ తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలు, కళాశాల ల్లో ఇచ్చే కోచింగ్ ప్రభుత్వ సహాయంతో కేజీబీవి లో అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ మంకు వనిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నైట్ పెట్రోలింగ్ విధులు మరింత పటిష్టం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 09 (జనం సాక్షి) :**



**అర్ధవార్షిక కమిషనరేట్ స్థాయి నేర సమీక్ష సమావేశం**

**పలు కీలక అంశాలపై సమీక్ష చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి.**

కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో బుధవారం రోజు కమీషనరేటులోని అన్ని విభాగాల అధికారులు, పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ. లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... అధికారులంతా విసిబిల్ పోలీసింగ్ ప్రాముఖ్యత పెంచాలని గ్రామాలు, వార్డుల సందర్శించి ప్రజలతో సమావేశమయ్యే సందర్భంలో స్థానికంగా వుండే అక్రమ కార్యకలాపాలపై ఆరాతీయాలన్నారు. పోలీస్ చర్యలు క్షేత్రస్థాయిలో ఫలితాలనిచ్చే విధంగా ఉండాలని సూచించారు. కమీషనరేట్ వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ విధులను మరింత పటిష్టంగా మెరుగు పరిచామన్నారు. నైట్ పెట్రోలింగ్ లో భాగంగా నైట్ డ్యూటీ ఆఫీసర్, నైట్ రౌండ్ ఆఫీసర్, నైట్ పెట్రోలింగ్ ఆఫీసర్, నైట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులను నియమించి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. డయల్ 100 ద్వారా వచ్చే ప్రతీ ఫిర్యాదులను వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఏదైనా శాంతిభద్రతల సమస్య తలెత్తిన వెంటనే స్పదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలోని ఫిర్యాదులు ఎక్కువగా అందే ప్రాంతాలపై దృష్టి పెంచాలన్నారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. అక్రమ గంజాయి రవాణా, వాడకం పెరిగిపోతున్నందున దానిని అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిషనరేట్ స్థాయిలో నార్కోటిక్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామని దాని సహాయంతో క్షేత్రస్థాయిలో దృష్టి కనబరచి ఎన్.డి.పి.ఎస్. యాక్ట్ ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు. సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నందున వాటి నియంత్రణ, అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ స్టేషన్ల వారీగా సైబర్ వారియర్ లను నియమించామని, సంబంధిత పోలీస్ స్టేషన్లో సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే వారు స్పందించి, బాధితులకు సహకరించి 1930 కి , ఎన్.సి.ఆర్.బి పోర్టల్ కి సమాచారం అందించి అకనాలెడ్జ్ ని పొందాలని, దాని ఆధారంగా పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల వారీగా చాలా కాలంగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు, అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏ.ఎస్.పి. శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపిఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మి నారాయణ తో పాటుగా డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ శరత్, కమిషనరేట్ పరిధిలోగల పలు కోర్టుల్లో పనిచేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల ఫుట్బాల్ పోటీలు ప్రారంభం







**క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తాం**

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**రామకృష్ణాపూర్, జనవరి 09 (జనంసాక్షి):**

అస్మిత ఖేలో ఇండియా అండర్-13 ఉమెన్స్ ఫుట్బాల్ లీగ్ 2024-25 టోర్నమెంట్ను పెద్ద పెల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గురువారం రామకృష్ణాపూర్ టాగూర్ స్టేడియంలో ప్రారంభించారు. క్రీడా జెండాను ఎగరవేసి, క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్ క్రీడాకారులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు. మహిళలు క్రీడారంగంలో ముందుకు రావడం, తమ ప్రతిభను ప్రపంచానికి చూపడం ఎంతో అవసరం అని అన్నారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించడం తన ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. క్రీడల ద్వారా వారు కేవలం శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా, నైపుణ్యం, సమయపాలన, జట్టు భావన వంటి జీవితపాఠాలు కూడా నేర్చుకుంటారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని, మీ అందరి సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత ఎక్కువగా నిర్వహించి మన ప్రాంత క్రీడాకారిణులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలిపే దిశగా పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, మందమర్రి జిఎం దేవేందర్, పీఎం శ్యాంసుందర్, ఏసిపి రవికుమార్, సీఐ శశిధర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఠాగూర్ స్టేడియంలో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ డైరీ నీ పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డ వంశీకృష్ణ గురువారం ఆవిష్కరించారు.

అనంతరం

తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ జి. కనకయ్య ,ట్రెజరర్ సత్యనారాయణ

ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు వంశీకృష్ణ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

# క్యూ ఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9 (జనం సాక్షి)**



తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా జితేందర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ క్యూ ఆర్ కోడ్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్రంలో అన్ని జిల్లాల పోలీస్ అధికారులతో క్యూఆర్ కోడ్ వాల్ పోస్టర్ సంబందించిన ప్రాధాన్యతను తెలియజేయడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ పోలీస్ సిటిజెన్ ఫీడ్ బ్యాక్ పోస్టర్ ను కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైతన్య రెడ్డి, ఐపీఎస్, ఏఎస్పీ గారు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసు, సిఐ జార్జ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తాం

**కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9 (జనం సాక్షి)**



దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబంధించినవి పరిస్కరించడాని, చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సదరం క్యాంప్ లకు హాజరైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్స్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు, నాలుగు సంవత్సరాల కాలానికి ఇచ్చే సదరం సర్టిఫికెట్స్ కు మీ సేవా ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు లేఖలు రాస్తామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలపై అర్జీలను ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమర్పించ వచ్చని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేకంగా సీట్ల కేటాయింపు విషయంలో డిపో మేనేజర్ లతో చర్చించి చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద 150 రోజుల పని దినాలు కల్పించాలని

తెలిపారు. అంతకుముందు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పలు సమస్యలపై కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు

కలెక్టర్ వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా విద్య శాఖాధికారి రాజు, ఎల్.డి.ఎం. రవికాంత్, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ టిక్కెట్" యాప్‌తో సేవలు సులభతరం



**యాప్ ను ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని, (జనంసాక్షి) :**

తెలంగాణ అంతటా వివిధ సేవలకు ప్రాప్యతను సులభతరం చేయడానికి ఒక చొరవ "మీ టిక్కెట్" యాప్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దేళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణా డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ(ఈఎస్డీ) రూపొందించిన ఈ 'మీ టికెట్' యాప్ ను ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు గురువారం సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. "మీ టికెట్"తో పౌరులు ఆర్టీసీ మెట్రో, ఆలయ దర్శనం, పార్కులు, జంతుప్రదర్శన శాలలు, బోటింగ్, మ్యూజియంలు, వినోద టిక్కెట్‌లను అప్రయత్నంగా ఒకే చోట బుక్ చేసుకోవచ్చున్నారు. తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ ద్వారా డెవలప్ చేయబడిన ఈ యాప్ యూపీఐ చెల్లింపులకు మద్దతు ఇస్తుంది సున్నా అదనపు ఛార్జీలకు హామీ ఇస్తుంది. ఈ యాప్ ఆకర్షణల కోసం లొకేషన్ ఆధారిత సిఫార్సులను అందిస్తుంది. కమ్యూనిటీ హాళ్లు, జిమ్‌లు మరియు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల వంటి జిహెచ్ఎంసి సౌకర్యాల కోసం బుకింగ్‌లను అనుమతిస్తుంది. అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలనే మా ప్రభుత్వ నిబద్ధతకు ఈ చొరవ ప్రతిబింబంగా నిలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.



# పిల్లలకి సమతుల్య ఆహారం' పై తల్లులకు శిక్షణ

**కరీంనగర్ బ్యూరో, జనవరి 09 (జనం సాక్షి) :**

స్థానిక మంకమ్మతోట లోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల (పి.ఎల్.జి) లో 3 రోజులుగా పోషణ, దాని ప్రాముఖ్యత గురించి దేవెందర్ (డైటీషియన్) చే శిభిరాన్ని నిర్వహించింది. పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, దాని ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించడం, పోషకమైన ఆహారాన్ని ప్రోత్సహించడంలో ఆచరణాత్మక చిట్కాలను అందించడంపై దృష్టి పెట్టామని ప్రధానోపాధ్యాయులు కవిత తెలిపారు. పిల్లలలో సరైన పెరుగుదల, వారి అభివృద్ధికి సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను శాస్త్రీయ పద్దతిలో తెల్పడం జరిగింది. పిల్లల ఆహారంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని పరిచయం చేయడానికి ఆచరణాత్మక చిట్కాలు, పిక్కీ (సెలెక్టెడ్ ఫుడ్ ) ఈటింగ్ , ఫుడ్ అలర్జీలు, హెల్తీ స్నాక్ ఐడియాలు, మీల్ ప్లానింగ్ సూచనలు వంటి పిల్లలలో సాధారణ పోషకాహార సవాలును నిర్వహించడానికి వ్యూహాలు, ఎటువంటి పౌష్టికాహారం పిల్లల శరీరం, మనస్సు అభివృద్ధిని మెరుగుపరుస్తుందన్న దాని విషయంలో విశ్లేషణాత్మకంగా చర్చ జరిగింది. పారమిత విధ్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ.. విద్యలో సమతుల్యమైన ఆహారం అనేది ఒక భాగమని పిల్లల ఆహారపు అలవాట్లు వారి శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పారమిత విధ్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాద్యాయులు కవిత పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎప్పుడు..?





**తంగళ్ళపల్లి జనవరి 09(జనం సాక్షి)**





తంగళ్ళపల్లి మండలం, అంకుసాపూర్, తాడూరు గ్రామాలో రైతు భరోసా ఎప్పుడు ఇస్తావు రేవంత్ అంటూ వాల్ పోస్టర్ల కలకలం రేపేంది. స్థానికులు వెల్లడించిన ప్రకారం అంకుసాపూర్ గ్రామంలో ఎగ్గొట్టిన రైతు భరోసా ఎప్పుడు వేస్తావు రేవంత్ అని, రైతులకు రైతు భరోసా పడలేదు అంటూ లెక్కలతో కూడిన వాల్ పోస్టర్లు గ్రామంలో పలుచోట్ల అతికించడంతో వాల్ పోస్టర్ల కలకలం రేపింది. గ్రామస్తులు ఉదయం లేచి చూసేసరికి గ్రామంలో పలుచోట్ల వాల్ పోస్టర్లు వెలవడంతో గ్రామస్తులు నివ్వర పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికి బాకీ పడ్డ రైతు భరోసా ఎకరానికి 17,500 అని రెండెకరాలకు 35000 వేలు, మూడెకరాలకు 52,500, నాలుగు ఎకరాలకు 70 వేల రూపాయలు, 5 ఎకరాలకు 80, వేల500 రూపాయలు, ఆరెకరాలకు 1, లక్ష5, వేలు, ఏడెకరాలకు 1 లక్ష,22 వేల,500 అని, మరొకటి లెక్కలతో కూడిన రెండు పోస్టల్ పక్కపక్కనే కొందరు వ్యక్తులు గ్రామంలో పలుచోట్ల గోడలకు, రోడ్లపై ఉన్న సిమెంట్ బెంచ్ లకు కరపత్రాలను గుర్తుతెలియని వ్యక్తులు అతికించారు. వీటిని బిఆర్ఎస్ నాయకులా,ఎవరైనా ఆకతాయిలు వాల్ పోస్టర్లను అతికించారా అని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు.

# శంషాబాద్‌లో దారుణం.

**రెండు నెలల క్రితం అదృశ్యమైన మహిళ**

**అత్త చేతిలో దారుణ హత్య**

**శంషాబాద్, జనవరి 9 ( జనంసాక్షి)**



శంషాబాద్ లో దారుణం జరిగింది. రెండు నెలల క్రితం అదృశ్యమైన మహిళ. అత్త చేతిలో కోడలు దారుణ హత్యకు గురైన సంఘటన ఎయిర్పోర్ట్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. రామంజ పూర్ లో అదృశ్యమైన మహిళ శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శంషాబాద్ మండలం రామంజపూర్ తండా గ్రామానికి చెందిన మూడవత్ దుళి(38) సురేష్ భార్యాభర్తలు. గత సంవత్సరం నవంబర్ 10వ తేదీన వారిద్దరు కలిసి శంషాబాద్ లో పని ఉందని రామంజపూర్ గ్రామంలో బస్సు ఎక్కి బయలుదేరారు. అయితే కొంత దూరం వచ్చిన తర్వాత ఆమె బస్సులో కనిపించలేదు. ఈ విషయంపై ఆమె భర్త అదేరోజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సరిగ్గా రెండు నెలలకు ఆమె అత్యకు గురివిందని తేల్చారు. అదే రోజు ఆమె సాతంరాయి లోని తన అత్త తులసి ఇంటికి వెళ్ళింది. అక్కడ ఆమెతో జరిగిన గొడవలో మాట మాట పెరిగడం తో ఆమె తన కోడలిని దారుణంగా హత్య చేసింది . హత్య చేసి సాతంరాయి లోని నిర్మానుష్య ప్రదేశంలో గుంత తవ్వి పూడ్చిపెట్టింది. దర్యాప్తులో భాగంగా అనుమానంతో కుటుంబ సభ్యులను విచారించిన పోలీసులకు అసలు విషయం బయటపడింది. జరిగిన విషయం పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ప్రజల అభిప్రాయానికి విలువ ఇస్తాం

ఏటూరునాగారం ఏఎస్పీ

**ఏటూరునాగారం, జనవరి 09(జనంసాక్షి)**






తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం, పోలీసులు ప్రజల అభిప్రాయాన్ని విలువ ఇవ్వడం జరుగుతుంది అనే పోస్టర్ ను ఏటూరునాగారం సబ్ డివిజన్ కేంద్రంలో గురువారం రోజున ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆవిష్కరించారు. డీజీపీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు గురువారం రోజున ఏటూరు నాగారం సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ మొట్ట మొదటిసారిగా తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణ పోస్టర్ ను ఏఎస్పీ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు అందిస్తున్న సేవలుపై ప్రజల్లో నేలకొన్న అభిప్రాయాలు తెలియజేయడం కోసం, క్యూఆర్ కోడ్ ను ప్రజలకు అందుబాటులో తీసుకోవడం జరిగిందన్నారు . తమ తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రజా సమస్యలే పరిష్కారం ద్యేయంగా పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, వాజేడు మండలం పేరూరు ఎస్సై గుగ్రం కృష్ణ ప్రసాద్, వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై ఎన్ రాజకుమార్, వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు తదితర పోలీస్ సిబ్బంది

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో, జనవరి 09 (జనం సాక్షి)**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతా మాసోత్సవాల కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లా కలెక్టరేట్లో గురువారం రోడ్డు భద్రత మహోత్సవాల కమిటీ మీటింగ్ జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు జిల్లాలో జనవరి 31 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాస ఉత్సవాల ఏర్పాటుకు రోడ్డు అండ్ బిల్డింగ్స్ అధికారి నిర్దేశించిన ఆయా శాఖల అధికారులు వారు చేయవలసిన విధివిధానాలను రూపొందించిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలలో 75% నుండి 80% డ్రైవర్ల తప్పిదాల వల్ల సంభవిస్తాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తిలో అభివృద్ధి

**మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

**ములుగు ప్రతినిధి, జనవరి 09(జనంసాక్షి).**





రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంను మోడల్ గ్రామం గా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.గురువారం తాడువాయి మండలం లోని కొండపర్తి గ్రామంలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో రాష్ట్ర గవర్నర్ ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లాలోని ఒక గ్రామంను దత్తత తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించి గవర్నర్ కొండపర్తి గ్రామంను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించరని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకోవడం చాలా అదృష్టంమని అన్నారు. గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం ద్వారా మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. స్కూల్ అంగన్వాడి భవనాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, వాటర్ సప్లై ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

తరగతి గదులలో డ్యూయల్ డేస్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు, డ్రైనేజ్ నిర్మించుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడని త్వరలో ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షలు మంజూరు అవుతాయని, ఇండ్లు నిర్మించుకోవడానికి గ్రామ ప్రజలు అందరు కలిసి ఒక ప్రణాళిక రూపొందించు కావాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ఈఈ వీరభద్రం, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వరరావు, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కరీమాబాద్ దర్గా వద్ద అన్నపూర్ణ క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు

### మంత్రి ఆదేశాల మేరకు క్యాంటీన్ ఏర్పాటు

**వరంగల్ ఈస్ట్, జనవరి 09 (జనం సాక్షి)**

రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ ఆదేశాల మేరకు బల్దియా పరిధి 40 డివిజన్ ఉర్సు కరీమాబాద్ దర్గా ప్రాంతంలో బల్దియా ఆధ్వర్యంలో అన్నపూర్ణ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ క్రమంలో బల్దియా కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ఉర్సు దర్గా సమీపంలో గల కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో అన్నపూర్ణ క్యాంటీన్ ఏర్పాటుకు పరిసర ప్రాంతాన్ని పారిశుద్ధ్య సిబ్బంది తో శుభ్రం చేయించడం జరిగిందని, ఇందుకోసం కియోస్క్ (క్యాంటీన్ ఏర్పాటుకు డబ్బా) ఏర్పాటు చేయాల్సి ఉందని, త్వరలో కియోస్క్ ఏర్పాటు చేసి మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆరోగ్య అధికారులు తెలిపారు.

## ఉపాధిహామీ ప్రజావేదికలో ప్రజలు ఎక్కడ!



**మల్హర్, జనవరి 09(జనంసాక్షి)**

భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్ర మైన తాడిచర్ల గ్రామం లో గురువారం రోజున జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికలో ప్రజలు కరువయ్యారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు.మండలం లోని పలు గ్రామాలలో జరిగిన పనులపై సోషల్ అడిట్ బృందం నిర్వహించన నివేదికలు ప్రవేశపెట్టినారు.ఉపాధి హామీ సిబ్బంది గ్రామాలలో ప్రజలకు సమాచారం ఇవ్వలేదు. ప్రతి గ్రామం లో దండోరా వేయించి ప్రజలందరికి తెలియచేప్పాలిసి ఉండగా ఉపాధిహామీ సిబ్బంది ఎవరికీ సమాచారం ఇవ్వలేదు. ప్రజలు ఎవరు రాలేదు. అంత అధికారులు, ఉద్యోగులే ఉన్నారు.

## సింగరేణి ఓపెన్ కాస్ట్ వాహనాలను అడ్డుకున్న రైతులు



**చెన్నూర్, జనవరి, 9 (జనం సాక్షి)**

నియోజకవర్గంలోని జైపూర్ మండల పరిధిలో గల రామారావు పేట గ్రామ ప్రజలు వందల ఎకరాల్లో ఉన్న పంట పొలాలకు వెళ్లే రహదారిని సింగరేణి అధికారులు మూసివేసే ప్రయత్నం చేస్తున్నారని రోడ్డుపై బైఠాయించి వాహనాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రాని అధికారులు ఓ రైస్ మిల్లు కోసం ప్రత్యేకంగా

రహదారి వేసేందుకు నిధులు వెచ్చించడం విస్మయానికి గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు ఓపెన్ కాస్ట్ వల్ల వచ్చే దుమ్ము ,ధూళి, రోడ్డు ,సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని రైతుల సౌకర్యార్థం నూతన సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

**అదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి).**




సిటిజన్ ఫీడ్ బ్యాక్ తెలియజేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ను ప్రారంభించిన నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని పోలీసు సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మరియు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్ ఆద్వర్యంలో గురువారం ప్రజాభిప్రాయం కు సంబంధించిన క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర పోలీసుల సేవలపై ఔట్ సోర్సింగ్ సిబ్బంది కాల్స్ ద్వారా సేకరించి ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించే విదంగా ఉండేదన్నారు. పిటిషన్ ఎఫ్ఐఆర్ ఈ చలాన్ పాస్ పోర్ట్ మరియు ఇతర అంశాలపై పోలీసు అధికారుల ప్రతిస్పందన ప్రవర్తన వారి అభిప్రాయాలను నమోదు చేసే అవకాశం ఉంది. పోలీస్ స్టేషన్లో అధికారులు సేకరించిన అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ లలో రేటింగ్ చేయబడతారని తెలియజేశారు. ఈ అభిప్రాయ సేకరణ ను సరికొత్త నూతన సాంకేతికత క్యూఆర్ కోడ్ ద్వారా నవీకరించబడిందని ఎస్పీ తెలిపారు. ఇంతకు ముందు పద్ధతిలో లేనటువంటి పోలీసు సేవలు పిటిషనర్ మరియు బాధితులు తమ అభిప్రాయాన్ని ప్రస్తుతం సులభంగా అందించడానికి ఇలాంటి ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ క్యూ ఆర్ కోడ్ ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ లలో ప్రజలకు సులభంగా కనిపించే విధంగా రిసెప్షన్ సెంటర్, స్టేషన్ హౌస్ అధికారి రూమ్ నందు, ప్రజలు వేచి ఉండే గది నందు, బయటి ప్రవేశ ద్వారం దగ్గర అందుబాటులో ఉంచాలని తెలిపారు. సిబ్బంది అందరికీ ఈ పోస్టర్లు చెరిగిపోకుండా దెబ్బతినకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ద్వేయం ..

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి..

**వరంగల్ ప్రతినిధి: జనవరి 9 (జనం సాక్షి)**




కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం గీసుగొండ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 57 వ తెలంగాణ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖో ఖో చాంపియన్ షిప్ 2024-25 పోటీలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని అన్నారు.క్రీడారంగంలో యువత ప్రతిభ కనబరిచాలని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపొందేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీడల నిర్వాహకులు కోట రాంబాబు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పాలెం డిగ్రీ కళాశాల మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి9(జనంసాక్షి):**





నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పరిధిలోని పాలెం లోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ పి రాములు తమ అధ్యాపక బృందం తో కలిసి గురువారం పాలమూరు యూనివర్సిటీ లో వైస్ ఛాన్సలర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.చెన్నప్ప, ఓ.ఎస్.డి మధుసూధన్ రెడ్డి, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డా.కె. రాజ్ కుమార్, అడిషనల్ కంట్రోలర్ శాంతి ప్రియ, విజయలక్ష్మి లు విడుదల చేశారు. అనంతరం సాయంత్రం కళాశాలలో కూడా విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాములు మాట్లాడుతూ విద్యార్థులందరూ రెండవ సెమిస్టర్ కు అర్హత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను కళాశాల వెబ్ సైట్ లో చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడిషనల్ కంట్రోలర్ శివ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మజ,లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాస్, అధ్యాపక బృందం డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, డాక్టర్ రాధాకుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రవికుమార్, రమేష్, మనోజ్ కుమార్, ప్రకాష్, యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ కవిత, అధ్యాపకేతర బృందం అక్బర్,కుర్మయ్య, బాలస్వామి, నాగేష్ పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఔట్సోర్సింగ్ ఉద్యోగి అవినీతిపై పిర్యాదు.



**ఆదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏళ్లుగా పనిచేస్తున్న ఓ ఉద్యోగి అవినీతికి పాల్పడుతున్నాడని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం యువజన కాంగ్రెస్ నాయకులు సామా రూపేష్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్ కు పిర్యాదు చేశారు. ఈసందర్భంగా రూపేష్ మాట్లాడుతూ సదరు ఉద్యోగి ఒకరు ఏళ్లుగా ఇదే కార్యాలయంలో పనిచేస్తున్నారని, ఈయన చేస్తున్న అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు.ఆయనపై ఎన్నో విమర్శలు వచ్చిన కూడ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అన్నారు.దీంతో ఆ సదరు ఉద్యోగి ఇంకా ఇష్టారీతిన అవినీతికి పాల్పడుతున్నాడని వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీ ఏం అండ్ హెచ్ ను కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయన వెంట యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు ,యువజన కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి,ఫెరోజ్,తది తరులు ఉన్నారు.

## సింగరేణిలో కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



### భూపాలపల్లి ఏరియా జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి

**భూపాలపల్లి, జనవరి 9 (జనంసాక్షి)**

భూపాలపల్లి ఏరియా సింగరేణి జిఎం కార్యాలయం నందు గురువారం నాడు కారుణ్య నియామకాల క్రింద ఏరియా జి ఎం ఏ రాజేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా 9 మంది ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిఎం మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ నిబద్ధతతో అంకితభావంతో మీకు ఇచ్చిన ఈ అవకాశాలను ఉపయోగించుకుంటూ ఉత్పత్తిలో భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా ఎలాంటి గైర్హాజర్ లేకుండా రోజు విధులకు హాజరై మీకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్క కార్మికుడు కనీసం 190 మాస్టర్స్ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు జ్యోతి, మారుతి, రాజు, యూనియన్ నాయకులు రమేష్, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
10 జనవరి 2025

# సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం



- పెప్సీ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 9 (జనంసాక్షి)** : సంఘటితంగా ఉండటం ద్వారా కుల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాల ద్వారా ఆయా వర్గాల ఐక్యత ఏర్పడుతుందని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో గురువారం పెరిక కుల ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పెప్సీ) క్యాలెండర్ ను కోదండరాం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ తో కల్సి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన ద్వారా అన్ని వర్గాల నిష్పత్తి స్పష్టతకు వస్తుందని ఆశభావం వ్యక్తం చేసారు. పెరిక కులస్తుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కులగణన ద్వారా అన్ని వర్గాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన వ్యవహారం ఆషామాషీ కాదని పెప్సీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుకు పూనుకున్నారని అన్నారు. మేమెంత ఉన్నామన్నది మాకు ఇప్పటికీ తెలువక, తమకు దామాషా ప్రకారం రావాల్సిన పదవులు, హక్కులు ఇప్పటికీ లభించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల వసతి గృహం వ్యవస్థపాక సభ్యులు, ఏడ్మా నర్సింగ రావు, పెప్సీ నాయకులు గుమ్మళ్ళ మల్లికార్జున్, రాష్ట్ర కోశాధికారి అప్పని సతీష్ కుమార్, ఉమ్మడి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అకా రాధాకృష్ణ, బేడుద వెంకటయ్య, శ్రీరామ్ వీరయ్య, మేడిశెట్టి శ్రీనివాస్ రావు, బోళ్ల వీర ప్రతాప్, రాందేని చంద్రమౌళి, శ్రీరామ్ సత్యనారాయణ, బండి శ్రీకాంత్, అచ్చ పరమేశ్వర్, బగ్గని జనార్ధన్, ముద్దసాని శ్రీనివాస్ తదితరులు, పెప్సీ,పెరిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఒక్కో సినిమాకు ఒక్కో తీరా..?

- గేమ్ ఛేంజర్‌కు ఎందుకు అదనపు షోలు?
- సీఎం రేవంత్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్



**హైదరాబాద్, జనవరి 9 (జనంసాక్షి)** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణి మరోసారి నిరూపితమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. గేమ్ ఛేంజర్ సినిమాకు ఎందుకు అదనపు షోలు..? టికెట్ రేట్ల పెంపు ఎందుకు..? అని దేశపతి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు, అదనపు షోలకు అనుమతిస్తూ జారీ చేసిన జీవోతో రేవంత్ రెడ్డిది రెండు నాల్కల ధోరణి అని అర్థమైపోయింది. టికెట్ల పెంపుదల ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఆయన ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. ఈ జీవోపై వివరణ ఇవ్వాలి. గేమ్ ఛేంజర్ సినిమా వచ్చేసరికి రేట్ల పెంపుదలకు అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకమైన ప్రివిలేజ్ ఎందుకు..? ఇక నుంచి బెనిఫిట్ షోలు, అదనపు షోలు ఉండవని సీఎం నెల రోజుల క్రితం అసెంబ్లీలో ప్రకటించారు. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు ప్రివిలేజ్ ఇస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. నిజానికి దిల్ రాజు అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడు కూడా కలిసి రాలేదు. ఏ ఒక్క రోజు కూడా తెలంగాణకు అండగా నిలబడలేదు. సంక్రాంతికి వస్తున్నాం ఫంక్షన్‌లో తెలంగాణ కల్చర్‌ను దిల్ రాజు అవమానించాడు. ఆయనకు ఆంధ్రాలోనే సినిమాలకు వైబ్ ఉంటుందట. తెలంగాణలో వైబ్ ఉండదట. తెలంగాణలో సినిమాలు మానుకో దిల్ రాజు. కల్లు, మాంసం దుకాణాలు పెట్టుకో.. ఇక్కడ వైబ్ ఉంటుంది. నీకు కావాల్సింది వైబ్ కదా. ఇక్కడి సినిమాలకు వైబ్ ఉండదని అంటున్నవ్ కదా.. అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. సినిమా టికెట్ రేట్లు పెంచమన్న రేవంత్ రెడ్డి పూటకోమాట మార్చుతున్నాడు. సినిమా టోగ్రఫి శాఖ మంత్రి టికెట్ రేట్ల పెంపుదల ఉండదని ప్రకటించారు. మరి దీనిపై సమాధానం చెప్పాలి. సినిమాలు విడుదలైతే టికెట్ రేట్లు పెంచి పేద ప్రజల జేబులు లూటీ చేయొద్దన్నాడు రేవంత్ రెడ్డి. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు పెంచాల్సిన అవసరం వచ్చింది. నిజాయితీ లేని ముఖ్యమంత్రి, మంత్రులు ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు.

# నీటి సంపులో పడి కూలీ మృతి

**జగిత్యాల, జనవరి 9 (జనంసాక్షి)** : బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఓ కూలీ నీటి సంపులో పడి అర్ధాంతరంగా తనువు చాలించాడు. ఈ విషాదకర సంఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బిహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీ సచిన్ చౌదరి(38) కొద్ది రోజుల నుంచి స్థానిక శివరామకృష్ణ ఆగ్రో ఇండస్ట్రీ రైల్ మిల్లులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అతను బాయిలర్‌కు వాడే నీటి సంపు వద్ద వద్ద కూర్చొని ఉండగా ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం

**నల్లగొండ, జనవరి 9 (జనంసాక్షి)** : నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకొని పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే..మునుగోడు మండల కేంద్రంలో దొంగలు హడలెత్తించారు. వరుసగా ఐదు చోట్ల చోరీకి పాల్పడ్డారు. దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడ్డారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు స్వీట్ హౌస్‌లో రూ.70,000 నగదు, వారి ఇంట్లోనే 12 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వడ్డెర గూడెంకు చెందిన ముద్దంగుల నర్సింహా ఇంట్లో రెండు లక్షల యాభై వేల నగదు అపహరించినట్లు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీరాములుకు చెందిన బైక్ అపహరణకు గురైంది. మునుగోడు లోని వెనిగల పురుషోత్తమ్ ఇంట్లో రూ.60,000 నగదు, అరకిలో వెండి ఎత్తుకెళ్లారు. ఫారెస్ట్ ఆఫీస్‌లో సైతం దొంగతనం జరుగడం విశేషం. కాగా, వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతు న్నారు. నిందితులను త్వరగా పట్టుకొని రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# గర్ల్‌ఫ్రెండ్ కోసం గ్యాంగ్‌స్టర్ 12 కార్లతో స్టంట్

- వైరల్ అవుతున్న వీడియో

**కాన్పూర్, జనవరి 9 (జనంసాక్షి)** : గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డే సందర్భంగా.. యూపీలోని గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్.. బ్లాక్ కార్లతో స్టంట్ చేశాడు. 12 నలుపు రంగు కార్లతో అతను తన గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డేను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ కార్లకు బ్లాక్ ఫిల్మ్ వేసి, నెంబర్ ప్లేట్లు లేకుండా.. కాన్పూర్ సిటీలో హంగామా చేశాడు. అంతేకాదు సిటీలోని డీసీపీ ఆఫీసు వద్ద గట్టిగా హారన్లు కూడా మోగించాడు. గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్‌పై 30 క్రిమినల్ కేసులు ఉన్నాయి. నల్లరంగు కార్ల వీడియో వైరల్ కావడంతో అతన్ని అరెస్టు చేశారు. ఆదివారం రోజు తన గర్ల్‌ఫ్రెండ్‌ను కారులో ఎక్కించుకుని.. కాన్వాయ్‌ను తీసుకెళ్లాడు. ఆ కాన్వాయ్ కార్లను నిర్లక్ష్యంగా నడిపించారు. వాటితో స్టంట్స్ కూడా చేశారు. ఆ కార్లలో అక్రమ ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాన్వాయ్‌లో ఏ ఒక్క కారుకు కూడా నెంబర్ ప్లేట్ లేదు. రెండింటికి మాత్రం సైరన్లు ఉన్నాయి. ఓ కారుకు ఉన్న జెండా స్పష్టంగా లేదు. పాదాచారులకు ఇబ్బంది కలిగే రీతిలో కాన్వాయ్ లోని వాహనాలు దూసుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే అజయ్ థాకూరే కార్ల స్టంట్‌కు చెందిన వీడియోను ఆన్‌లైన్‌లో పోస్టు చేశాడు. దీంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. మంగళవారం ఆ గ్యాంగ్‌స్టర్‌ను అరెస్టు చేశారు. అతనిపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. రిజిస్టర్ కాని వాహనాలతో స్టంట్ చేసినట్లు గుర్తించామని డీసీపీ ఆశిష్ శ్రీవాత్సవ తెలిపారు. ఆ కార్ల ఓనర్లను గుర్తించే పనిలో ఉన్నామన్నారు.

# 30 రోజుల్లో హిందీ నేర్చుకోవడంపై టి-సాట్ ప్రత్యేక లెసన్స్

- ప్రత్యేక పాఠ్యాంశాలు అందించేందుకు సిద్ధమైన టి-సాట్
- జనవరి 11 నుండి ఫిబ్రవరి 13వరకు ప్రసారాలు
- నిపుణలో మధ్యాహ్నం 1.30, విద్యలో సాయంత్రం 6.30 గంటలకు
- జనవరి 10న ప్రత్యేక లైవ్
- టి.సాట్-సాఫ్ట్ నెట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 9 (జనంసాక్షి)** : విద్యార్థినీ, విద్యార్థుల కోసం పలు భాషలపై ప్రత్యేక డిజిటల్ పాఠాలు ప్రసారం చేసిన టి-సాట్ నెట్వర్క్ హిందీ భాషపైనా ప్రత్యేక డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు షెడ్యూలు ఖరారు చేసింది. అరగంట నిడివిగల పాఠ్యాంశాలు 30 రోజులు, అనుభవం కలిగిన ఫ్యాకల్టీ బోధించిన లెసన్స్ ప్రసారం కానున్నాయి. పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రసారాల వివరాలను సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వివరించారు. తెలంగాణాలోని విద్యార్థినీ విద్యార్థులు హిందీ మాట్లాడటంలో ప్రావీణ్యం కల్పించేందుకు టి-సాట్ ప్రత్యేక డిజిటల్ పాఠ్యాంశాలు సిద్ధం చేసిందని సీఈవో తెలిపారు. అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధించబడిన పాఠ్యాంశాలను ప్రతి రోజూ అరగంట పాటు నిపుణ ఛానల్ లో మధ్యాహ్నం 1.30 గంటలకు, విద్య ఛానల్ లో సాయంత్రం 6.30 గంటలకు జనవరి 11వ తేదీ నుండి ఫ్రిబవరి 13వ తేదీ వరకు శుక్రవారాలు మినహా ప్రసారం చేయనున్నట్లు, డిజిటల్ పాఠ్యాంశాలు టి-సాట్ యూట్యూబ్ తో పాటు, యాప్ లోనూ అందుబాటులో ఉంటాయని, విద్యార్థులు పాఠ్యాంశాలను సక్రమంగా వినియోగించుకునే విధంగా వారి తల్లిదం డ్రులు ప్రోత్సహిం చాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి కోరారు.

**10వ తేదీన ప్రత్యేక లైవ్**

ప్రపంచ హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని, నెల రోజుల పాటు హిందీ ప్రసారాల సందర్భంగా తొలి రోజు జనవరి 10వ తేదీ శుక్రవారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు గంట పాటు ప్రత్యేక లైవ్ ప్రసారం ఉంటుందని, తెలంగాణ యూనివర్సిటీ హిందీ విభాగం హెచ్.ఒ.డి పార్వతి, హిందీ సీనియర్ ఉపాధ్యాయుడు మతీన్ అహ్మద్ ఈ ప్రత్యేక ప్రసార కార్యక్రమంలో పాల్గొని హిందీ భాష నేర్చుకోవడంలో తలెత్తే సమస్యలకు సలహాలు ఇస్తారన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, హిందీ భాష నేర్చుకోవాలనుకునే వారు 040 - 23540326,726 టోల్ ఫ్రీ నెం.1800 425 4039 లకు కాల్ చేయాలని సూచించారు.

# ఆర్‌బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం



**కుమ్రం భీం ఆసిఫాబాద్, జనవరి 9 (జనంసాక్షి)** : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందానీ ఎక్స్ రోడ్ వద్ద గల ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పత్తి లోడుతో వచ్చిన వాహనానికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వాహనంలోని పత్తితో పాటు మిల్లులో ఉన్న పత్తి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చింతించాల్సిన అవసరం లేదు

- సత్యం మీవైపే ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, జనవరి 9 (జనంసాక్షి)** : కేటీఆర్ గారూ.. ఏసీబీ కేసులో చింతించాల్సిన పని లేదు.. సత్యం మీ వైపే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కోసం మీరు విత్తనం నాటారు. ఇది మిలియన్ల డాలర్ల పెట్టుబడిని తీసుకువచ్చేది, తెలంగాణ యువతకు వేల ఉద్యోగాలను సృష్టించేది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతీకారంతో మత్తులో ఉన్న రేవంత్ రెడ్డి, అజ్ఞానంతో తెలంగాణ రాబరీ వ్యాలీ కోసం విత్తనాలు నాటడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణను పట్టపగలే అతని కుటుంబం, అనుచరులు దోచుకోవచ్చు. సత్యానికి, అబద్దానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. విషానికి, విజన్‌కు మధ్య జరిగే పోరాటం ఇది. చరిత్ర ఎల్లప్పుడూ నిజం వైపే ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# 19న జిల్లా, మండల కేంద్రాల్లో సదస్సులు

- సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ ఉమ్మడి సమావేశంలో జి నాగయ్య, పాలడుగు భాస్కర్, టి సాగర్ పిలుపు



**హైదరాబాద్, జనవరి 9(జనంసాక్షి)** : రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాలలో జనవరి 19న మూడు సంఘాల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో సిఐటియు , తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నేతలతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆనాడు కార్మిక కర్షక నేతలు లేవనెత్తిన కోరికలు నేటికీ నెరవేరలేదని చెప్పారు. ఉత్తరప్రదేశ్ లో బెనారస్ నగరంలో కార్మిక వర్గ ప్రదర్శన పైన జనవరి 19 నాడు ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు యంత్రంగానే ఉపయోగించి కాల్పులు జరిపిందని నిర్బంధంతో ఉద్యమాన్ని అణిచివేయాలని చూసిందని చెప్పారు . నేడు అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక కోడ్ ల పేరుతో 44 కార్మిక చట్టాలను మూడు కోడ్ లుగా మార్చి నిర్బంధ శ్రమ దోపిడీకి పూనుకోవాలని చూస్తుందని చెప్పారు. కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను పూర్తిగా హరించటం కోసం ప్రయత్నం జరుగుతుందని అన్నారు .మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని చూసిందని ,పూర్తిగా మార్కెట్ ను ప్రైవేటుపరం చేయబోతున్నారని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి రైతాంగ బోరులకు మీటర్ల బిగించి డబ్బులు వసూలు చేయాలని చూస్తుందని తెలియజేశారు .దేశవ్యాప్తంగా రైతంగం చేస్తున్న పోరాటాలకు భయపడి గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు వీటిని వెనక్కి తీసుకుంటాం అని చెప్పిన హామీ నేటికి నెరవేరలేదని చెప్పారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తివేయాలని కుట్ర జరుగుతుందని చెప్పారు. ఆన్లైన్ పేమెంట్, ఆన్లైన్ మాస్టరు ,ఆధార్ కార్డు అనుసంధానం పేరుతో కూలీల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. బడ్జెట్లో నిధులను పూర్తిగా తగ్గించిందని దీనివల్ల పెద్ద ఎత్తున పని దినాలు పడిపోయాయని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ పాల్గొన్నారు

# 'పాలమూరు'ను అన్నపూర్ణ జిల్లాగా మారుస్తాం

- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం
- తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



**వనపర్తి బ్యూరో జనవరి 09( జనంసాక్షి)** : పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కఅన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రెండు విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభిచుకోవడంతో పాటు 7 విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు శంకుస్థాపన చేశారు.గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వనపర్తి జిల్లాలో పర్యటించి సుమారు రూ. 23.30 కోట్ల నిధులతో రెండు విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవంతో పాటు మరో 7 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు. రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో రూ. 2.06 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం, గోపాల్‌పేట మండల పరిధిలోని ఎదుట్ల గ్రామంలో రూ.1.96 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు.అనంతరం వనపర్తి పట్టణం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వనపర్తి మండలానికి చెందిన కాశీంనగర్, నాగవరం, మెట్టుపల్లి, చిననగుంట పల్లి, పెద్దమందడి మండలానికి సంబంధించిన పామిరెడ్డిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి, శ్రీరంగాపురం మండలానికి సంబంధించిన నగరాల ఉప విద్యుత్ కేంద్రాలను శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న 50 మంది రైతులకు 50 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు.అనంతరం వనపర్తి జిల్లా ఐడిఓసి పైన పునరుద్ధరణీయ విద్యుత్ శక్తిని సృష్టించేందుకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్తు అనేది అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ట్రాన్స్ఫార్మర్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి హామీతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అయిదు సంవత్సరాల్లో లక్ష కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని హామి ఇచ్చారని గుర్తు చేశారు. లక్ష కోట్ల నిధులతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని రాష్ట్రంలో ముందు వరసలో పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, , మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ యు. బాలస్వామి, డైరెక్టర్ నందకిషోర్, ఎస్ ఈ రాజశేఖరం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్‌ఎంసి వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

- బకాయిల చెల్లింపు కోసం డిమాండ్
- పెట్రోల్ పోసుకుని కొందరు ఆత్మహత్యాయత్నం
- కంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి



**హైదరాబాద్, జనవరి 9 (జనంసాక్షి)** : హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్‌ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండింగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370